ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 37, పేజీలు : 12 వెల : 6.50

సిసోడియా హత్యకు కుట్ర: ఆప్ ఆరోపణ
9లో

త్రిపుర సిఎంగా రెండోసారి మాణిక్ సాహా ప్రమాణం

# మహిళా సాధికారతలో ఎపి టాప్

## అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో సిఎం జగన్

### కీలక మంత్రి పదవులు, ఏడు జడ్పీ చైర్మన్లు మహిళలకే

### 51 శాతం పదవులతో మహిళలు అగ్రస్థానం: సిఎం జగన్



**విజయవాడ, మార్చి 8,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యధికశాతంలో మహిళలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఘనత ఎపికే దక్కిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన రాష్ట్రంలోని మహిళలకు ట్విటరువేదికగాను, సిఎంవో కార్యాలయం ద్వారా విడుదలైన ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మానవాళిలో సగభాగం మాత్రమే కాక, అభివృద్ధిలోను అంతకు మించిన పాత్రను మహిళలు పోషిస్తున్నారన్నారు. మహిళా అభ్యున్నతే ఏ సమాజ ప్రగతికైనా కీలకమైన కొలమానమన్నారు.

2019లో అధికారం చేపట్టిన దగ్గర నుంచి తమ ప్రభుత్వం మహిళల ఆర్థిక సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ సాధికారతలపై దేశంలోనే మరే ప్రభుత్వం పెట్టనంతగా దృష్టి పెట్టిందన్నారు. మహిళా సాధికారతలో దేశంలోనే ఎపి నెంబరు వన్‌గా నిలిచిందన్నారు. రాజకీయ, సామాజిక, మహిళా భ్యుదమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళలకు రాష్ట్రంలో 51శాతం పదవులివ్వడం ద్వారా వారి దక్షత,సమర్ధతకు ప్రభుత్వం గుర్తింపు నిచ్చిందన్నారు. మహిళల్లో ఆత్మస్థయిర్యాన్ని, విశ్వాసాన్ని తమ ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతి మహిళలో ఆత్మవిశ్వాసం కన్పిస్తోందన్నారు. సాధికారతకు మహిళలు ప్రతినిధులుగా నిలుస్తున్నారన్నారు. మహిళలకు 51శాతం పదవులు కల్పించాలనే దిశలో మన ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. ఇది జాతీయ స్థాయిలోనే చారిత్రత్మక అంశమన్నారు. దేశ చరిత్రలోనే ఇంతమంది మహిళా ప్రజాప్రతినిధులతో సభ జరిగి ఉండదని తెలిపారు. రాష్ట్రంలో 13 జిల్లా పరిషత్ చైర్మన్లు ఉంటే 7గురు మహిళలేనన్నారు. మున్సిపల్ చైర్మన్లుగా 64శాతం మహిళలే ఉన్నారని తెలిపారు.

నామినేటేడ్ పోస్టులు, కాంట్రాక్టు పోస్టుల్లో 50 శాతానికిపైగా మహిళలకు ఇచ్చామన్నారు. అన్ని పేద కుటుంబాల మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. దేశంలోనే అగ్రవర్ణ పేదల కోసం ఇబిసి నేస్తం ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. కాపునేస్తం ద్వారా మహిళలకు రూ. 982కోట్లు ఇచ్చామన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో మహిళా పోలీసు నియామకం విప్లవాత్మక చర్య అన్నారు. గత మంత్రి ≫2



బుధవారం గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమంవద్ద గాంధీజీకి పుష్పాంజలి ఘటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని ఆల్బనీస్

# భారత్-ఆస్ట్రేలియా మధ్య 50 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం

### మూడు రోజుల పర్యటనకు భారత్ వచ్చిన ఆసీస్ ప్రధాని ఆల్బనీస్

**న్యూఢిల్లీ,మార్చి 10:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య ద్వైపాక్షికబంధం మరింత పటిష్టంచేసుకునేదిశగా రెండుదేశాలు పనిచేస్తున్నాయి. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని ఆల్బనీస్ మూడురోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు బుధవారం విచ్చేసారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణసంబంధిత రంగాల్లో మొత్తం రెండుదేశాలు సంయుక్తంగాపనిచేయాలని నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. 2017 తర్వాత ఆస్ట్రేలియా ప్రధాని భారత్ పర్యటనకు రావడం ఇదే మొదటిసారి. ఆల్బనీస్ తర్వాత జపాన్‌ప్రధాని ఫుమియో కిషిడా కూడా రానున్నారు. క్వాడ్‌దేశాల కూటమి ప్రతినిదులు భారత్‌లోపర్యటించడం చర్చనీయాంశంగా మారింది. క్వాడ్‌లో భారత్, జపాన్, ఆస్ట్రేలియాతోపాటు అమెరికాకూడా సభ్యదేశంగా ఉంది. ఈ క్వాడ్‌కూటమి సమావేశం ఈ ఏడాది సిడ్నీలో భేటీ అవుతోంది. ప్రజాస్వామ్య సూత్రాలు, సిద్ధాంతాలపై రెండు దేశాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తాయని ఈ సంద ≫2

# 'జన ఔషధి' కేంద్రాలలో నాణ్యమైన మందులు

### జనరిక్ ఔషధాలే సరఫరా

### అధిక ధరలకు విక్రయించే ఫార్మా కంపెనీలపై నిఘా

### రాష్ట్ర ఆరోగ్య మంత్రి విడదల రజనీ



**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** జన ఔషది కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన మందులే అందుతాయని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ స్పష్టం చేసారు. ఈ కేంద్రాల్లో లభించే మందులన్నీ జనరిక్ ఔషదాలని ఆమె వెల్లడించారు. ఈ మందులను వైద్యులు కచ్చితంగా సూచించాలన్నారు. వైద్యులకు మందుల విక్రయంలో పర్సంటేజ్ చూపుతూ మందుల్ని అధిక ధరలకు విక్రయించే ఫార్మా కంపెనీలపై నిఘా పెట్టాలన్నారు. ఇటువంటి కంపెనీలను వైద్యులు ప్రోత్సహించడం మంచిది కాదన్నారు. కంపెనీల పేరుతో వైద్యులు మందులు చీటీలు రాస్తుంటే, వాటిని మెడికల్ షాపులు ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని గమనించి డ్రగ్ ఇన్స్పెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి ఉపేక్ష ఉండకూడదన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ తన కార్యాలయం నుంచి విడుదలైన ఒక ప్రకటనల రాష్ట్రంలో 145 జన ఔషది కేంద్రాల్లో 1,759 జనరిక్ మందులు అందుబాటులోకి రానున్నట్లు వివరించారు.

రానున్న రోజుల్లో సంఖ్య మరింతగా పెంచుతామన్నారు. నిర్మలా ఫార్మసీ కళాశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి జనఔషది దివస్‌ని నిర్వహించినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలను సిఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు. ప్రతి పల్లెలోను, పట్టణాలు, నగరాల్లోను క్షేత్రస్థాయిలో వైద్యం అందించేందుకు విలేజీ/వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ విషయంలో ≫2

# హోలీ సంబరాల్లో విషాదం

### హంద్రీనీవాలో గల్లంతైన రైల్వే ఎఎల్‌పి అమిత్‌ఖేర్

**గుంతకల్లు రైల్వే, మార్చి 8 ప్రభాతవార్త:** రంగుల పండుగ సందర్భంగా పలు రకాల రంగులను చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో ఆనందంగా జరుపుకునే హోలీ పండుగ సంబరాల్లో తీవ్ర విషాదం నెలకొంది. కడుపుచేత పట్టుకుని కూటి కోసం తన వారందరినీ వదులుకుని ఎక్కడో వేలాది కిలో మీటర్ల సుదూర ప్రాంతాల నుంచి ≫2



# ఆర్టీసీలోకి కొత్తగా 2736 సర్వీసులు

### అద్దె ప్రాతిపదికన వెయ్యి విద్యుత్ బస్సులు

### ఎండి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిఎస్‌ఆర్టీసీలోకి కొత్తగా 2,736 బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని ఆ సంస్ద ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనల్లో మొత్తం 2,736 బస్సులను సర్వీసుల్లోకి తీసుకుంటున్నామని, వీటిలో 1000 విద్యుత్తు బస్సులను జిసిసి విధానం (అద్దె ప్రాతిపదికన తీసుకుంటామన్నారు. 1500 డీజిల్ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. 200 పాత డిజిల్ బస్సులను ప్రయోగాత్మకంగా విద్యుత్తు రెట్రోపింగ్ (విద్యుత్తు బస్సులుగా) మార్పు చేస్తామన్నారు. మిగిలిన 36 అద్దె ప్రాతిపదికన తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. రెట్రో ఫిటింగ్‌కు కేంద్ర ప్రభుత్వం సాయం అందిస్తుందని వెల్లడించారు. కర్ణాటక ఆర్టీసీ అంబారీ ఉత్సవ్ పేరిట 15 మీటర్లు పోడవుండే బస్సులను ఇటీవల ప్రవేశపెట్టిందన్నారు. ఎపిఎస్‌ఆర్టీసీకి కుడా అటువంటివి తీసుకోనున్నట్లు తెలిపారు. కొత్త బస్సులు కొనుగోలుకు రూ. 572కోట్ల వ్యయ మవుతుందని అంచనా వేసినట్లు ≫2

# కెసిఆర్ కుమార్తె కవితకు ఇడి నోటీసు

### లిక్కరు స్కాంలో కదులుతున్న డొంక

### నేడు ఢిల్లీలో విచారణకు రావాలని ఆదేశం

### దీక్ష కారణంగా తేదీ మార్చాలని కోరిన కవిత..

### అంగీకరించిన ఇడి, 11కు మార్పు

### తాజా పరిణామాలపై తెలంగాణలో ఉత్కంఠ



**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో బుధవారం నాడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో సిబిఐ ఎఫ్ఐఆర్‌లో నిందితురాలిగా వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి, సిఎం కెసిఆర్ తనయ కవితకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) నోటీసులు జారీచేసి గురువారం నాడు ఢిల్లీలో జరిగే విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. కాగా తనకు ఇడి నుంచి తాఖీదులు అందిన మాట నిజమేనని వెల్లడించిన కవిత గురువారం నాడు విచారణకు రాలేనని, ముందస్తు షెడ్యూల్ వల్ల ఈ నెల 15వ తేదీ తరువాత ఎప్పుడైనా విచారణకు వస్తానని ఈడీకి సమాచారం పంపారు. కవిత విజ్ఞప్తికి అంగీకరించిన ఈడీ ఈ నెల 11వ తేదీన విచారణకు రావాలని కోరగా అందుకు ఆమె అంగీకరించారని తెలుస్తోంది.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో సిబిఐ, ఈడీ దూకుడు కొనసాగుతూనే వుంది. రెండు కేంద్ర దర్యాప్తు సంస్థలు వరుసగా అరెస్టులతో పాటు నిందితులు, అనుమానితుల విచారణ కొనసాగిస్తుండడం తెలిసిందే. ఇందులో భాగంగా మొన్నటి వరకు 39 సార్లు విచారించిన అరుణ్ రామచంద్ర పిళ్లైను సోమవారం రాత్రి సుదీర్ఘ విచారణ త రువాత ఈడీ అరెస్టు చేయడం విదితమే. పిళ్లై విచారణ సమయంలో వెలుగు చూసిన వివరాల ఆధారంగా ఈడీ అధికారులు తాజాగా బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు నో టీసులు జారీచేశారు. సిబిఐ గత ఏడాది ఆగస్టు నెల 17వతేదీన లిక్కర్ స్కాంకు సంబంధించి నమోదు చేసిన ఎఫ్ఐఆర్ లోని 177ఎ, 120బి అవినీతి నిరోధక చట్టం ≫2





బుధవారం అగర్తలలో కొత్త సిఎంగా మాణిక్‌సాహా ప్రమాణం అనంతరం కొత్త కేబినెట్‌తో ప్రధాని మోదీ

# కవితకు ఇడి నోటీసు

సెక్షన్ 7 ప్రకారం కవితకు నోటీసులు ఇచ్చినట్లు ఢిల్లీలోని ఈడీ అధికారులు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ నెలలో కవితకు సిబిఐ 160 కింద నోటీసులు ఇచ్చి న సిబిఐ హైదరాబాద్‌కు వచ్చి కవిత ఇంట్లో ఏడు గంటలకు పైగా సుదీర్ఘంగా విచారించడం విదితమే.అయితే ఇదే సమయంలో లిక్కర్ స్కాంలో మనీలాండరింగ్ కోణంలో విచారిస్తున్న ఈడీ అధికారులు ఏపి వైఎస్సార్సీపీ ఎంపీ మా గుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు రాఘవ రెడ్డి, హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లై అరెస్టు తరువాత వెలుగుచూసిన ఆధారాల నేపథ్యంలో కవితను విచారించేందుకు నిర్ణయించారు.లిక్కర్ స్కాంలో తాను కీలక పాత్ర పోషించా నని, కవిత తరపున తాను ఇదంతా చేశానని చెప్పడం విదితమే. ఈ స్కాంలో 12 శాతం లాభం పుండేలా పాలసీని రూపొం దించారని, ఇందులో ఆరు శాతం ఆప్ నేతలకు ముడుపుల రూపంలో ఇచ్చేలా దక్షిణాది గ్రూప్ నేతలు ఆప్ నేతలతో ఒప్పందం కుదుర్చుకున్నారని పిళ్లై ఈడీ విచారణలో అంగీకరించాడు. ఇండో స్పిరిట్, బ్రిండ్ కో మహదేవ్ లిక్కర్స్ సంస్థలు ఏటా 3500 కోట్ల రూపాయల లిక్కర్ వ్యాపారం చేసేలా ఒప్పందం పుందని, ఇందులో 12 శాతం లాభాల్లో భాగంగా ఏడాదికి 400 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేలా చూసుకుని, వీటిలో 210 కోట్ల రూపాయలు ఆప్ నేతలకు అందేలా ఒప్పందంకుదిరిందని పిళ్లై వెల్లడించారు. పిళ్లై రిమాండు రిపోర్టులో పున్న అంశాలను ఈడీ అధికారులు మంగళవారం నాడు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుకుసమర్పించారు. అనంతరం ఈ కేసులో పిళ్లైను మరింతగా విచారించేందుకు వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును అడిగి అనుమతి కూడా తీసుకున్నారు. పిళ్లై తమ కస్టడీలో పున్నందున ఇదే సమయంలో కవితను కూడా ఢిల్లీకి పిలిపించి ఇద్దరిని ఎదురెదురుగా వుంచి విచారణ చేయాలని భావించిన ఈడీ అందుకు తగినట్టుగానే కవితకు నోటీసులు జారీ చేసింది.

**11వ తేదీన ఈడీ విచారణకు హాజరుకానున్న కవిత**

ఇదిలావుండగా గురువారం నాడు విచారణకు హాజరు కావాలని ఇడి అధికారులు పంపిన లేఖకు ఎంఎల్సీ కవిత స్పందించారు.తనకు ముందస్తు షెడ్యూల్ వుండడం వల్ల గురువారం నాటి విచారణకు రాలేనని ఇడికి ఆమె లేఖ రాశారు. రాజకీయరంగంలో మహిళలకు తగిన ప్రాతినిథ్యం కల్పించేందుకు సంబంధించి పార్లమెంట్లో చట్టాన్ని చేయాలనే నినాదంతో ఈ నెల 10వ తేదీన జంతర్ మంతర్ వద్ద ఒక రోజు నిరాహార దీక్ష నిర్వహించేందుకు తాను సిద్ధమవుతున్న వేళ ఇడి అధికారులు తనకు ఆకస్మికంగా తాఖీదులు జారీ చేయడం వెనుక పెద్ద కుట్ర వుందని ఆమె ఆరోపించారు. ఇందులో భాగంగా తాను గురువారం నాటి విచారణకు రాలేనని, 15వ తేదీ తరువాత ఎప్పుడైనా వస్తానని ఆమె తెలిపారు. భారత పౌరురాలిగా, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా తాను దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తానని కవిత వెల్లడించారు. ఇడి విచారణకు తాను హాజరయ్యే విషయంలో న్యాయవాదుల సలహాలు తీసుకుంటానని ఆమె తెలిపారు. దీని తరువాత కవిత హైదరాబాద్ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇదే సమయంలో ఇడి తనకు పంపిన నోటీసులపై న్యాయవాదులతో చర్చించినట్లు సమాచారం. కాగా కవిత లేఖపై ఇడి అధికారులు బుధవారం సాయంత్రం స్పందించారు. తొమ్మిదవ తేదీకి బదులు 11వ తేదీన విచారణకు రావాలని కవితను ఇడి అధికారులు కోరగా అందుకు ఆమె సమ్మతించారు.

# మహిళా సాధికారతలో ఏపి టాప్

వర్గంలో డిప్యూటీ సీఎం,హోంమంత్రి పదవులు మహిళలకే ఇచ్చామన్నారు.ఇప్పటి మంత్రివర్గంలో హోంమంత్రితో సహ కీలకమైన నాలుగు మంత్రి పదవులు మహిళలకే ఇచ్చామన్నారు.శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ పదవి మహిళకు ఇచ్చామన్నారు.31లక్షల ఇళ్ల పట్టాలను మహిళలకు ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు.విద్యా దీవెన,విద్యా వసతి దీవెన కల్పించిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదని తెలిపారు.విద్యా దీవెన ద్వారా రూ.6,260కోట్లు నేరుగా అందించామన్నారు.ఇలాంటి పథకాలు గత ప్రభుత్వం ఏనాడు అమలు చేయలేదన్నారు.సంపూర్ణపోషణ పథకం ద్వారా 34.16లక్షల మంది మహిళలకు మేలు జరుగుతుందన్నారు.ఈ పథకం ద్వారా రూ.రెండు వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.సుమారు రెండు కోట్ల మంది మహిళలు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు.అన్ని జిల్లాలో దిశ ఫోరెన్సిక్ ల్యాబ్ ఏర్పాటు చేసామన్నారు.దాదాపు నాలుగేళ్ళ అధికారంలో మహిళ కోసం వినియోగించామన్నారు.అమ్మఒడి పథకంద్వారా సుమారు రూ.20వేల కోట్లువరకు, వైఎస్సార్ సున్నావడ్డీ కింద సుమారు రూ.2,500కోట్లు అందించామన్నారు.వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మహిళలకు ఇప్పటి వరకు రూ.9,180కోట్లు అందించామన్నారు. సచివాలయంలో మహిళలపై వేధింపుల నివారణ కమిటీ లేదన్నారు. తొలుత సచివాలయం నుండే ఈ కమిటీ వేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించారు.ప్రతి ప్రైవేటు,ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా కమిటీ ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.మహిళా ఉద్యోగులకు 15 నుంచి 20 వరకు క్యాజువల్‌లీవులు పెంచామన్నారు.మహిళలకు అధికారంలో అండగా ఉండేందుకు అడుగులు వేస్తున్నామన్నారు.అక్క చెల్లెమ్మల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టామన్నారు.చదువుకునే వాళ్ల కోసం ఉండేందుకు తమ అమ్మఒడి పథకం, తెచ్చామన్నారు. ఆడపిల్లలు ఉన్నతవిద్యలో చదవాలని పథకాలు చేపట్టామన్నారు.44.5లక్షల ఖాతాల్లో 85లక్షల మంది పిల్లలకు అమ్మఒడి అందించామన్నారు. అమ్మఒడి పథకం కింద అయిదేళ్ల కాలంలో రూ.32,500 కోట్లు అందిస్తామన్నారు.

ఆసరా, చేయూతో స్త్రీల జీవితాల్లో స్వావలంబన తీసుకొస్తున్నామన్నారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత ద్వారానే రూ.80వేల కోట్లు అందించామన్నారు.కాపు నేస్తం పథకం ద్వారా కలిగిస్తున్న ప్రయోజనం దిశలోని పలు పథకాలు అమలు చేస్తామన్నారు.అదే దిశలో అగ్రవర్ణాల పేదల కోసం ఇబిసి నేస్తం కింద ఏటా రూ.15వేల చొప్పున మూడేళ్లలో రూ.45వేలు అందిస్తామన్నారు. మహిళా ఉద్యోగుల క్యాజువల్ లీవ్స్ 20 రోజులకు పెంచామన్నారు.13 జిల్లాల్లో దిశ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల విషయంలో తగినరీతిలో స్పందిస్తున్నామన్నారు.వీటి విషయంలో స్పందించి సత్వర విచారణ చేస్తున్నామన్నారు.తనకు బావ గుర్తు అన్నారు.అప్పట్లో అధికారంలో ఉన్న చంద్రబాబు మహిళ పట్ల ఏ విధంగా వ్యాఖ్యానం చేసారో గుర్తు తెచ్చుకుంటుంటే బాధగా ఉందన్నారు. దేశంలోనే తొలిసారిగా జెండర్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నామన్నారు.మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.గత మూడున్నర ఏళ్లకు పైగా సాగుతున్న తమ పరిపాలనలో మహిళా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలన్నింటికి మంచి స్పందన లభిస్తోందన్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం మహిళల్లో 60శాతం మాత్రమే అక్షరాశ్యత ఉందన్నారు.ఇప్పటికి 40శాతం మంది మహిళలకు చదువు అందడం లేదన్నారు.ఈ ఉద్దేశంతోనే అమ్మఒడిని ప్రవేశ పెట్టామని మరో పర్యాయం స్పష్టం చేసారు. సంపూర్ణపోషణ, ప్లస్,గోరుముద్ద పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.

వైఎస్సార్ కాలనీల్లో అక్షరాల 31లక్షల ఇళ్ల నిర్మాణం అక్కచెల్లెమ్మలకే హక్కు కల్పిస్తూ చేస్తున్నామన్నారు. రాజకీయంగా కూడా అక్కచెల్లెమ్మలు వాళ్లకాళ్ల మీద నిలబడటానికి వీలుగా నామినేటెడ్ పదవుల్లో 50శాతం అవకాశం కల్పించామన్నారు.రాష్ట్రంలో గతంలో పోల్చితే మహిళలపై నేరాలు తగ్గాయన్నారు. మహిళలపై నేరాల దర్యాప్తుకు గతంలో 100 రోజులు పడితే ఇప్పుడు 53రోజులు అంతకన్నా తక్కువకు తగ్గించామన్నారు.1000 వరకు నేరాలకు వారం రోజుల లోపు ఛార్జిషీటులు తయారు చేసినట్లు తెలిపారు. సైబరు నేరాలకు సంబంధించి కేసుల్లో, లైంగిక నేరాలకు సంబంధించి కేసుల్లోను ఛార్జిషీటు అత్యంత వేగంగా నమోదు చేసామన్నారు.ఈ రోజున అక్క చెల్లెమ్మలకు ఏ సమస్య వచ్చినా ఎటువంటి వేధింపు జరిగినా దిశ యాప్ డౌన్లోడ్ చేసుకుని వాళ్ల ఫోన్లో దిశ యాప్ బటన్ నొక్కిన వెంటనే కేవలం 20 నిమిషాల్లో పోలీసులు వారి దగ్గరకు వచ్చి,వారికి అన్ని విధాలుగా తోడుండే వ్యవస్థను తీసుకుని రాగలిగామన్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 7 నుంచి 12 వతరగతి వరకు చదువుతున్న చిన్నారులకు స్వేచ్ఛ కార్యక్రమంలో భాగంగా ఉచిత శానిటరీ నేప్‌కిన్స్ ఉచితంగా అందిస్తున్నామన్నారు,18 దిశ స్టేషన్లుకు సంబంధించి 18 దిశ దర్యాప్తు వాహనాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.900ల దిశ పెట్రోలింగ్ స్కూటీలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.సైబరు కవచ్ పేరిట కియోస్క్‌లను ఏర్పాటు చేసామన్నారు.అక్కచెల్లెమ్మలకు మంచి చేసే అవకాశం దేవుడు ఇంకా ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.మహిళలకు అన్ని రంగాల్లో అన్ని వేళల్లో ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మథరావు

# గవర్నర్‌తో జస్టిస్ మన్మథరావు భేటీ

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను బుధవారం ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ మన్మథరావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకునేందుకు వచ్చిన జస్టిస్ డాక్టర్ మన్మదరావుకు అక్కడి సిబ్బంది స్వాగతం పలికారు. ప్లాంట్ మెమోంటో అందించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో పలు అంశాలపై మాట్లాడారు. ఆయన జ్ఞాపికను అందించారు.

# నాణ్యమైన మందులు

ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు.ఏప్రిల్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటు లోకి తీసుకుని వచ్చామన్నారు. వైద్య సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలను సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు.ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి పల్లెలోను, పట్టణాలు, నగరాల్లోను క్షేత్ర స్థాయిలో వైద్యం అందించేందుకు విలేజీ/వార్డు క్లినికలు అందుబాటులోకి వచ్చా యన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు.ఏప్రిల్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. వైద్యం సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. బాలికలు, బాలింతల్లో అత్యధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టినట్లు మంత్రి విడదల రజని తెలిపారు.ఇందుకు అనుగుణంగా విరివి బి-12 విటమిన్ మాత్రలను పంపిణీ చేసేందుకు ప్రత్యక్ష ప్రణాళికను అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి రజని తెలిపారు. కొత్త ప్రోసీజరులతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసేవలు వెంటనే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు..ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలోనే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు.. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధి లోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు.అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు.ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎటు వంటి బకాయిలు లేకుండా చూస్తున్నామన్నారు. ఎంపానెల్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం, విశ్వాసం కలిగిందన్నారు.మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూ హెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామ న్నారు. భారీ మార్పులను ఆశించి,దానికి అనుగు ణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు.అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నారు. అనుభవం, సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.

**వారం - వర్జ్యం**

**9-3-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
విదియ రా.07-57; హస్త తె.05-12
వర్జ్యం మ.12-15 ల 02-26
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

# రాష్ట్ర మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఆడారి ఆనంద్‌కుమార్



**విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త:** ఆడారి ఆనంద్ కుమార్ నిబద్ధతను పార్టీ పట్ల విధేయతను గుర్తించి రాష్ట్ర మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ కార్పొరేషన్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమిం చారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం, వైఎస్సార్ సీపీ పార్టీకి అందిస్తున్న సేవలను, పార్టీ పట్ల నిబద్ధతను గుర్తించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడారి ఆనంద్‌కుమార్‌ను రాష్ట్ర మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు.

ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లా డుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, సజ్జల రామ కృష్ణారెడ్డికి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి, విజయ సాయిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలు పుతూ తన సేవలు ఎప్పటిలాగే పార్టీకి అందిస్తానని తద్వారా నాకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు.

# ద్వైపాక్షిక వాణిజ్యం

ర్భంగా భారత్‌ప్రకటించింది. వ్యూహాత్మక భాగస్వామ్యం రెండుదేశాలమధ్య కొనసాగుతుంది. రెండు దేశాలుమధ్య గతేడాదే స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం జరిగింది. ఆర్థిక పరస్పరసహకారం వాణిజ్య ఒప్పందంగా ఈ ఒప్పందాన్ని పేర్కొన్నారు. దశాబ్దకాలంలో భారత్ ఒక అభివృద్ధిచెందిన దేశంతో ఎక్టా ఒప్పందం చేసుకోవడం ఇదే మొదటిసారి అని తెలుస్తోంది. దీనివల్ల భారత్‌నుంచి ఆస్ట్రేలియాకు కొనసాగే 96శాతం ఎగుమతుల్లో ఎలాంటి సుంకాలు ఉండవు. అలాగే 85శాతం ఆస్ట్రేలియానుంచి వచ్చే దిగుమతులపైనా భారత్‌లో సుంకాలు ఉండవు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం గత ఏడాది 27.5 బిలియన్ డాలర్లుగా ఉంది. రానున్న ఐదేళ్లలో ఎక్టా ద్వారా రెట్టింపు సంఖ్యకు అంటే 50 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనావేస్తున్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌నుంచి ఆల్బనీస్‌పర్యటన ప్రారంభం అవుతుంది. అలాగే రెండుదేశాలమధ్య జరిగే క్రికెట్‌మ్యాచ్‌ను కూడా వీక్షిస్తారు. అక్కడినుంచి సబర్మతి ఆశ్రమానికి చేరుకుని ఆనాటి గుర్తులు సందర్శిస్తారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై విమానం ల్యాండింగ్ అవుతుంది. అక్కడినుంచి మోడీతో ఆస్ట్రేలియా ప్రధాని ఎక్టాపరిధిలో విస్తృత స్థాయి చర్చలుజరుపుతారు.

# ఆర్టీసీలోకి కొత్తగా 2736 సర్వీసులు

పేర్కొన్నారు. ఇప్పటికే కర్ణాటక, ఒడిశా ఆర్టీసీలతో అంతరరాష్ట్ర ఒప్పందం పూర్తయిందన్నారు. త్వరలో తెలంగాణా,తమిళనాడు,ఆర్టీసీలతో కుడా ఒప్పందాలు చేసుకుని, ఏ రాష్ట్రంలో ఎన్ని కిలో మీటర్లు వరకు తిరుగ వచ్చు అనేది స్పష్టమయ్యాక బస్సుల సంఖ్య పెంచుతామన్నారు. ప్రయాణికులు అవసరాలకు అనుగుణంగా ఆర్టీసీ పలు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ బస్సు సర్వీసులను అందుబాటులో ఉంచుతుం దన్నారు. ఆర్టీసీ ప్రతిఏటా 150కోట్ల కిలో మీటర్లు మేరకు బస్సు సర్వీసులు నడుపుతుందన్నారు. ఇందుకుగాను 27కోట్ల లీటర్లు డీజిల్ ఆయిల్ కంపెనీల నుంచి బల్కుగా కొనుగోలు చేస్తోందన్నారు.మూడేళ్లకు ఒక పర్యాయం టెండరు నిర్వహించి ఎక్కువ రాయితీనిచ్చిన ఆయిల్ కంపెనీల నుంచి డీజిల్‌ను ఆర్టీసీ తీసుకుంటుందన్నారు.గత ఏడాది ఫిబ్రవరిలో రిటైల్‌బంకుల్లో ధర కంటే బల్క్ ధర పెరిగి లీటరు రూ.20 వ్యత్యాసం రావడంతో స్థానికంగా రిటైల్ బంకుల నుంచి కొనుగోళ్లకు ఆదేశాలిచ్చామన్నారు.

# హోలీ సంబరాల్లో విషాదం

అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే డివిజన్‌కు ఉద్యోగ రీత్యా వచ్చిన ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అంకిత్ ఖేర్ అనే ఇరవై ఎనిమిదేళ్లరైల్వే సీనియర్ సహాయ లోకో పైలెట్, తన సహచర మిత్రులతో కలిసి హోలీ సంబరాలను ఆనందోత్సాహాలతో జరుపుకునే సందర్భంలో స్థానిక పడమటి గుంతకల్లు సమీపంలోని హంద్రీనీవా కాలువలో హఠాత్తుగా పడిపోయాడు. కాలువలో నీటి ప్రవాహం తీవ్రంగా ఉండటంతో అంకిత్‌ఖేర్ హంద్రీనీవా కాలువలో గల్లంతు కావడం గుంతకల్లు రైల్వే వర్గాల్లో, కుటుంబాల్లో తీవ్ర విషాధాన్ని కలిగిస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బందా ప్రాంతానికి చెందిన అంకిత్‌ఖేర్ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు పరీక్ష ద్వారా ఎఎల్‌పిగా ఎంపికయ్యాడు. 2020 మార్చి 02న మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు చీఫ్ క్రూ కంట్రోలర్ డిపోలో ఎఎల్‌పిగా విధుల్లోకి చేరారు. బుధవారం మధ్యాహ్నాం 12:30 గంటల ప్రాంతంలో తన సహచర మిత్రులతో కలసి ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలను జరుపుకుటూ స్థానిక పడమటి గుంతకల్లురైల్వే స్టేషన్ ప్రాంతానికి స్నేహితులతో సరదాగా ఈత కోసం వెళ్లారు. ఈతకై ముగ్గురు కాలువలో దిగారు. నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో ముగ్గురు కాలవలో కొట్టుకుపోతున్న విషయాన్ని గమనించిన స్థానికులు ఇద్దరిని రక్షించారు. అంకిత్ ఖేర్ కోసం స్థానికులు, అగ్ని మాపక సిబ్బంది, రైల్వే వర్గాలు, రూరల్ పోలీసులు గాలించినా చికటిపడే వరకు కూడా అతని జాడ కనిపించకపోవడంతో రైల్వే వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. హంద్రీనీవా కాలువలో గల్లంతైన అంకిత్‌ఖేర్‌కు వివాహం అయి ఏడాది అయ్యిందని అతని సహచరులు తెలిపారు.

**వార్తాఫలం**

**మేషం:** వాహన ప్రాప్తి. వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది.

**వృషభం:** దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది. వాహన యోగం.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుటుంబ సౌఖ్యం.

**కర్కాటకం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు పోటీ.

**కన్య:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. శ్రమ అధికం.

**తుల:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**వృశ్చికం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. పుణ్యకార్యాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** మానసిక ఆందోళనకు లోనవుతారు. వృథా కాలక్షేపం చేస్తారు.

**మకరం:** దుర్వ్యసనాలకు ఖర్చు చేస్తారు. వ్యాపారులకు ఆశాజనకం.

**కుంభం:** వ్యాపారులు రుణాలు చేస్తారు. ఇతరులకు సామాన్యం.

**మీనం:** వ్యాపారులకు యథాతథం. శుభ కార్య చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:08/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 257426
2nd Prize Rs.7000/- 03280
3rd Prize Rs.3500/-
00272 02800 12200 13728 56169
57218 61909 70479 82181 85540
4th Prize Rs.200/-
2657 4039 5739 6030 6933 8452 8502
8933 9461 9931
5th Prize Rs.100/-
0514 4336 4663 5594 6221 7051 7201
8565 9465 9830
6th Prize Rs.50/-
0068 1605 3676 5244 6623 7874 9116
0258 1875 3716 5404 6785 7920 9134
0365 2001 4055 5414 6891 8015 9263
0420 2067 4074 5580 6978 8105 9335
0469 2102 4117 5692 7040 8151 9349
0544 2260 4153 5729 7079 8186 9356
0712 2448 4402 5915 7184 8353 9378
0780 2702 4449 6073 7209 8365 9687
0895 2837 4792 6122 7307 8511 9892
0898 2850 4875 6143 7385 8625 9976
0902 3006 4892 6264 7569 8645
0954 3287 4997 6473 7606 8686
1124 3371 5035 6491 7633 8993
1142 3522 5037 6522 7675 9082
1553 3670 5128 6569 7703 9088

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 331985
2nd Prize Rs.7000/- 23399
3rd Prize Rs.3500/-
15487 15657 23612 29547 33645
53830 55731 72182 78022 99053
4th Prize Rs.200/-
1401 1549 2567 4917 5063 5100 5334
6809 7756 8583
5th Prize Rs.100/-
1652 1908 2787 2902 3002 3417 4193
6617 7072 9370
6th Prize Rs.50/-
0015 0997 2579 4242 6565 8159 8970
0174 1136 2718 4251 6748 8199 9236
0200 1165 2743 4578 6829 8274 9430
0226 1293 2793 4637 6959 8315 9542
0255 1296 2980 4661 7006 8376 9609
0288 1476 3157 4680 7039 8410 9620
0444 1586 3161 4893 7054 8470 9703
0500 1714 3192 5085 7473 8538 9717
0669 1774 3364 5160 7489 8562 9813
0702 1855 3434 5222 7686 8593 9935
0707 1987 3549 5394 7955 8688
0709 2086 3557 5650 7989 8823
0711 2092 3659 5712 7997 8873
0777 2357 3757 6161 8039 8918
0882 2503 3904 6443 8124 8959

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:08/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 716139
2nd Prize Rs.7000/- 29988
3rd Prize Rs.3500/-
01141 02944 06334 23703 33898
69788 78518 84113 92351 98652
4th Prize Rs.200/-
1480 1618 1800 1862 1866 2309 2485
3478 4810 8274
5th Prize Rs.100/-
0356 1189 2495 2554 3723 3886 5061
7667 9716 9804
6th Prize Rs.50/-
0063 1603 3309 4611 5805 7151 8964
0133 1688 3452 4624 5858 7174 8977
0366 1933 3458 4883 5921 7202 9218
0502 1992 3474 4926 5941 7259 9294
0531 2035 3494 4951 6009 7595 9326
0553 2198 3523 4970 6040 7764 9385
0592 2224 3549 4976 6104 7774 9435
0660 2369 3588 5023 6201 7959 9492
0666 2404 3764 5331 6225 8032 9840
0982 2504 3782 5529 6407 8634 9982
0983 2800 3972 5589 6452 8657
1088 3062 4132 5671 6528 8682
1293 3076 4212 5680 6661 8700
1391 3172 4283 5682 6840 8855
1444 3268 4437 5693 6848 8859

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 639691
2nd Prize Rs.7000/- 56720
3rd Prize Rs.3500/-
08393 14148 15087 20129 48971
57694 69877 75714 77578 77845
4th Prize Rs.200/-
1625 2902 2992 3083 3576 4132 4350
4437 5630 9930
5th Prize Rs.100/-
2402 2626 3359 3873 6535 6934 7917
8111 8698 9803
6th Prize Rs.50/-
0079 1833 3285 4819 6345 8128 8823
0137 1867 3468 5187 6568 8230 9104
0156 1875 3577 5290 6641 8316 9270
0503 1896 3835 5322 6656 8356 9399
0699 1960 4209 5391 6666 8376 9589
0735 1972 4258 5478 6800 8387 9706
0787 2204 4297 5484 6884 8529 9882
0863 2298 4327 5713 7028 8542 9902
0990 2586 4413 5769 7188 8642 9940
1368 2734 4426 5929 7360 8704 9947
1627 2783 4625 5969 7379 8723
1633 2806 4640 6044 7484 8746
1636 2943 4658 6045 7574 8781
1755 3179 4679 6300 7799 8785
1784 3200 4779 6320 8004 8800

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:08/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 464618
2nd Prize Rs.7000/- 84431
3rd Prize Rs.3500/-
02471 11112 21123 25189 47621
65779 74655 86049 89362 93626
4th Prize Rs.200/-
2845 4044 4111 5878 6400 6512 6793
7870 7986 9688
5th Prize Rs.100/-
0036 0101 1553 1653 2385 2977 4769
6442 6701 9214
6th Prize Rs.50/-
0061 2127 3692 4827 6277 8226 9483
0233 2236 3884 4861 6381 8252 9503
0276 2295 3929 4882 6470 8262 9561
0291 2312 3965 4928 6668 8291 9656
0567 2398 3984 4972 6794 8372 9732
0677 2462 4076 5036 6811 8391 9833
0779 2530 4101 5061 6943 8721 9865
0804 2560 4124 5084 6979 8750 9930
1131 2564 4213 5161 6980 8882 9942
1138 2656 4311 5211 7622 8948 9990
1359 2862 4407 5290 7695 9013
1368 2926 4475 5382 7854 9204
1510 3221 4576 5394 7945 9353
1617 3263 4616 5673 8050 9371
1709 3395 4725 5968 8071 9415

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 825556
2nd Prize Rs.7000/- 12803
3rd Prize Rs.3500/-
16323 30718 30790 43652 44180
44530 74118 76249 86134 99981
4th Prize Rs.200/-
0227 0388 1633 2955 4914 6703 7781
8293 8462 9536
5th Prize Rs.100/-
0438 3831 4142 5095 7018 7077 7388
7470 8578 9647
6th Prize Rs.50/-
0026 1834 3699 5162 7420 8347 9377
0076 2014 3732 5395 7449 8356 9480
0102 2129 3867 5549 7487 8415 9549
0114 2200 4050 5568 7501 8600 9608
0118 2285 4096 5596 7515 8621 9689
0204 2432 4404 5720 7586 8671 9690
0284 2553 4648 6129 7687 8709 9713
0354 2555 4818 6130 7914 8737 9759
0568 2910 4835 6523 7947 8762 9784
0719 3122 4862 6889 7971 8816 9909
0828 3128 4894 6963 8127 8885
0928 3157 4985 6996 8206 8908
1050 3362 5043 7027 8267 8973
1137 3366 5117 7129 8268 9007
1762 3694 5148 7369 8335 9071

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:08/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 678250
2nd Prize Rs.7000/- 28004
3rd Prize Rs.3500/-
00505 01183 04688 26962 34387
51995 64974 80756 82846 84929
4th Prize Rs.200/-
1290 1854 3290 3459 7676 7872 8416
8693 9069 9105
5th Prize Rs.100/-
0611 2596 2960 3575 4609 5090 7270
7325 7588 9247
6th Prize Rs.50/-
0248 2102 3210 4967 6173 7926 8929
0463 2336 3646 4973 6233 7947 9095
0705 2379 3684 5012 6246 8052 9119
0881 2391 3721 5083 6303 8124 9160
0907 2524 3790 5272 6516 8233 9185
0908 2666 3998 5453 6628 8257 9202
1012 2766 4531 5553 6861 8455 9213
1158 2833 4550 5559 6937 8595 9488
1308 2984 4565 5587 7007 8599 9545
1493 2986 4665 5676 7104 8614 9655
1653 2998 4674 5686 7179 8682
1880 3058 4737 5689 7217 8702
1890 3062 4811 5769 7279 8750
1943 3087 4894 5836 7612 8814
2092 3150 4959 5995 7724 8883

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 252482
2nd Prize Rs.7000/- 33336
3rd Prize Rs.3500/-
01969 08567 11054 13880 27794
36131 40535 71374 78687 99543
4th Prize Rs.200/-
0416 1067 1977 2913 2921 3398 5540
5794 5963 9816
5th Prize Rs.100/-
0166 0278 0523 0540 3420 5314 6444
6470 6662 7002
6th Prize Rs.50/-
0109 1789 3547 4817 6183 7441 8877
0146 2118 3850 4925 6246 7463 8922
0220 2152 3866 4932 6333 7686 9243
0439 2246 3895 5084 6439 7715 9387
0457 2338 3961 5149 6580 7780 9427
0505 2519 4022 5352 6680 7803 9667
0590 2543 4025 5486 6705 8054 9720
0665 2855 4222 5597 6981 8165 9873
0966 2939 4285 5598 6988 8227 9952
1011 2944 4292 5764 7151 8229 9963
1187 2947 4351 5811 7154 8259
1384 2968 4405 5980 7183 8264
1393 3133 4452 6017 7205 8751
1553 3219 4529 6090 7246 8760
1772 3281 4590 6108 7311 8840

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:08/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 947535
2nd Prize Rs.7000/- 27149
3rd Prize Rs.3500/-
03246 05358 10185 25803 30569
32664 43782 78058 78910 93062
4th Prize Rs.200/-
0712 2555 3488 3686 6980 7146 7490
8642 9632 9897
5th Prize Rs.100/-
4380 4534 5216 5668 6460 6786 7554
7631 8236 8960
6th Prize Rs.50/-
0038 1206 2634 4463 5850 7296 8848
0039 1223 2668 4575 5899 7344 8877
0093 1365 2747 4976 5909 7376 9039
0102 1366 2894 5003 5975 7665 9044
0169 1423 2987 5031 6021 7673 9218
0226 1442 3227 5139 6027 7978 9523
0348 1520 3245 5143 6050 7986 9576
0443 1587 3585 5184 6098 8046 9631
0561 1704 3652 5263 6189 8100 9745
0583 2072 3808 5497 6438 8275 9859
0589 2089 3887 5542 6511 8322
0828 2272 3995 5549 6888 8373
0948 2319 4042 5550 6988 8473
1002 2595 4057 5689 6989 8636
1176 2611 4286 5788 7022 8731

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 138474
2nd Prize Rs.7000/- 36328
3rd Prize Rs.3500/-
21349 29668 41170 45607 49076
50649 57657 72034 82869 83923
4th Prize Rs.200/-
2401 2475 3334 3436 4539 6205 6412
6923 7440 9356
5th Prize Rs.100/-
2008 2437 2536 2933 2975 3587 4572
5006 5231 9562
6th Prize Rs.50/-
0039 1958 3407 4830 6225 8074 9187
0253 2271 3474 5128 6360 8142 9399
0452 2328 3477 5210 6378 8180 9407
0519 2335 3518 5372 6396 8216 9414
0572 2375 3666 5439 6546 8249 9543
0734 2543 3762 5466 6642 8340 9617
0739 2626 3835 5509 6779 8399 9798
1030 2677 3919 5553 6792 8456 9866
1351 2726 3961 5647 7001 8512 9872
1402 2807 4025 5673 7298 8783 9946
1590 2857 4149 5695 7311 8797
1728 2930 4289 5762 7623 9006
1738 3197 4465 5961 7666 9031
1757 3204 4537 6072 7909 9127
1865 3333 4588 6180 8054 9167

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:08/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 948956
2nd Prize Rs.7000/- 61309
3rd Prize Rs.3500/-
15524 26105 26805 37348 48415
59708 61939 72649 83213 94444
4th Prize Rs.200/-
1380 1389 1639 4498 5021 5719 6586
8232 8665 9315
5th Prize Rs.100/-
1025 1477 1597 2677 3295 3750 7017
7170 8070 9416
6th Prize Rs.50/-
0080 1317 2930 4184 5416 7464 8936
0199 1368 2931 4262 5604 7484 8980
0225 1765 2954 4290 5642 7491 9102
0435 1789 2963 4345 5713 7517 9156
0527 1843 3048 4394 5984 7557 9160
0649 2216 3171 4424 6186 7573 9236
0776 2271 3228 4448 6291 7658 9259
0834 2317 3249 4610 6321 7792 9440
0903 2360 3370 4728 6426 8088 9632
0907 2416 3466 4803 6507 8292 9680
0912 2731 3471 4956 6693 8333
0944 2787 3710 5046 7137 8647
1074 2825 3728 5231 7354 8743
1290 2829 3777 5251 7418 8843
1304 2839 4053 5401 7447 8935

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 193969
2nd Prize Rs.7000/- 58152
3rd Prize Rs.3500/-
14503 25375 36442 47311 58939
69373 71449 71766 82815 93611
4th Prize Rs.200/-
1946 2932 5188 5732 5897 6218 6359
7263 8577 9125
5th Prize Rs.100/-
0662 2301 2766 3061 5546 7428 7531
7578 9101 9363
6th Prize Rs.50/-
0017 1355 3422 4156 5631 7012 8918
0179 1555 3449 4350 5644 7018 9112
0304 1656 3462 4361 5654 7081 9301
0336 2051 3488 4570 5672 7123 9478
0366 2066 3567 4744 5889 7194 9550
0610 2117 3582 4774 6064 7542 9563
0761 2232 3727 4830 6126 7634 9624
0861 2360 3818 4851 6181 7866 9694
0877 2371 3859 4916 6239 7990 9862
0967 2658 3896 5289 6253 8328 9909
1132 2841 3952 5417 6323 8371
1186 2939 3957 5430 6435 8729
1241 2961 3959 5453 6554 8766
1308 3019 3974 5485 6717 8788
1352 3116 4103 5507 6910 8825

# భక్తులను దోచుకోవడమే సంపాదనా?



బిక్షాల గాలిగోపురం పక్కన దుకాణాలను పరిశీలిస్తున్న చైర్మెన్

## నకిలీ నేతి దీపాల వ్యాపారులపై చైర్మన్ ఆగ్రహం

**శ్రీకాళహస్తి,మార్చి 8ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వస్తున్న భక్తులను మోసం చేసి దోచుకోవటమే అజెండాగా వ్యాపారాలు చేస్తున్నారా? ఇక్కడ అక్రమంగా సంపాదించిన వారి దుస్థితి, పరిస్థితి చూస్తూ కూడా మీరు మారరా? అంటూ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శివమెత్తారు. బుధవారం ఆయన వార్త దినపత్రికలో ప్రచురితమైన 'నకిలి నేతి దీపాలపై నిఘా' అనే వార్తకు స్పందించి బిక్షాల గాలిగోపురం నుంచి రంగుల గోపురం వరకు ఉన్న దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన దుకాణాల్లో ఏర్పాటు చేసుకున్న దీపాలను,అందులో ఉపయోగిస్తున్న నకిలి నేతిని పరిశీలించి చీవాట్లు పెట్టారు. వ్యాపారులు వ్యాపారం చేసుకోవటానికి తాము వ్యతిరేకంకాదని అయితే భక్తిభావంతో ఇక్కడకు వచ్చే భక్తులను మోసం చేయటం సరికాదని సున్నితంగా హెచ్చరించారు.

**ఎవ్వరు కూడా డాల్డ,నకిలి నేతి దీపాలు విక్రయించరాదు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులను మభ్యపెట్టి వారికి పాతిక రూపాయలు కూడా విలువ చేయని నేతి దీపాలనే దీపాలను చేతిలో పెట్టి వారి నుంచి వందల రూపాయలు గుంజే యటం తగదన్నారు. దీని వల్ల మీకు లాభాలు రావచ్చు కానీ ఆలయానికి చెడ్డపేరు వస్తుంది. అలాగే శ్రీకాళహస్తి పట్టణానికి చెడ్డ పేరు వస్తుంది. పాలకులకు అప్రతిష్ఠ కల్గుతుందని చైర్మెన్ దుకాణదారులను హెచ్చరించారు.అయితే కొందరు ఆయన హెచ్చరించటాన్ని తిరగబడి మాట్లాడారు. దాంతో చైర్మెన్ అసహనం వ్యక్తం చేస్తూ 'ధర్మసమ్మతంగా సంపాదించే పైసాకూడా రూపాయి అవుతుంది. మోసాలు చేసి సంపాదించే సంపాద నను శివయ్య అనుమతించడనే సత్యం' మీకు తెలియనిది కాదు.కాబట్టి భక్తులను దోచుకునే విధానాలకు స్వస్తి చెప్పాలని న్యాయసమ్మతంగా వ్యాపారాలు చేసుకుంటూ లాభాలు సంపాదించుకోవాలని సూచించారు.

**భక్తుల దారికి సరిహద్దు గోడ:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు బస్సుల్లో వచ్చే వారు స్వర్ణముఖి నది సమీపంలోని కృష్ణారెడ్డి మండపం నుంచి తేరువీధి భిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశిస్తారు.ఇది పురాతనమైన దారి.ఈ ఆలయానికి అప్రదక్షిణ క్షేత్రంగా పేరురావటానికి ఈ దారి కూడా ఒక కారణం.అయితే ఈ మార్గంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది కాబట్టి వ్యాపారస్తులు తమ దుకాణాలను దారికడ్డంగా ఏర్పాటు చేసుకుంటున్నారు.ఈ నేపధ్యంలో భక్తులకు ఇబ్బందిగా మారింది. దారికడ్డంగా దుకాణాలు ఏర్పాటుచేసి భక్తులకు అవసరం కాని పూజా సామగ్రి అంటూ మభ్యపెట్టి దోచుకుంటున్నారు.ఈ సమస్యను గుర్తించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వ్యాపారులను కట్టడి చేయటానికి ఇటు అటు గోడను కట్టిస్తున్నారు.మధ్యలో సుమారు 30 నుంచి 40 అడుగుల దారినిఏర్పాటు చేసారు. కొత్తగా నిర్మించిన గోడ దాటి ఎవ్వరూ దుకాణాలు ఏర్పాటు చేసుకోకూడదు.హద్దు దాటి రాకూడదని నిర్ణయించారు. ఇక్కడకు వచ్చే భక్తులను ఇబ్బంది పెట్టకుండా యువ చైర్మెన్ చర్యలు తీసుకుంటున్నారు.



# యువతకు ఉపాధి వైఎస్సార్‌తోనే సాధ్యం

## ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత శిద్దా రాఘవరావు పిలుపు

**గుంటూరు, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమని మాజీ మంత్రి, వైకాపా నేత శిద్ధా రాఘవరావు పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డి, అలాగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని మొదటి ప్రాధ్యాత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాఘవరావు పిలుపునిచ్చారు.. ఉమ్మడి ప్రకాశం జిల్లా నెల్లూరు జిల్లా, చిత్తూరు జిల్లాలకు చెందిన గ్రాడ్యుయేట్ , టీజర్ ఓటర్లను కోరారు. చట్ట సభల్లో యువత, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి బలమైన వాణి వినిపించేందుకు సమర్ధవంత నాయకులు కావాలని అందుకు వైకాపా అభ్యర్థులు చంద్రశేఖర్‌రెడ్డి, పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నివిధాలా అర్హులని పేర్కొన్నారు. సిఎం వైఎస్‌జగన్ నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు.. విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో అక్షరాలా 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు మన రాష్ట్రానికి రావటం ఒక చరిత్ర అని అన్నారు. పారిశ్రామిక ప్రగతి ద్వారా వేల మంది యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని యువతకు ఇది ఒక సువర్ణావకాశమన్నారు.. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చట్ట సభల్లో తమదైన శైలిలో పోరాడే నాయకులు చంద్రశేఖరరెడ్డి, శ్యామ్‌ప్రసాద్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించి సిఎం జగన్‌కు బహుమానం ఇవ్వాలని గ్రాడ్యుయేట్, టీచర్ల ఓటర్లను శిద్ధా కోరారు.

# ఉద్యోగసంఘాలను మళ్లీ మోసం చేస్తున్న జగన్

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో న్యాయం గెలవాలని ప్రార్థించా: అచ్చెన్నాయుడు



**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు కావాలి కాబట్టే ఉద్యోగ సంఘాలను నాలుగు సంవత్సరాల తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మళ్లీ మోసం చేస్తున్నాడని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో న్యాయం గెలవాలని, టిడిపి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థులు గెలుపునకు వెంకన్న ఆశీస్సులు కోరానని అన్నారు. తిరుపతిలో జరిగిన పార్టీ నాయకుల సమావేశానికి ముందు బుధవారంఉదయం ఎమ్మెల్సీ అశోక్‌బాబుతో కలసి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రిజర్వు బ్యాంకు నుంచి ఎపికి రూ.958కోట్లు రుణం

**విజయవాడ, మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం రిజర్వు బ్యాంకు నుంచి మరో రూ.958 కోట్ల రుణం తీసుకుంది. రిజర్వు బ్యాంకు నిర్వహిం చిన సెక్యూరిటీ బ్యాండ్ల వేలంలో ఏపీ ప్రభుత్వం పాల్గొంది.ఈ వేలంలో ఆరేళ్ల కాల పరిమితితో 7.70 శాతం వడ్డీ రేటుపై చెల్లించే విధంగా రూ.958 కోట్లు రుణం తీసుకుంది.విద్యుత్తు సంస్కరణల పేరుతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలకు నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో కొత్తగా అప్పులు తీసుకునేందుకు అనుమతినిచ్చింది. దీంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి రిజర్వు బ్యాంకు సెక్యూరిటీల వేలంలో కొత్తగా రుణం తీసుకునేందుకు వీలు చిక్కింది.లభించిన సమాచారాన్ని అనుసరించి ఈ ఆర్థిక సంవత్సరంలో తాజా అప్పుతో కలిపి ఎపి ప్రభుత్వం రూ.55వేల కోట్ల వరకు రుణంగా తీసుకుంది.

# లౌకిక ప్రజాస్వామ్యం విధ్వంసానికి బిజెపి కుట్ర



బుధవారం తిరుపతిలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥ నారాయణ

## ప్రశ్నించే గొంతుకలపై దాడులు

## అదానీ కోసమే పనిచేస్తున్న మోడీ

### న్యాయస్థానాలను ప్రభావంతం చేస్తున్న కేంద్రం

### - సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥ నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మార్చి 8 ప్రభాతవార్త :** దేశంలో లౌకిక ప్రజాస్వామ్యం విధ్వంసానికి భారతీయ జనతా పార్టీ కుట్ర చేస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥ కె. నారాయణ పేర్కొన్నారు. బుధవారం తిరుపతిలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశాభివృద్ధిని పట్టించుకోక బిజెపి మతాన్ని తెరపై తెచ్చి రాజకీయ పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకలపై దాడులు చేస్తూ అణచేయాలని చూస్తోందని ఆరోపించారు. తమకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రతిపక్ష పార్టీలు, నేతలపై పనిగట్టుకుని సిబిఐ, ఇడి, ఐటి సంస్థలచే దాడులు చేయిస్తోందన్నారు. బాబ్రీ మసీదు మొదలు నోట్ల రద్దు వరకు న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులు అన్నీ కేంద్రానికి అనుకూలంగా ఉన్నాయన్నారు. న్యాయమూర్తులు రిటైర్ అవగానే వారికి పదవులు కట్టబెట్టడం ఇందుకు నిదర్శనమన్నారు. అదానీ సంస్థ వ్యవహారాలపై ఐదుమంది జడ్జీలతో కమిటీ వేయగానే అదానీ సంస్థ స్వాగతం పలకడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. ఈ కమిటీ వేయగానే అదానీ సంస్థ షేర్లు ఒక్కసారిగా పెరిగాయన్నారు. అదానీ పోర్టుల అభివృద్ధికే రహదారులు వేస్తున్నారన్నారు. ఈ పోర్టుల ద్వారా విదేశాల నుంచి గంజాయి రవాణా చేస్తున్నట్లు ఆరోపించారు. బెదిరింపులతో దేశంలోని అన్ని పోర్టులను లాక్కొంటున్నారన్నారు. ప్రధాని మోడీ అన్ని దారులను అదానీ వైపు మళ్లించారన్నారు.దేశంలో విద్య, వైద్య రంగాలను కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు దేశవ్యాప్తంగా పోరాటం సాగిస్తామన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో తెదేపా ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను 15వతేది లోగా లబ్దిదారులకు అప్పగించకుంటే తాము నిరసనలు చేస్తామన్నారు. జగనన్న ఇళ్లకు ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారన్నారు. గతంలో ఎన్నికల్లో ఓటింగ్‌కు రాని వారి ఓట్లను దొంగ ఓట్లుగా వేసుకునేవారని నేడు చదువురాని వేలాదిమందిని పట్టభద్రుల ఓటర్లుగా చేర్చడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల కమీషన్ దీనిపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామా నాయుడు, జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి మురళి, జిల్లా కార్యవర్గ, సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా జర్నలిస్టుల ఫోరం ఏర్పాటు చేస్తాం

## ప్రెస్ అకాడమీలో మహిళా దినోత్సవాలు



సత్కారం అందుకున్న మహిళా జర్నలిస్టులతో ప్రెస్ అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీఇవాసరావు, ఐ అండ్ పిఆర్ కమిషన్ టి. ఇజయ్‌కుమార్ రెడ్డి

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమీషనర్ టి.విజయకుమార్ రెడ్డి, అకాడమీ ఎం.బాలగంగాధర్ తిలక్‌లు ఈ కార్యక్రమంలో మహిళా జర్నలిస్టులు హసీనా, రెహనాబేగం, కాంతి, పోరంకి లక్ష్మి, ఎంఎల్ఎన్ మాధురి, కె. అమూల్య, ఈడుపుగంటి రోమీల, శాహిస్తా ఖానుమ్, సుమలత, రమణ ముక్తేవి, నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ విభాగాదిపతి జి,అనిత, ఐఅండ్‌పీఆర్, సెక్షన్ అధికారిణి హేమలతలను ఘనంగా సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందించారు.
ఈ సందర్భంగా కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిజం రంగంలో విపత్కర పరిస్థితుల్ని ఎదుర్కొంటూ మహిళా జర్నలిస్టుల కృషి కొనసాగిస్తున్నారన్నారు. త్వరలోనే జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. నిత్యం జర్నలి స్టులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడిని ఎదుర్కోనేం దుకు ఇటీవలే ఒక సదస్సు నిర్వహించామన్నారు.
ఇటువంటి సదస్సులలో ఎక్కువ మంది పాత్రికేయులు పాల్గొని ప్రయోజనం పొందాలన్నారు. టి.విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ అక్రిడిటేషన్ కమిటీల్లో మహిళా జర్నలిస్టులకు 50శాతం అవ కాశం కల్పిస్తామన్నారు.
అక్రిడిటేషన్ల దరఖాస్తుల్లోని సమాచారం ఆధారంగా రాష్ట్ర స్థాయిలో మహిళా జర్నలిస్టుల ఫోరమ్ ఏర్పాటు చేస్తామన్నారు. తిలక్ మాట్లాడుతూ మహిళా జర్నలిస్టుల కృషి వెల కట్టలేదన్నారు.

# మహిళలు ఆర్థికస్వావలంబన సాధించాలి



ఎంఇఒ భువనేశ్వరిని సత్కరిస్తున్న ఆర్డీవో రామారావు తదితరులు

## సృష్టికి మూలం మహిళ..ఆర్డీవో రామారావు

**శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో రాణించి, ఆర్థికస్వావలంభన సాధించినపుడే నిజమైన మహిళా దినోత్సవం అని శ్రీకాళహస్తి ఆర్డీవో కెఎస్.రామారావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యఅతిధులుగా కమిషనర్ బి.బాలాజీనాయక్, ఎంఈవో భువనేశ్వరి, సిడిపిఒ శాంతిదుర్గ, మెప్మా సిటీ మేనేజర్ ఎన్.ప్రసాద్, న్యాయసలహాదారులు రాజేశ్వరరావులు విచ్చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మహిళలను ఉద్దేశించి ఆర్డీవో రామారావు మాట్లాడుతూ ప్రాచీనకాలం నుంచి స్త్రీలకు అన్నింట్లోను మహిళలకు ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం అన్నింటా సగం అంటూ ప్రశంసించారు. మహిళలేకపోతే సృష్టిలేదన్నారు. సృష్టికి మూలకారణం స్త్రీనే అన్నారు. మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లోరాణిస్తున్నారని ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వాలంభన సాధించాలని పిలుపునిచ్చారు. నేటి పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లోమహిళలు రాణిస్తున్నారని తెలిపారు. నేడు ప్రభుత్వం మహిళలకు చేయూతనిస్తోందని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. న్యాయవాదులు రాజేశ్వరరావు, మల్లికార్జునయ్య, అరుణ్, ప్రజ్ఞశ్రీలు మాట్లాడుతూ మహిళలకు వర్తించే హక్కుల గురించి వివరించారు. మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదన్నారు. సమాజంలో ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగి నిరంతర జీవనాధారావకాశాలు తామే స్వయంగా నిర్మించుకుంటే ఉన్నతస్థాయికి చేరుకోవచ్చన్నారు. విద్య, వైద్యం, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీవంటి పలు రంగాల్లో మహిళలు రాణించడం గమనించదగ్గ విషయం అన్నారు. మహిళలకు ఏదైనా సాయం కావాలన్నా స్థానిక కోర్టు ప్రాంగణంలో ఉన్న న్యాయసలహా కేంద్రంలో వినతిపత్రం అందించవచ్చన్నారు. అనంతరం వివిధ రంగాల్లో రాణించిన వారిని ఆర్డీవో రామారావు, కమిషనర్ బాలాజీ నాయక్‌లు సత్కరించారు.కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# జ్యుడీషియల్ సర్వీసుల్లో 30 జూనియర్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ, మార్చి8, ప్రభాతవార్తప్రతినిధి:** జూనియర్ జడ్జి( జ్యూడిషియల్ సర్వీసెస్) పోస్టుల కోసం ఎదురు చూస్తున్న న్యాయవాద విద్యర్హతలు కలిగిన అభ్యర్థులకు చక్కని అవకాశం లభించింది. ఇందుకు సంబంధించిన భర్తీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్ర జ్యుడీషియల్ సర్వీసుల్లో 30 జూనియర్ సివిల్ జడ్జి(జెసీజె) పోస్టుల భర్తీకి హైకోర్టు నోటిఫికేషన్‌ను జారీ చేసింది.ఇందులో 24 పోస్టులను ప్రత్యక్ష విధానంలో భర్తీ చేస్తారు. ఆరు పోస్టులను రిక్రూటమెంట్ బైట్రాన్స్‌ఫర్ ద్వారా భర్తీ చేస్తారు.ఈ నెల 17 నుంచి ఏప్రిల్ ఆరో తేది వరకు హైకోర్టు వెబ్‌సైట్ (ఆన్‌లైన్)లో దరఖాస్తులు సమర్పించేందుకు గడువు ఇచ్చారు.ఏప్రిల్ 24న కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్షల్లో 40 అంతకన్నా ఎక్కువ మార్కులు సాధించిన వారిని 1:10 నిష్పత్తిలో రాత పరీక్షకు అనుమతినిస్తారు.ఓసీ 15,ఈడబ్ల్యుఎస్-3, బీసీ-ఏ 3,బీసీ-బీ 1,బీసీ-డీ1,బీసీ-ఈ1, ఎస్సీ-4, ఎస్టీ-1 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఈ పరీక్షలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను హైకోర్టు రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్) ఎస్.కమలాకరరెడ్డి విడుదలచేసారు. జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి సంబంధించిన అన్ని వివరాలు సంబంధింత వెబ్‌సైట్ ద్వారా లభిస్తాయి. అభ్యర్థులను దరఖాస్తులు చేసుకున్న తరువాత కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తారు.కనీసం 40 ఆపైన మార్కులు సాధించిన వారిని నిర్దేశిత నిష్పత్తిలో అంటే 1:10 నిష్పత్తిలో రాత పరీక్షకు ఎంపిక చేస్తారు. మొత్తం 30 జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల్లో 24ను ప్రత్యక్ష పద్ధతిలో ఎంపిక చేస్తారు.

# మానవశక్తికి దైవశక్తి తోడైతేనే లక్ష్య సాధన!



## భారతీయ సంస్కృతిలో మహిళకు పూజనీయస్థానం

### మాతా రమ్యానందభారతిస్వామిని

**తిరుమల,మార్చి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగంలో మానవశక్తికి దైవశక్తి తోడైతే అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతామని, భారతీయ సంస్కృతిలో మహిళకు పూజనీయస్థానం ఉందని తిరుపతి రాయలచెరువులోని శక్తిపీఠం పీఠాధీశ్వరి మాతా రమ్యానంద భారతి స్వామిని తెలిపారు. మహిళకు దక్కుతున్న ప్రాధాన్యత దృష్ట్యా భారతదేశంలో ప్రతిరోజూ మహిళా దినోత్సవమేనని అన్నారు. మహిళా మూర్తిఅయిన వకుళమాతకు ఇచ్చిన మాటకోసం శ్రీవేంకటేశ్వరస్వామి కలియుగంలో అవతరించి భక్తులను రక్షిస్తున్నారని చెప్పారు. బుధవారం 'అంతర్జాతీయ మహిళ దినోత్సవం' పురస్కరించుకుని తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో టిటిడి,స్విమ్స్,ఎస్వీ సంగీత నృత్యకళాశాల, పద్మావతి మహిళ కళాశాలలకు చెందిన అధికారిణులు, ఉద్యోగినులతో మహిళా దినో త్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాతా రమ్యానంద భారతి స్వామిని అనుగ్రహభాషణం చేస్తూ మహిళకు విద్య,వాక్‌శక్తి, ఆరోగ్యం, ఆత్మబలం, పరాక్రమం లక్షణాలు ఉండాలని వేదాల ద్వారా తెలుస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంటపాటు ధ్యానం, జపం చేయాలని చెప్పారు. తద్వారా శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యవంతంగా తయారవుతారని తెలిపారు.
టిటిడి జెఇఒ సదాభార్గవి మాట్లాడుతూ మహిళా శక్తిని జాగృతంచేయడానికే ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళ దినోత్సవం జరుపుకుంటున్నారని చెప్పారు. స్త్రీ చైతన్యస్వరూపమని, మహిళ ద్వారా కుటుంబం, సమాజం చైతన్యవంతం అవుతాయన్నారు. టిటిడిలో 1,542మంది మహిళా ఉద్యోగులు చక్కగా పనిచేస్తున్నారని, వీరిసంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగినులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఇటీవల మూడురోజుల పాటు కార్యక్రమం నిర్వహించామన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటుచేశామన్నారు.

**ఆకట్టుకున్న జ్యోతినివ్వాలి:**
మహిళ గొప్పదనం, ఇంట్లో ఆడపిల్లల అవసరాన్ని గురించి టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్ తల్లిదండ్రులు రచించిన గీతాన్ని వినిపిస్తూ మహిళా ఉద్యోగులందరూ దీపాలతో ప్రదర్శించిన దీపనివాలి ఎంతగానో ఆకట్టుకుంది.

**డాక్టర్ రాజేశ్వరిమూర్తికి విద్యాప్రకాశిని అవార్డు:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం జరిగిన సమావేశంలో టిటిడి పద్మావతి మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నడుం బిగించడంతోబాటు ఎంతోమంది విద్యార్థినులకు విద్యాబుద్ధులు నేర్పిన మొట్టమొదటి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజేశ్వరిమూర్తికి పద్మావతి విద్యాప్రకాశిని అవార్డును టిటిడి ప్రదానం చేసింది. ఆమె తరపున డాక్టర్ ప్రేమావతి ఈ అవార్డును అందుకున్నారు. ఇంకా వివిధ విభాగాల్లో విశేష సేవలందించిన మహిళా ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగినులకు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

# బాల్యవివాహాన్ని నిలుపుదల చేయించిన అధికారులు

**రాజవొమ్మంగి, మార్చి 8, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో 8తేదీ తెల్లవారుజామున జరుగవలసిన వివాహాన్ని ఐసిడియస్ అధికారులు పోలీసులు సహకారంతో నిలుపుదల చేయించారు. దూసరపాము ఐసిడియస్ సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజమహేంద్రవరం చైల్డ్‌లైఫ్ నుండి 7తేదీన దూసరపాము గ్రామంలో మైనర్ బాలికకు వివాహం చేస్తున్నట్లు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారన్నారు. రాజవొమ్మంగి పోలీసులు సహకారంతో దూసరపాము సచివాలయ మహిళా పోలీసు శిరీష, దూసరపాము..1 అంగన్‌వాడీ కేంద్ర వర్కరు లక్ష్మీప్రసన్నలు కలిసి వివాహం జరగాల్సిన ఇంటికి వెళ్లి అమ్మాయి వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డు పరిశీలించగా మైనర్‌గా తెలిసిందన్నారు. 7తేదీన కుటుంబీకులను నుండి అమ్మాయికి వివాహం నిలుపుదల చేస్తామని లెటర్‌ను తీసుకోవడం జరిగిందని సూపర్‌వైజర్ అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలో గల ఓసచివాలయంలో ఉద్యోగిగా పెళ్లికొడుకు పనిచేస్తున్నాడని సమాచారం.
అక్కడ అధికారులు పిర్యాదుతో అసలు విషయం వెలుగులోకి వచ్చిందని దూసరపాము స్థానిక ప్రజలు అనుకొంటున్నారు. దూసరపాము గ్రామంలో పెళ్లికోసం వేసిన టెంట్లను బుధవారంన సాయంత్రం తీసి వేయడం జరిగింది. రాజవొమ్మంగి సిఐకు చైల్డ్‌లైన్ నుండి ఫోన్ వచ్చిందని ఎస్ఐ టి.గోపినరేంద్రప్రసాద్ అన్నారు.

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

'e' Procurement Tender Notice

VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

| Sl. No | Tender Notice Nos. | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1 | 122/2022-23/CE/SE/EE-III/VMRDA, Dt.03-03-2023 | Rs.2,04,40,779/- | 20-03-2023 |
| 2 | 123/2022-23/CE/SE/EE-III/VMRDA, Dt.04-03-2023 | Rs.3,98,50,972/- | 20-03-2023 |

For details Logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA

వార్త

ప్రతిభ, ప్రావీణ్యం, మేధస్సు అనేవి ఎప్పటికయినా బయటపడతాయి.

-సిమ్మన్స్

# ప్రజారోగ్య రక్షణ అందరి బాధ్యత!

ఏవరిగోల వారికి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే కొందరు నేతలు రాజకీయాల్లో మునిగితేలుతున్నారు. దేశంలో డెంగ్యూ, చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలతోపాటు మలేరియా, డయేరియా, ఒకటేమిటి అన్ని రకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేస్తూనే ఉన్నాయి. ఇప్పుడు తాజాగా తెలుగు రాష్ట్రాలతోసహా అనేక ప్రాంతాల్లో హెచ్3ఎం2 అనే కొత్తరకం వ్యాధి విస్తరిస్తున్నది. విషజ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లునొప్పుల లక్షణాలతో కొన్ని వారాలపాటు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. కొవిడ్ తరహాలోనే ఇదికూడా తుంపర్ల ద్వారా వ్యాపించే వైరస్ అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్వల్పస్థాయిలో మ్యుటేషన్‌లు జరగడంతో కేసులు వస్తున్నాయని ప్రధానంగా రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్న వారికి ఇది సోకే ప్రమాదం ఉన్నదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే స్వైన్‌ఫ్లూ ఇతర వ్యాధులతోపోలిస్తే ఈ వ్యాధి ప్రభావం ఎక్కువని నిరంతరం దగ్గు, జ్వరం, శ్వాసకోశ సమస్యలు, వికారం, వాంతులు, గొంతునొప్పి, విరేచనాలు దీనిలక్షణాలని వారు పేర్కొంటున్నారు.కొవిడ్ తీవ్రతతగ్గడంతో దేశంలో అధికశాతం ప్రజలు మాస్కులు వాడడం లేదని ఈ కారణంగా ఈవ్యాధి వ్యాప్తి చెందడానికి అవకాశం ఉందని వారంటున్నారు. ఇక కొవిడ్ తగ్గినట్టుగా కన్పించినా క్రమేపీ విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి.గత మూడు వారాలుగా కొవిడ్ కేసులు పెరిగినట్లు అధికార వర్గాలే వెల్లడించాయి. గత మూడు వారాలుగా దేశంలో కొవిడ్ కేసులు దాదాపు పంతొమ్మిదివందలకు పైగా నమోదైనట్లు అధికార రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. వారవారానికి పెరుగుతున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. దేశంలో కొన్నిరాష్ట్రాల్లో మళ్లీ కొవిడ్ నిబంధనలను అమలు చేసేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమవుతున్నాయి. ఈ నెల పదినుండి వెయ్యి జ్వర నిర్ధారణ శిబిరాలను నిర్వహించాలని రెండువందలమొబైల్ క్లినిక్‌లు ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్నది. ఈ వ్యాధులతోపాటు కేన్సర్, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా ప్రబలిపోతున్నాయి. కేన్సర్ విస్తరణ ఆందోళనకరంగా తయారవుతున్నది. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరూ అని తేడాలేకుండా అందరూ బలైపోతూనే ఉన్నారు. ఆశక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. అన్నిటికంటే ఇటీవల పెరిగిపోతున్న హృద్రోగ సమస్యలు ఇరవైఏళ్ల యువకుల ప్రాణాలను సైతం హరిస్తున్నాయి. కొవిడ్‌ను తగ్గించుకోవడానికి వాడిన మందుల ప్రభావంతో ఈ గుండెజబ్బులు వస్తున్నాయని కొందరు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. సైన్స్ ఎంతో అభివృద్ధిచెందిందని, ఎన్నో కొత్త మందులు కనుగొంటున్నామని చెప్పుకుంటున్న మానవుని మేధాశక్తిని సవాల్ చేస్తూ ఎప్పటికప్పుడు కొత్తకొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. అవి ఎందుకు వస్తాయో, ఎలావస్తాయో చెప్పలేని పరిస్థితి. ఇక సీజన్ మారినప్పుడల్లా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల రోగాలు ప్రబలిపోతున్నాయి. ఈ వ్యాధులు సోకిన లక్ష్మీప్రసన్నుల సంగతి ఎలావున్నా మధ్య తరగతి, ముఖ్యంగా రెక్కాడితే కానీ డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నాచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించే వారి పరిస్థితి దారుణంగా ఉంది.ఒకటి, రెండు రోజులు కాదు. వారాలా తరబడి ఇంటికే పరిమితం కావాల్సి వస్తున్నది.ప్రస్తుతం విస్తరిస్తున్న హెచ్3ఎం2 వ్యాధి జ్వరం, గొంతునొప్పులతో అల్లాడిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని చెప్పొచ్చు. పెద్దపెద్ద రోగాల సంగతి అటుంచి చిన్నవ్యాధులకు వాడే సూదిమందు, మందు బిళ్లలు కూడా ప్రభుత్వ వైద్యశాలలో దొరకడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి కొంతమేరకు మెరుగ్గా కన్పించినా దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రధానంగా మారుమూల గ్రామాల్లో ఆందోళనకరంగానే ఉంది. అవసరం మేరకు సిబ్బంది ఉండరు.డాక్టర్లు ఉండరు. సమీక్షలు లేవు. పర్యవేక్షణలు లేవు. దీనికితోడు పారామెడికల్ సిబ్బంది కొరత అన్నీ కలిపి గ్రామీణ రంగంలో ప్రజారోగ్యాన్ని పతనాంచుకు చేరుస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి సిబ్బందితో కూడా పనిచేయించుకోలేని స్థితిలో పాలకులు ఉన్నారనేదివాస్తవం. అసలు నిబంధనల ప్రకారం మౌలిక వసతులు, ప్రజారోగ్యవిషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల్లో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నట్లు వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చలేం. గతంలో గ్రామీణ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి వారికి సోకుతున్న వ్యాధుల గురించి వివరాలు సేకరించి కొన్ని మందులు కూడా ఇచ్చేవారు. ప్రస్తుతం ఉన్న కొద్దిపాటి సిబ్బంది కూడా గ్రామాలకు వెళ్లే పరిస్థితిలో లేరు. చాలావరకు పట్టణాలకు, వాటి పరిసర ప్రాంతాలకు పరిమితమయ్యారు. అందుకే వ్యాధుల తీవ్రత గూర్చి ప్రభుత్వానికి సమగ్రమైన సమాచారం లేకుండాపోతున్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. రోగులకు సకాలంలో చికిత్స అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ జ్వరాలకు మూలకారణాల్లో ప్రధానమైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంచినీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే పంచాయతీరాజ్, పురపాలక శాఖలు పారిశుద్ధ్య విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. అంతేకాదు ప్రజారోగ్యం సంరక్షణ బాధ్యత పాలకులపై మాత్రమే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ యజ్ఞంలో పాలుపంచుకోవాలి.

సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగడ లేదు.



అంబేద్కర్

పరుగులెత్తించే ప్రతిపక్షమే ప్రజాప్రభుత్వానికి భద్రత చేకూరుస్తుంది.



బెంజమిన్ డిజ్రాయిలీ

## ప్రజావాక్కు



### ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

నిత్యవసర, విద్యుత్, రవాణా,గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువుల ధరలు గత రెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ)చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది.వేతనసవరణ బకాయిలు,సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ ఐ రుణాలు, రవాణా ఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లగా చెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పులపాలై అవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు. పెరుగుతున్న ధరలననుసరించి కేంద్రప్రభుత్వం ప్రకటించినట్టు రాష్ట్ర ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు వెంటనే డిఏ, ఇతర బకాయిలు, రాయితీలు చెల్లించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### సెట్ పరీక్షలను వాయిదా వేయాలి

ఇటీవలికాలంలో ఒకే తేదీలలో అనేక రకాల పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ విధానం వల్ల అష్టకష్టాలు పడి దరఖాస్తులకు ఫీజులు చెల్లించిన అభ్యర్థులు అన్ని పరీక్షలకు హాజరు కాలేక ఏదో ఒకపరీక్షకు మాత్రమే హాజరవుతూ విభిన్న అవకాశాలను ఉన్నపలంగా కోల్పోతున్నారు.ముఖ్యంగా జాతీయస్థాయి పరీక్షలకు తేదీలు ప్రకటించక ముందే రాష్ట్రస్థాయి పరీక్షల తేదీలను ఆయా సంస్థలు ప్రకటించడం వల్ల ఒకే తేదీలలో అనేక పరీక్షలు నిర్వహించాల్సి రావడం అనేది ఆయా పరీక్షల నిర్వహణకు ప్రధాన అవరోధంగా సుస్పష్టంగా కనిపిస్తుంది. ఈ కోవలోనే ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్షలతేదీలను జాతీయస్థాయిలో నిర్వహించే జాతీయ అర్హతా పరీక్ష నిర్వహణ తేదీలు వెలువడక ముందే ప్రకటించడం వల్ల నేడు సెట్, నెట్ఐదవ ఫేస్ పరీక్షలు సరిగ్గా ఈ నెల 14, 15 తేదీలలో ఏకకాలంలో జరగనున్నాయి.

-జె.జె.సి.పి. బాబూరావు, హైదరాబాద్

### వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మన దేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి.సొంతంగా పనులుచేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి చీత్కారాలకు గురవడం బాధాకరం.

సి.రాధాకృష్ణ, కర్నూలు

### కలుషితం అవుతున్న జలాలు

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటుచేసుకునేలా చూడాలి. అపార్ట్‌మెంట్లు, కార్యాలయాలు వంటి చోట్ల వ్యర్థజలాన్ని అక్కడే శుద్ధి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలి. మ్యాన్‌హోళ్ల వంటి వాటిని శుభ్రం చేయడానికి బండికూట్ వంటి రోబోలను విరివిగా వినియోగించాలి. బయో టాయిలెట్లు వంటి సాంకేతికతను ఆచరణలోకి తేవాలి.అందుకు ప్రభుత్వాలుతగినంత నిధులు కేటాయించాలి. అలాగే సఫాయి కర్మచారీల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి, వారికి తగిన జీవనోపాధి కల్పించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి. కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. పల్లెలు, పట్టణాల నుంచి ఉపాధి కోసం ప్రజలు గతంలో ఎన్నడూలేని విధంగా ఇతర రాష్ట్రాలకు భారీగా తరలి వెళుతున్నారు. ద్విచక్ర వాహన కొనుగోళ్లు దేశవ్యాప్తంగా పెరుగుతుంటే అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. మరోవైపు పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది నిజం. పాలకులు కల్లబొల్లి కబుర్లు చెప్పడం తగదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### కొత్త పంచాయతీలకు గూడు కరవు

కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కా భవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరోసీటు కేటాయించి పరిపాలన సాగిస్తున్నారు. ఇలాఅంగన్‌వాడీ సెంటర్‌లు, పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికీ అయినా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేనా?

**ఉపాధ్యాయులు అనుసరిస్తున్న తరగతి గది నిర్వహణ వంటి విషయాలు తరచూ ఉపాధ్యాయులతో చర్చించడం, తమ పిల్లలు అభ్యసనలో ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చించడం ప్రధానం. సమాజంలో విద్యారంగంలో అనుభవజ్ఞులైన పెద్దల, వివిధ గ్రామీణ వృత్తిరంగాల్లో నిష్ణాతులైన పెద్దలను పాఠశాలకు, పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా ఆహ్వానించి వారి అనుభవాలను, వారికున్న నైపుణ్యాల గురించి విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధించేలా కృషి చేయాలి. దీనితోపాటు పాఠశాల భద్రత, పిల్లల సంక్షేమం, రక్షణ అజమాయిషీ, పాఠశాల నాణ్యమైన విద్యనందించేలా చేయడం సమాజంపై ఉన్న ప్రధాన లక్ష్యం**

**మల్లాడి శ్రీనగేష్**

బాలల భవిష్యత్తు, అభివృద్ధి తరగతి గదిలోనే నిర్మిచబడుతుంది. కనుక దానికి సంబంధించిన నైపుణ్యాలను ఉపాధ్యాయులకు ఏర్పరచాలని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. బాలల్లో పెంపొందించాల్సిన శారీరక మానసిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని అభ్యసన ప్రక్రియలు రూపొందించడం,దీనికితోడు కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో విద్యతోపాటు వినోదం, ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థి సంచరించడానికి, విద్యను అభ్యసించడానికి కావాల్సిన మరిన్ని భద్రత అంశాలు జోడించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం, భవిష్యత్తరాల బాగోగులు సమాజంపైనే ఆధారపడి ఉంటుందని అందరికీ తెలుసు. ఎందుకంటే ఒక ఉపాధ్యాయుడు అన్ని విషయాలలో కేంద్రీకరించడం కష్టతరం. ఉపాధ్యాయులను సమాయత్తం చేయడానికి, పాఠశాలలు, ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగించేలా చూడడానికి ముందస్తు ప్రణాళికలు, అదనపు నిధులు చాలా అవసరం. ఇవన్నీ సమపాళ్లల్లో సమకూరితే, పిల్లల్లో ప్రజ్ఞ వికాసం, చింతన , సాంఘిక, ఉద్వేగ వికాసం వంటి విషయాలలో ప్రేరణ ప్రభావంతోపాటు మార్గదర్శకత్వంలో పిల్లల సామర్థ్యాలను, అభిరుచులను గుర్తించి వారి సామర్థ్యాలను వెలికి తీయడానికి తగిన వ్యూహాలను పాఠశాల యాజమాన్యాలు రచించుకోవాలి. బడిఈడు పిల్లలనందరిని బడివైపు మళ్లించడానికి చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం, ఆడపిల్లలు, దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక వసతులుఏర్పాటుకు కృషి చేయడం అందుకు పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను తయారుచేయడం వంటి ముఖ్యమైన అంశాలు పాఠశాల యాజమాన్యమే కాదు సమాజంలోని అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి. పిల్లల ఆరోగ్యసంక్షేమం, పాఠశాలలో ఎక్కువ వనరులను సమకూర్చి అన్ని పాఠశాలల అభ్యసనా సామర్థ్యాలను పరిపుష్టి చేయడానికి ఒక చక్కని వాతావరణం ఏర్పాటు చేయడం. అనగా అన్ని పాఠశాలల చైల్డ్ ఫ్రెండ్లీ పాఠశాలలుగా తీర్చి దిద్దబడడానికి సమాజం బాధ్యత ప్రధానమైనది. అంతేకాక చదువు విషయంలో బాలురు లేదా బాలికలు అనే వివక్ష లేకుండా అందరికీ పాఠశాల విద్య అందేలా తల్లిదండ్రులను ఒప్పించడంలో, బాలల చదువు పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడంలో సమాజంలో అందరితోపాటు స్థానిక సంస్థల పాత్ర కూడా ప్రధానమైనది. దీనితోపాటు పిల్లలు పాఠశాలలో చేరిన తర్వాత వారు తప్పక పాఠశాలకు వెళ్లేలా అజమాయిషీ చేయడం, పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం,సురక్షిత వాతావరణాన్ని సమకూర్చడం అందరి బాధ్యత. పాఠశాల యాజమాన్య కమిటీ, తల్లిదండ్రులు, సమాజం, ఉపాధ్యాయులు, ప్రభుత్వం అందరూ ఉమ్మడిగా కలిసి పనిచేయాలి. పిల్లలను పాఠశాలకు పంపించడమేకాదు వారికి కావలసిన సౌకర్యాలు సమకూర్చడంతోపాటు పిల్లల అభ్యసన కూడా ప్రధాన బాధ్యతగా గుర్తించి పాఠశాల ప్రతి విద్యార్థి తగరతి వారీ విద్యా సామర్థ్యాల సాధనకు ఉపాధ్యాయులతోపాటు వారి కృషికి తల్లి దండ్రులు, సమాజం, యువత తమవంతు సాయాన్ని, పాత్రను తప్పక పోషించాలి. పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి విద్యార్థుల తరగతివారీ అభ్యసనా సామర్థ్యాలు సాధించడానికి సమాజం, తల్లిదండ్రుల పాత్ర చాలాప్రధానమైనది. ఎందుకనగా నాణ్యమైన విద్యఅంటే అందరికీ సమాన స్థాయిలో ఎటువంటి వివక్ష లేకుండా అనగా కుల, మత, వర్గ, లింగ, భాష, ప్రాంతీయ, ధనిక, పేద గ్రామ, పట్టణ, సామాజిక వ్యత్యాసం,



దివ్యాంగులు లేదా ఎటువంటి సామాజికపరమైన వివక్ష లేకుండా అందరికి కావలసిన వసతులు, బోధనావ్యూహాలను రచించి సమాన విద్యనందించడం కోసం ప్రతిపాఠశాల ఒక ప్రత్యేక ప్రణాళికతో కృషిచేయాలి. ఈ ప్రయత్నంలో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీలో భాగస్వాములైన తల్లిదండ్రులు, సమాజం కూడా తమప్రాంత పిల్లల చదువుపట్ల, పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి తప్పనిసరి చేయాలి. ఎందుకనగా పిల్లల భవిష్యత్తు పాఠశాల సమాజంపైననే ఆధారపడి ఉంటుంది. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం బాలల విద్యలో సమాజం, తల్లిదండ్రుల పాత్ర ప్రధానమైనదని, దానికి పాఠశాలయాజమాన్య కమిటీ, తల్లిదండ్రుల, స్థానిక సంస్థలు ఒక ప్రధాన భూమిక వహించాలని ఇది చట్టపరమైన నిబంధనగా చట్టంలో సెక్షన్ 21, 22లో ప్రధానంగా పొందుపరిచారు.విద్యాహక్కు చట్టం పాఠశాల యాజమాన్య కమిటీలో పాఠశాల అధికారులు, పిల్లల తల్లిదండ్రులు లేదా వారి సంరక్షకులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని వారిలో 50 శాతం మంది మహిళలు, తల్లిదండ్రులు , బలహీనవర్గాలకు సంబంధించిన పిల్లల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలఅభివృద్ధికి కృషిచేయాలని, పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సక్రమంగా వెచ్చించడం వంటి విషయాలు ప్రధాన బాధ్యతగా చట్టంలో పేర్కొన్నారు. అంతేకాక పాఠశాలను, పిల్లలకు స్నేహపూరిత వాతావరణంలో ఉండేలా ప్రయత్నించడం, నాణ్యమైన విద్యనందించేలా పాఠశాల యాజమాన్యంతో కలిసి పనిచేయడం తద్వారా పిల్లలకు తరగతి, వయసు వారీ విద్యాసామార్థ్యాలను సాధించేలా తల్లిదండ్రుల పాత్రచాలా కీలకమైనది. అందుకు అందరూ తమతమ పాత్రలను సమతూకంతో పోషించినప్పుడే పాఠశాలలు అనుకున్న ఫలితాలు సాధించడానికి వెసులుబాటు కలుగుతుంది. ఆడపిల్లల చదువును ప్రోత్సహించడం, బాల్యవివాహాలను అరికట్టడం, ప్రతి బడిఈడు గల బాలుడు, బాలిక తప్పక పాఠశాలలో చేరేలా చేయడం, అందరూ చదువు సంపదలను సరిసమానంగా అందుకునేలా సమాజం తనప్రధాన బాధ్యతగాగుర్తించి తగిన కృషిచేయడం సమాజం బాధ్యతగా గుర్తించాలి. పాఠశాలల్లో చేరిన విద్యార్థులు బడిమానకుండా పాఠశాలకు హాజరు అవుతున్నారా లేదా అన్న విషయాన్నీ సమాజ పెద్దలు గ్రామపంచాయతీ, యువత పాఠశాల యాజమాన్య కమిటీలతో కలిసి పర్యవేక్షించాలి. హాజరుతోబాటు విద్యార్థుల చదువు, ఆరోగ్యం,వారి భద్రత కూడా పర్యవేక్షించాలి. ఇదే కాకుండా పాఠశాల పరిశుభ్రత, మంచినీరు, కావలసిన వసతులున్నాయా అనే విషయాలను పర్యవేక్షించాలి. తద్వారా పిల్లల హాజరు పెరగడం, చదువు నిరంతరంగా సాగించడం వలన సమాజ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రగతిని గురించి అజమాయిషీ చేయడం వలన పాఠశాల ఒక నాణ్యతా దృక్కోణంలో పయనించడానికి దోహదపడుతుంది. పాఠశాల ప్రగతి సాధించడానికి కావలసిన భౌతికపరమైన వసతుల ఏర్పాటు అందుకు ప్రభుత్వ యాజమాన్యాలతో నిరంతరం చర్చించడం, పాఠశాల వార్షిక అభివృద్ధి ప్రణాళిక ద్వారా సరిపడినన్ని వనరులను సమకూర్చడం, గ్రామంలో ఉన్న పిల్లల రక్షణ ఒక ప్రధాన బాధ్యతగా గుర్తించి తమవంతు సహకారాన్ని అందించాలి. సమాజం బాలలకు ఓ రక్షణ వలయంగా ప్రతిక్షణం కాచి కాపాడాలి. సామాజిక గ్రంథాలయాలను ఏర్పరచి అనగా పుస్తక పఠన, డిజిటల్ గ్రంథాలయాలను వినియోగించుకునేలా యువతను, పిల్లలను ప్రోత్సహించాలి. పాఠశాల నిర్వహణలో, పిల్లలకు అందించే చదువు, ఉపాధ్యాయులు అనుసరిస్తున్న తరగతి గది నిర్వహణ వంటి విషయాలు తరచూ ఉపాధ్యాయులతో చర్చించడం, తమ పిల్లలు అభ్యసనలో ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చించడం ప్రధానం. సమాజంలో విద్యారంగంలో అనుభవజ్ఞులైన పెద్దల, వివిధ గ్రామీణ వృత్తిరంగాల్లో నిష్ణాతులైన పెద్దలను పాఠశాలకు, పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా ఆహ్వానించి వారి అనుభవాలను, వారికున్న నైపుణ్యాల గురించి విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధించేలా కృషి చేయాలి. దీనితోపాటు పాఠశాల భద్రత, పిల్లల సంక్షేమం, రక్షణ అజమాయిషీ, పాఠశాల నాణ్యమైన విద్యనందించేలా చేయడం సమాజంపై ఉన్న ప్రధాన లక్ష్యం. ●

# అవినీతి, అభివృద్ధి కవల పిల్లలా?

**ఐ.పి.రావు**

బ్రిటిష్‌వారుపోయి, దేశంలోప్రజలు సంతోషంగా, సమాన అభివృద్ధి చెందుతారు అని ఆశించిన మన స్వాతంత్ర్య సమర యోధుల ఆశయం తొలి రెండు దశాబ్దాల కాలంలో ఆడియాశలు అయ్యాయి. తొలితరం పాలకులు కాలంలోనే అవినీతి పురుడుపోసుకుని, నేడు బుసలు కొడుతూ భారతదేశ భవిష్యత్తును బెంబేలెత్తిస్తుంది. దేశ సంపద సమానంగా దేశ పౌరులకు అందాలని, సమసమాజ స్థాపన జరగాలని,సామ్యవాద దేశంగా భారత్ ఆవిర్భవించాలని మనరాజ్యాంగ నిర్మాతలు కలలుకంటే, నేడు కేవలం ఒక శాతంవ్యక్తుల చేతుల్లో దాదాపు సగం సంపద కేంద్రీకృతమై ఉండుట దేనికి సంకేతమో నేటిపౌరులు,పాలకులు ఆలోచన చేయాలి. ముఖ్యంగా రాజకీయ వ్యవస్థలో అవినీతి తారాస్థాయికి చేరింది. ప్రజాస్వామ్యానికి వెన్నుముక ఎన్నికలు. పారదర్శకంగా ఎన్నికలు జరిగి, స్వచ్ఛమైన సేవాదృక్పథం కల వారు నాయకులుగా ఎన్నికై, ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందివ్వాలి. అదిపోయి స్వార్థం, లాభం కోసం నేడు రాజకీయాలు వ్యాపారమయం అయిపోయాయి. చివరికి సంపాదనే ధ్యేయంగా రాజకీయాలు మారుతున్నాయి. లాలూప్రసాద్ యాదవ్, జయలలిత, శశికళ, చౌతాల ఇలాఅనేక మంది రాజకీయ నాయకులు పీకల్లోతు అవినీతి కేసుల్లో ఇర్కున్నవారే. నేటి పార్లమెంటు, వివిధ శాసనసభ,మండలి సభ్యులు, మంత్రులు అనేకులు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారు.దీనిలో భాగంగా అన్ని సంస్థలు శాఖలు రాజ్యాంగ స్వతంత్ర ప్రతిపత్తినికోల్పోయి, రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారుతూ, అనేక అక్రమాలకు, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి. సమస్త వ్యవస్థలను అధికార పార్టీలు, నేతలు తమకు అనుకూలంగా మార్చుకొనుట గమనార్హం. శాసన, కార్యనిర్వాహణశాఖలు అవినీతిలో గత దశాబ్దాలుగా అవినీతిలో మునిగిపోయాయి. ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వాలు, పేద, మధ్యతరగతి వారికి సంక్షేమ పథకాలు అమలు చేసే క్రమంలో, ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడుతున్నారు. ఇక వివిధ రంగాల అభివృద్ధి చేసే క్రమంలో రోడ్లు, రవాణా, పోర్టులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వంటి సందర్భంలో రాజకీయ నాయకులు విపరీతమైన అవినీతి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఆర్థిక అవినీతి అనకొండలుగా మారుతూ అభివృద్ధి మాటున అవినీతికి పాల్పడుతున్నారు.వీరికి కొంతమంది అధికారులు కూడా కొమ్ముకాస్తున్న వైనం మనలను విస్తుపోయేటట్లుచేస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో భారత్‌లో నూటికి దాదాపు సగం మంది పేద మధ్యతరగతి ప్రజల బతుకుల పరిస్థితి ఏమిటిఅనేది బిలియన్ల డాలర్ల ప్రశ్న. ఒకవిధంగా చెప్పాలంటే భారత ప్రజల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ ఆశయాలు, ప్రభుత్వాలు విధి విధానాలను పరిరక్షించే బాధ్యత దాదాపు న్యాయస్థానాలే పరి శీలించేస్థాయి కొనసాగుతుంది.అనగా ప్రజల సమస్యలను తీర్చ వలసిన కోర్టులు, ఇటీవల ప్రభుత్వాలు, పనితీరును సమీక్షించే పనిలో ఉన్నాయి. అనగా ప్రభుత్వాధినేతలు తమకు ఇష్టమైన రీతిలోపరిపాలన చేయడం, నియంతలుగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం జరుగుతుంది. ఈ విధంగా రాజకీయ, వివిధ వ్యవస్థలు అవినీతి నిలయాలుగా మారి, ప్రజలను, ప్రకృతిని పట్టిపీడిస్తున్నారు. ఇదే అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన వారికి చైనా, దక్షిణ కొరియా, హంగేరి వంటి దేశాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు.2010లో బ్రిటన్‌వచ్చిన అవినీతి చట్టం చక్కని ఫలితాలు ఇస్తుంది.మనదేశంలో అనేక చట్టాలు, నిఘా సంస్థలు ఉన్నా, చట్టాల్లోని కొన్ని సదుపాయాలను ఆసరాగా తీసుకుని అవినీతిపరులు కాలర్ ఎగరేసుకుంటూ బహిరంగంగా తిరుగు తున్నారు. ఇటీవల కాలంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే వారు, బెయిల్‌పై బయటకు వస్తుంటే ఊరేగింపుగా ఆహ్వానం పలకడం పట్ల సర్వత్రా ఆశ్చర్యంగా ఉంది. అసలు ఈ సమాజం ఎటుపోతుందో అనే ప్రశ్న ప్రజాస్వామ్యవాదులకు అంతుబట్టడం లేదు. ముఖ్యంగా ఈ అవినీతి జాడ్యం పారద్రోలాలంటే ప్రజల్లో విద్య, చైతన్యస్థాయిలు పెరగాలి. చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి. కఠినంగా శిక్షలు వేయాలి. ప్రజలు వాస్తవాలు గ్రహించాలి. వ్యక్తిపూజకు స్వస్తిపలకాలి. అప్పుడు మాత్రమే ఈ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించగలం. పారదర్శకంగా పాలన అందించాలి. జవాబు దారీతనం పెరగాలి. కార్యనిర్వహక శాఖలు రాజ్యాంగబద్ధంగా పనిచేయాలి. ఎలక్షన్ కమిషన్ అంటే శేషన్ అనే పదం ఎలాగుర్తుందో ఆ మాదిరిగా అన్నివ్యవస్థలు పని చేయాలి. శాసన,కార్యనిర్వహక,న్యాయ,మీడియా వంటి శాఖలు రాజ్యాంగ బద్ధంగా,మంచి ఆశయాలతో పనిచేసినప్పుడే మనదేశం లో ప్రజల బతుకులు మారి, ఆదర్శ భారతావని మనముందు సాక్షాత్కరిస్తుంది. ఆ రోజు కోసం అందరూ కలిసి పనిచేయడమే మన భుజస్కంధాల మీద ఉన్న ప్రస్తుత కర్తవ్యం. ●

# ఖనిజ నిక్షేపాలు వరమా? శాపమా!

**ఫిరోజ్‌ఖాన్**

బ్యాటరీల తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్ ఇటీవల కనుగొన్నట్లు కేంద్ర గనులశాఖ ప్రకటించింది. 59 లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండోస్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఎపి, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో ఐదు బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయాప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది. లిథిమయ్ అయినా, ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికితీయాలంటే ప్రకృతి పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది.పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికితీయడానికి ప్రయత్నిస్తే జోషిమఠ్ లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించే వారూఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బనఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభ, నష్టాలను బేరీజువేసుకొని,అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలివియా వంటిదేశాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర గనులశాఖ అంచనా వేసినట్లు జమ్మూకాశ్మీర్‌లో 59లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభావంతో వాటిని వెలికితీసినా అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏమేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురునిల్వలను కొనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్‌పాట్ కొట్టినట్లే భారతదేశం పరిస్థితి ఉండబోతున్నదనే వాదన ఉన్నది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్దఎత్తున సహజ నిక్షేపాలను కొనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్నిచూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సృష్టించుకొని అభివృద్ధి దిశలో పయనించగా సరైన ప్రణాళికలు లేకుండా మరి కొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేకరంగాల్లో వెనుకబాటుకు గురయ్యాయి.



గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే, ఆస్ట్రేలియా, బోత్సువాన, రువాండ లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కొనుగొన్నారు. వీటివల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో అనేక వ్యతిరేక ఉదాహరణలు సైతం కనిపిస్తాయి.సహజ ఖనిజ నిక్షేపాలే కొన్నిదేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్నది వాస్తవం 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణంగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా, అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్దఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఒక దశాబ్దం తర్వాత అంటే 1970-77మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకుముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతమవడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో 1922లో వెనిజులాలో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు.ఈ రెండు దేశాల్లోనూ ఇతర రంగాలు అభివృద్ధి చెంది ఉండకపోవడం, అక్షరాస్యత అంతంత మాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు,మానవ వనరులన్నీ ఆయిల్ రంగంవైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థికవ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి. గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తిస్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది.ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో డచ్ డిసీజ్ లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాయి. విద్య, మౌలిక సదుపాయల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి డచ్‌డిసీజ్ లాంటి పరిస్థితులు రాకుండా తప్పించుకోగలిగాయి. అంతేకాకుండా సౌది, దుబాయి, యూఏఈ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్‌లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా పూర్తిస్థాయిలో వాటిపై ఆధారపడకపోవడమే మంచిది.ఆ నిక్షేపాల వద్ద ఒకరిద్దరు వ్యాపారులు మాత్రమే లాభపడేలా కాకుండా సరైన ప్రణాళికలు రూపొందించి ప్రజలందరికీ లాభం జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి, లాభాలను విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో ఖర్చు చేయాలి. అంతేకాకుండా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను వైవిధ్యపర్చాలి. అవినీతికి ఆస్కారమివ్వొద్దు. అప్పుడే అన్ని పరిస్థితులను ఎదుర్కొనేలా దేశ ఆర్థిక వ్యవస్థను తయారు చేయవచ్చు. లేకుంటే ఆ సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలే దేశానికి శాపంగా మారుతాయి. ●

# పురుషునితో సమానంగా మహిళలు ఎదగటం గర్వకారణం

: మేయర్ రాయన భాగ్యలక్ష్మి

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 8, ప్రభాతవార్త** పురుషునితో సమానంగా మహిళలు ఎదగటం గర్వకారణమని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ నగరపాలక సంస్థ అధ్వర్యంలో పింక్ ర్యాలీని ఇందిరాగాంధీ ముని్సిపల్ స్టేడియం నుండి రాఘవయ్య పార్క్ వరకు సైక్లింగ్, వాక్ కార్యక్రమాన్ని మేయర్ రాయన



ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

భాగ్యలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లతో కలిసి పావురాలను ఎగురవేసి, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 111వ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో రాజకీయంగా, ఉద్యోగులుగా మహిళలు రాణించి ఉన్నతంగా ఎదుగుతున్నారన్నారు. మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం, మహిళలను ప్రోత్సహిస్తూ 50 శాతం రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయడం, మహిళలకు అనేక ఉన్నత పదవులనివ్వడం, ఎల్‌కెజి నుండి పిజి వరకు ఆడపిల్లల చదువు నిమిత్తం అన్ని రకాల సహాయ సహకారాలందించడం, విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజ్ రిఎంబర్స్‌మెంట్ వంటి పథకాలను ప్రభుత్వం అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, శర్వాణీ మూర్తి, అదనపు కమీషనర్ (జనరల్) యం. శ్యామల, అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి, డిప్యూటీ సిటీ ప్లానర్(ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, విఎఎస్ డాక్టర్ రవిచంద్, డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ టి. శ్రీనివాస్ ఇతర అధికారులు, స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు పెట్రోల్ బంక్‌లో ప్రత్యేకంగా వాష్ రూంల ఏర్పాటు

: ఎన్టీఆర్ జిల్లా సేల్స్ ఆఫీసర్ వరప్రసాద్

**విజయవాడ(గవర్నర్‌పేట), మార్చి 8, ప్రభాతవార్త** మహిళలకు ఐఓసిఎల్‌కు చెందిన పెట్రోల్ బంకుల్లో ప్రత్యేకంగా వాష్ రూంలను ఏర్పాటు చేసామని ఐఓసిఎల్ ఎన్టీఆర్ జిల్లా సేల్స్ ఆఫీసర్ కె. వరప్రసాద్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వకు గవర్నర్‌పేట, బందరు రోడ్డు, పైలెట్ సర్వీస్ స్టేషన్, ఐఓసిఎల్ పెట్రోల్ బంక్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ



వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంకులో పనిచేస్తున్న మహిళలు, మహిళా వినియోగదారులను అభినందిస్తూ, వారికి మిఠాయిలు, పుష్పాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంక్ యజమాని ఎంవివి సత్యన్నారాయణ మాట్లాడుతూ మహిళలకు ప్రముఖంగా ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. నందకిషోర్, మేనేజర్ వెంకటప్పయ్యలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## మహిళలతోనే మానవ మనుగడ

--మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త :**
భారతీయ సంస్కృతిలో మహోన్నత స్థానం గల మహిళలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. ఆత్మస్థైర్యం పెంపొందించే రీతిలో పరిపాలన చేస్తున్నారని తెలిపారు. అందుకే మహిళా సాధికారత విషయంలో మన రాష్ట్రం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. స్థానిక లక్ష్మీపురంలోని మధర్ థెరిస్సా విగ్రహానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. లేళ్ళ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ మహిళలు అవనిలో



సగం... అవకాశాల్లో సగం అంది కేవలం ఒఓ నినాదంలా కాక ఆచరణలో చేసిచూపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కి మాత్రమే దక్కుతుందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా వారికి భద్రత పరంగా కూడా ఒక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని కొనియాడారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూనే మహిళా పక్షపాతి వైఎస్ జగన్‌కు అన్ని విధాలా అండగా నిలవాలని ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మహిళా లోకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, పార్టీ నేతలు బందా రవీంద్రనాథ్, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) కాకి శ్రీనివాసరావు, బైరెడ్డి రవీంద్రారెడ్డి, రాఘవ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**గుంటూరు కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త :** మహిళల భద్రత సంక్షేమం తోపాటు ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వైసీపి రాష్ట్ర కార్యదర్శి, 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి) అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని శ్రీసీతారామాంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో



పరశురామ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కప్పగంతు ఆదిలక్ష్మీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతిపేద వాడికి సొంతింటి కల నెరవేర్చాలని ఉద్దేశ్యంతో మహిళల పేరిట ఇళ్ళ పట్టాలను అందజేసి నేనున్నా అనే భరోసాను ఈఎం జగన్ కల్పిస్తున్నారన్నారు. ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవుళ్ళు ఉంటారన్నారు. ప్రతి ఒక్కరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ చంద్రకళ, జయ, అన్నపూర్ణ, లక్ష్మీ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు దైవప్రేమ స్వరూపులు

**గుంటూరు కల్చరల్, మార్చి 8, ప్రభాతవార్త :** ప్రభువైన ఏసుక్రీస్తు దృష్టిలో సృష్టికి ప్రతిసృష్టి ఇచ్చే దైవస్వరూపులు మహిళలు మాత్రమేనని క్రాస్ మినిస్ట్రీస్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పాస్టర్ జేమ్స్ భాస్కర్ పేర్కొన్నారు. క్రాస్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేట మహిళా మండి ఓల్డ్‌ఏజ్‌హోమ్ నందు వృద్ధులకు నూతన వస్త్రాలతో పాటు ఆశ్రమానికి కావాల్సిన వంటపాత్రలు, టేబుల్స్, కంచాలు, కుర్చీలు, మిక్సీలు అందించడంతో పాటు వృద్ధులకు స్వయంగా భోజనం, బిస్కెట్లు, పండ్లు అందజేశారు. మహిమ మహిళా స్వయం సహాయక సంఘం సేవకురాలు ప్రేమకుమారి 100సంవత్సరాలు నిండిన వృద్ధురాలు అన్నపూర్ణమ్మ, ఆశ్రమం సూపరింటెండెంట్ సరోజమ్మ, రిసోర్స్ పర్సన్ నాగమ్మ, వాలంటీర్ రాణిలను నూతన వస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో బాబురావు, డేవిడ్ రాజేంద్రప్రసాద్, శిల్పకుమారి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

## జర్నలిజం విభాగాధిపతి అనితకు ప్రెస్ అకాడమీ సన్మానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 8, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న విశిష్ట మహిళా పాత్రికేయులకు ఘనంగా సన్మానం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులు గత 3దశాబ్దాలుగా పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలు అందిస్తు ప్రస్తుతం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి. అనితను సన్మానించారు. అన్నిరంగాల్లో కంటే పాత్రికేయ రంగం బహు కష్టమైందని అయినప్పటికీ పురుషులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్న మహిళా పాత్రికేయుల సేవలు అనిర్వచనీయమని అభినందించారు.




# ప్రజా సంక్షేమమే వైకాపా ధ్యేయం

**బాపట్ల, మార్చి08, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ పాలన సాగిస్తున్నారని శాసన సభ్యులు, మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు. పట్టంలోని 25వ వార్డులో నరాలశెట్టి వారిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజి

**-పార్టీలకతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు**
**-2024లో రాష్ట్రంలో వైసిపిదే అధికారం**
**-ప్రజాదీవెనలు మెండుగా ఉన్న నాయకుడు జగన్**

డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతికి వార్డు ప్రజలు పూలు, తప్పెట్లతో అత్యంత ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ రాజకీయాలకు, పార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అనేక ప్రజా రంజకమైన పదకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారన్నారు. గత పాలనలో రాష్ట్ర ప్రజలు పదకాలకోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులకు గురైయ్యేవారన్నారు. తన పాదయాత్రలో తాను స్వయంగా చూసిన ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి సచివాలయ వ్యవస్థలను తీసుకువచ్చి నేరుగా



గడప గడపు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు వివరిస్తున్న శాసన సభ్యులు కోనా రఘుపతి

లబ్ధిదారుని ఇంటికే సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. అంతేకాకుండా నవర్నాలు అనే పథకాన్ని అమలు చేసి ప్రజల మన్నలను పొందారాన్నరు. ఈ పథకంలో ప్రతి కుట్టుంబంలో లబ్ధి జరిగిందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర చరిత్రలో లేని విధంగా నివేశన స్థలాలు లేని నిరుపేదలకు నివేశన స్థలాలు అందించటంతో పాటు పక్కా గృహాలను నిర్మించి సోంతింటి కలను నేరవేర్చిన ఘనత కూడా జగన్‌కే దక్కుతుందన్నారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తిరిగి మరళా వైఎస్ జగన్ సిఎం అవుతారన్నారు. అత్యంత మెండుగా ప్రజా దీవెన కల్గిన నాయకుడు జగన్‌అని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందన్నారు. నేరుగా ప్రతి ఇంటికి వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను త్వరిత గతిన పరిష్కరించడానికి వీలు కల్గుతుందన్నారు. నితయం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తన అదినాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిలుపునిచ్చారన్నారు. గత మూడున్నర సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ప్రభుత్వ పథకాల అములులో ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సామాన్యుడు కూడా ప్రభుత్వం మాది అనే విధంగా ప్రజల్లో నమ్మకం కల్గించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, ఇమ్మడిశెట్టి అంకమ్మ, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు,, చేజర్ల నారాయణరెడ్డి, ఆర్మీ రవి, పెరికల జోసఫ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## శ్రీనివాసరావుపేటలో ఘనంగా లక్ష్మీతిరుపతమ్మ తల్లి ఊరేగింపు

--అమ్మవారి పల్లకి మోసిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త :**
ప్రజలందరిపై లక్ష్మీ తిరుపతమ్మ తల్లి చల్లని దీవెనలు కురిపించాలని శాసనమండలి సభ్యులు, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వేడుకున్నారు. శ్రీనివాసరావుపేటలో వేంచేసి యున్న లక్ష్మీతిరుపతమ్మ తల్లి 28వ వార్షిక మహోత్సవాలు బుధవారం రాత్రి కనుల పండువగా జరిగాయి. ఈ



వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ గేదెల నాగ రంగమణి రమేష్‌తో కలసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు ప్రజలతోపాటు ప్రజోపయోగంగా పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కి ఆశీస్సులు అందించాలని అప్పిరెడ్డి ప్రార్థించారు. అనంతరం దేదీప్యమానమైన దీపకాంతుల నడుమ, కనకతప్పెట్లతో అమ్మవారి ఊరేగింపు జరిగింది. పెద్ద సంఖ్యలో హాజరైన స్థానిక మహిళా భక్తుల మంగళహారతులతో వెంటరాగా స్వయంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి అమ్మవారి పల్లకీ మోసి ఆమె కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ ప్రతినిధులు, స్థానిక పెద్దలు ఆళ్ళ శ్రీను, ఆళ్ళ హరి, నాగమ్మ శ్రీను, అబ్బిశెట్టి రంగా, ఓల్డ్ రామకృష్ణ, పగడాల రామకృష్ణ, జె. రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మధురానగర్ రైల్వే గేటు స్టేషన్ మలుపులో ఆటోలను నిలపకుండా చర్యలు తీసుకోండి

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 8, ప్రభాతవార్త**
మధురానగర్ స్టేషన్‌కు, రైల్వే గేటుకు ఉన్న మలుపులో ఆటోలు నిలిపి ఉంచడం వలన ట్రాఫిక్ అంతరాయం కల్గుతోందని వాటిని అక్కడ నిలపకుండా చర్యలు తీసుకోవాలని, దానికి గాను పోలీసు శాఖ వారిని సంప్రదించాల్సిందిగా మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయన మధురానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి స్థితిగతులను పరిశీలించారు. బిఆర్టీఎస్ రోడ్డు నుండి మధురానగర్ రైల్వే గేటు వైపు నిర్మాణంలో ఉన్న ఆర్‌యుబికి ఇరువైపులా ఏర్పాటు చేసిన బిటి సర్వేస్ సర్వీస్ రోడ్‌ను పరిశీలించారు. రైల్వే గేటు నుండి వచ్చే వాహనాలు మరింత సులువుగా ప్రయాణించడానికి వీలుగా రైల్వే గేటు వద్ద ఉన్న రైల్వే కేబిన్‌లను పక్కకు జరపడానికి రైల్వే శాఖ వారిని సంప్రదించాలని అధికారులను ఆయన ఆదేశించారు. మధురానగర్ రైల్వే స్టేషన్ నుండి బిఆర్‌టిఎస్ రోడ్డుకు వెళ్ళే మార్గంలో తూర్పు వైపు ఉన్న సర్వీస్ రోడ్డును వియంసి వారు ఆర్‌యుబిలో భాగంగా నిర్మించిన వయాడక్ట్‌కు అనుసంధానం చేయడానికి వీలుగా అక్కడ అసంపూర్తిగా వదిలివేసిన ఆర్‌సిసి రిటైనింగ్ వాలు, క్రాష్ బారియర్ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయడానికి కాంట్రాక్టు సంస్థకు తెలియచేయమని అధికారులను ఆదేశించారు. అనంతరం సాంబమూర్తి రోడ్డులో నిర్మాణంలో ఉన్న రజక కమ్యూనిటీ హాలు నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వి. శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేష్, సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో మహారాణులుగా మహిళలు

: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, మార్చి8, ప్రభాతవార్త:** జగనన్న పాలనలో మహారాణులుగా మహిళలు ఉన్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినిఅన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న పాలనలో మహిళా సాధికారత, స్వావలంభన, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, నామినేటేడ్ పదవులలో మహిళలకు



అగ్ర తాంబూలం ఇస్తూనే ఆర్థిక స్వావలంబన కోసం అనేక సంక్షేమ పథకాలు జగనన్న అమ్మఒడి, వైఎస్ఆర్ అసరా, చేయూత, అక్క చెల్లెమ్మల పేరిట ఇళ్ల స్థలాలు, వైఎస్ఆర్ కాపునేస్తం, వైఎస్ఆర్ ఈబిసి నేస్తం, దివా వ్యవస్థ, స్వేచ్ఛా కార్యక్రమం తదితర పథకాలు కొనసాగిస్తున్నారని తెలిపారు.

## వైభవంగా శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

**గుంటూరు కల్చరల్, మార్చి 08, ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత లక్ష్మీ నారాయణస్వామి దేవస్థానంలో (అష్టావింశతి) వార్షిక బ్రహోత్సవాలు ఆదివారం నుండి గురువారం వరకు నిర్వహిస్తున్న క్రమంలో బుధవారం ఉదయం ఆలయ ప్రధానాచార్యులు మర్రిపాటి ప్రసాద్ బృందం ఆధ్వర్యలో శ్రీచక్రాభిషేకాలు, నిత్యపూజలు అనంతరం భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం కనులపండువగా జరిగింది. తొలుత కళ్యాణంలో గణపతి పూజ, పుణ్యాహావచనం, కలశస్థపన, రక్షాధారణ, నవగ్రహారాధన, ప్రవర, సుముహూర్తం, మాంగల్య పూజ వంటి అనేక కార్యక్రమాలను విశేషంగా పాల్గొన్న దంపతులచే



ఆచార్యులు మంత్రార్థాలను వివరిస్తూ కనుల పండువగా కళ్యాణాన్ని నిర్వహించారు. శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణమూర్తులకు వివిధ రకాల పుష్పాలు, సుగంధ ద్రవ్యాలతో పుష్పాభిషేకం నిర్వహించారు. మహాహారతి, మంత్రపుష్పం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది. కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు, పేదలకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మర్రిపాటి మాట్లాడుతూ ప్రతిరోజూ కళ్యాణఅమ్మవార్లకు కుంకుమపూజ సువాసినులచే నిర్వహిస్తున్నామన్నారు. అష్టలక్ష్మీ అమ్మవార్లకు 1200బంగారు పుష్పాలతో విశేషపూజ జరిగిందన్నారు. కళ్యాణాల్లో భాగంగా గురువారం ఉదయం 8గంటలకే లక్ష్మీనారాయణుల కళ్యాణం, నారాయణ హోమం మహాపూర్ణాహుతి, విశేష అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ప్రతిరోజూ రాత్రి 8గంటలకు ప్రత్యేకంగా విశేష నక్షత్రహారతి ఉంటుందని, భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి, స్వామివార్ల కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామన్నారు.

# మిర్చి రైతుల కళ్లల్లో వెల్లివిరిసిన ఆనందం

**కారంపూడి, మార్చి 8 ప్రభాతవార్త:** మిర్చి పంట సాగుకు పెట్టింది పేరు పల్నాడు.. ఈ ప్రాంతంలో ఎక్కువగా రైతులు మిర్చి పంటను సాగు చేస్తుంటారు. పంటలో లాభం వచ్చినా, నష్టం జరిగినా మిర్చి పంటకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటారు. దేశంలోనే పల్నాడు మిర్చికి విశిష్టత ఉంది. వర్షాభావ పరిస్థితులు సానుకూలంగా ఉండడం, సాగర్ కుడి కాలువ నీరు పుష్కలంగా ప్రవహించడంతో రైతులు మిర్చి పంటకు శ్రీకారం చుట్టారు. మండలంలో సుమారు 4800 ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేసిన రైతులు ఎకరాకు రూ. 25 వేల నుంచి రూ. 30 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. పెట్టిన పెట్టుబడులకు ఈ యేడాది అనుకున్న దానికంటే ఎక్కువ దిగుబడి వచ్చిందని రైతులు తెలుపుతున్నారు. బొబ్బర తెగులు, యర్ర తామర వంటివి మిర్చి పంటపై ప్రభావం చూపలేదని వ్యవసాయ శాఖాధికారులు తెలుపుతున్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తూ పంటలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎకరాకు సుమారు 15 నుంచి 30 క్వింటాళ్ల మిర్చి దిగుబడి వస్తూ క్వింటా మిర్చి ధర రూ. 20 వేలు పలకడంతో మిర్చి పంట సాగు చేసిన రైతుల కళ్లల్లో ఆనందం వెల్లువెత్తుతోంది.



కల్లాల్లో ఉన్న మిర్చిని ఆరబోస్తున్న రైతులు

ప్రతి రోజూ మండలంలోని పేటసన్నిగండ్ల, నరమాలపాడు, పెదకొదమగుండ్ల, చినగార్లపాడు, కాచవరం, గాదెవారిపల్లె, భట్టువారిపల్లె గ్రామాల నుంచి మిర్చి వాహనాల్లో భారీగా రైతులు యార్డులకు తరలిస్తున్నారు.

మిర్చి కోతలకు వ్యవసాయ కూలీలు బిజీ బిజీమిర్చి కోతలు ముమ్మరంగా ఉండడంతో వ్యవసాయ కూలీలు పొలం పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. సూర్యభగవానుని తాకిడికి వ్యవసాయ కూలీలు ఉదయం 6 గంటలకే పొలానికి చేరుకొని మధ్యాహ్నానికి ఇంటికి వస్తున్నారు. మిర్చి పంటకు మంచి ధర ఉన్నప్పటికీ వ్యవసాయ కూలీల రేట్లు మాత్రం పెరగడం లేదని కూలీలు తెలుపుతున్నారు.

ఏవో బత్తుల యలమందారెడ్డి

రైతులకు అవగాహన కల్పిస్తూ పంటలపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన సలహాలు, సూచనలు ఇస్తున్నామని మండల వ్యవసాయ శాఖాధికారి బత్తుల యలమందారెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. సాగర్ జలాశయంలో పుష్కలంగా నీరు



ఉండడంతో కుడి కాలువ ఆయకట్టు పరిధిలోని రైతులు వరి పంటను రెండుసార్లు సాగు చేశారని, పత్తి, కంది, మిర్చి మొక్కజొన్న, వరిగలు పంటలు సాగు చేశారన్నారు. రైతులు పండించిన పంటలకు ఈ యేడాది గిట్టుబాటు ధర కూడా ఉందన్నారు.

## మహిళాభ్యున్నతికి మరింత చేయూత

**గుంటూరు విద్య, మార్చి 8,ప్రభాతవార్త :** ప్రపంచవ్యాప్తంగా వేల సంవత్సరాలుగా శ్రామిక మహిళల మానవ హక్కుల కోసం రాజకీయ,ఆర్థిక,సామాజిక సాంస్కృతిక సమానత్వాల కోసం నిరంతరం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షలు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. బుధవారం భీమ్ భారత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి భీమ్ భారత్ మహిళా నాయకులు రావినూతల కమలకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ



పారి శ్రామిక విప్లవం వలన అమెరికా యూరప్ దేశాల్లో గంటల పనిదినాల కోసం కనీస వేతనాల కోసం మహిళా కార్మికులు ప్రాణత్యాగాలు చేసి పోరాటాల స్ఫూర్తిని చైతన్యలను అందించారని పేర్కొన్నారు. 1857మారి ్చ 8న న్యూయార్ ్కలో మహిళా కార్మికులు చిందించిన రక్తపు దినాన్ని అంతర్జాతీయ శ్రామిక మహిళా దినంగా ప్రకటించ బడిందని పేర్కొన్నారు. స్త్రీలు విద్యావంతులైన సామాజికంగాను,రాజకీయంగాను ముందుకు రావాలని సూచించారు. వారి తోడ్పాటుతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. ఒకదేశం అభివృద్ధిని సాధించాలంటే పురుషునితో పాటు స్త్రీకి కూడా స్వేచ్ఛ సమానత్వాలు ఉండాలని బుద్ధుడు స్త్రీ పురుష సమానత్వం గురించి బోధించాడు మనువు స్త్రీ స్వాతంత్ర్యానికి అర్హులు కారని శాసించాడని పాగళ్ళ తెలిపారు. కార్యక్రమంలో ముందుగా సావిత్రిభాయి ఫూలే,రామాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. కార్యక్రమంలో భీమ్ భారత్ ఎస్సీ,ఎస్టీ యూనియన్ నాయకులు అంకం శ్యామ్,భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు దొడ్డ రాజేంద్రప్రసాద్,బోరుగడ్డ వేల్స రాజు,భీమ్ భారత్ జిల్లా నాయకులు,ఎస్.కె. బాజి,ఎర్రగుంట్ల తదితరులు పాల్గొన్నారు.

## మధురకవి నూతక్కి అబ్రహం శతజయంతి కార్యక్రమం

**గుంటూరు కల్చరల్, మార్చి 8,ప్రభాతవార్త :** నగరంలోని దళిత ఎంప్లాయిస్ ఏపి రాష్ట్ర కార్యాలయంలో మధురకవి నూతక్కి అబ్రహం శతజయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి మేడ్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ అధ్యక్షత వహించారు. తొలుత అబ్రహాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మధురకవి అబ్రహాం కుమార్డు సాహితీరత్న నూతక్కి పూర్ణాచారి మాట్లాడుతూ మా నాన్నా మత్కుణం,జలరుహాక్షీ,పరిపూర్ణుడు,బాలమిత్ర వంటి పద్య కావ్యాలు గబ్బిలంతో జాషువా,విశ్వనరుడు జాషువా,మహాకవి నాస్తికుడా? జాషువా సాహిత్య కల్పతరువు గద్దకావ్యాలను,పాపక్షమ,దశకంఠుడు, ఇంకా తెల్లారలేదు మా ఊరికి త్రాగుదొడ్డు వంటి నాటికలను మరియు వ్యవస్థ అనే పరిశోధన గ్రంధాన్ని రాసి కేంద్ర దళిత సాహిత్య అకాడమీ ద్వారా నాటి పార్లమెంట్ స్పీకర్ పి.ఏ.సంగ్మా చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మేడ్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ ఎంతో ప్రతిభావంతుడైన రచయిత అయినప్పటికీ కూడా కేవలం ఆయన పేదరికం,దళితుడు అనేటువంటి ఒకే ఒక్క కారణం చేత మరి ఆయనకు రావలినటువంటి గౌరవ మర్యాద గుర్తింపు ఆదరణ రాలేదన్నారు. కార్యక్రమంలో పేరుపోగు రాకేష్,నర్రా వెంకట కోటయ్య,కుక్కమూడి కిషోర్,ఆదిపెద్ది ఏసు, డాక్టర్ చిలకా వెంకటేశ్వరరావు,పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల శేషగిరిరావు కుటుంబానికి ఎమ్మెల్యే శ్రీదేవి, ఎమ్మెల్సీ డొక్కా పరామర్శ

**తుళ్లూరు, నవంబర్27, ప్రభాతవార్త:** వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేషగిరిరావు సతీమణి కొప్పుల బుజ్జి ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్‌లు ఆదివారం దొండపాడులోని వారి నివాసానికి వెళ్లి కొప్పుల బుజ్జి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొప్పుల శేషగిరిరావు, ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి.. అంతిమ యాత్రలో ఎమ్మెల్యే శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అభివృద్ధికి వారి కుటుంబం కృషి చేసిందన్నారు. వారి కుటుంబానికి వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందన్నారు.

## పురుషులకు ధీటుగా అన్నీ రంగాల్లో రాణిస్తున్న మహిళలు

**గుంటూరు, మార్చి 8,ప్రభాతవార్త :** పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తు సత్తా చాటుతున్నారని రమేష్ హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు గుంటూరు రమేష్ ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మమతా మాట్లాడుతూ నేటి



యాంత్రిక జీవనంలో మహిళలు ఉన్నత చదువులు అభ్యసించి వివిధ వృత్తుల్లో ఉన్నత ఉద్యోగాల్లో వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలకు సంబంధించి చికిత్సలో ప్రత్యేక రాయితీ సదుపాయాలు తమ ఆస్పత్రిలో కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న ఏడుగురు మహిళలు న్యాయనిపుణురాలు అనురాధ,రైఫిల్ క్రీడాకారిణి దీక్షిత,విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి,ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ వసుంధరలను ఆస్పత్రి యాజమాన్యం దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ అనిత,డాక్టర్ సుప్రద,డాక్టర్ స్వప్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా విప్లవం సృష్టించిన సీఎం

**గుంటూరు కలక్టరేట్, మార్చి 8,ప్రభాతవార్త :** విద్యారంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని ఎమ్మెల్సీ,వైసీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ ్ళ అపి ్పరెడ్డి తెలిపారు. పాఠశాల సా ్థయినుంచే ఇంగ్లీషు మీడియంలో విద్య,విద్యార్థులకు బైజూస్ యాప్‌తో కూడిన ట్యాబ్‌లను ఉచితంగా అందజేయడం తదితరల ద్వారా సరికొత్త విద్యావిప్లవం సృష్టించారని ఆయన ప్రకటించారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందరికీ అందిస్తూ విద్యార్థుల ఉన్నత భవితక బంగారు బాటలు



వేశారని కొనియాడారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కృష్ణా ్ణ,ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల జోనల్ విద్యార్థి విభాగం ఇన్‌చార్ ్జగా నియమితులైన బి.విఠల్ బుధవారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ లేళ్ళ అపి ్పరెడ్డి ని కలిశారు. తన నియామకానికి కృషిచేసిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. లేళ్ళ నాయకత్వంలో సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. విద్యార్థి విభాగాన్ని మరింత పటిష్ట పరిచేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విఠల్‌ను ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డితోపాటు విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య తదితరులు అభినందించారు.

## మహిళా పారిశ్రామిక వేత్తలకు మరిన్ని అవకాశాలు

**గుంటూరు విద్య, మార్చి 8,ప్రభాతవార్త :** మహిళా పారిశ్రామిక వేత్తలు తమ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్ ప్లేసులు,వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచేందుకు,భారతదేశం నుంచి ప్రపంచ బ్రాండ్లను సృష్టించేందుకు మహిళా పారిశ్రామికవేత్తల కోసం గ్లోబల్ ఇంక్యూబేటర్ ఉమెన్నోవేటర్‌తో అమెజాన్ అనుబంధాన్ని ప్రకటించిందని సంస్థ ప్రతినిధి తెలిపారు. రానున ్న 24నెలల్లో,అమెజాన్ తన ఈ-కామర్స్ ఎగుమతుల కార్యక్రమం గ్లోబల్ సెల్లింగ్‌లో ఉమెన్నోవేటర్‌తో అనుసంధానం చేసి,ఈ వ్యాపారవేత్తలను ఆన్‌బోర్డ ్ చేస్తుందని వెల్లడించారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మి జయంతి వేడుకలు

**బాపట్లరూరల్,మార్చి8,ప్రభాతవార్త :** బాపట్ల పట్టణంలోని చీల్‌రోడ్డు శ్రీ పాండురంగ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ లక్ష్మి జయంతి వేడుకల సందర్భంగా మహాలక్షి ్మ హోమం కేబేర కుంకుమార్చన, పుష్పయాగ మహోత్సవాన్ని మంగళ వారం సాయిత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమం లలితాత్రిపుర సుందరీ పీఠం నిర్వాహాకులు నెమలికంటి హానుమంత



రావు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పొంగళ్లు తయారు చేసి నివేదన జరిపారన్నారు. భక్తులచే స్వయంగా కేబేర కుంకుమార్చన నిర్వహణ అనంతరం మహాలక్ష్మి మంత్రయుక్తంగా హోమలు గులాభీ,తామర,సంపెంగ,లిల్లీ,అన్ని రకాల చేమంతులు,మల్లెఉ,మరువం,దమనం,తులసీ,కనకధారలతో భారీ ఎత్తున శోబాయమానంగా పుష్పయాంగం జరిపించాఉ. ఈ కార్దదయక్రమంలో అర్చకస్వాములు రొంపిచర ్ల కేశవాచార్యులు,పరాశరం రఘురామ్,పంగులూరి కౌండిన్యశర్మ,పూసలపాటి మారుతీకుమార్,,ఉప్పాల హారికృష్ణ,అలయ కమిటి సభ్యులు నీరజ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**పొన్నూరు,మార్చి 8 ప్రభాతవార్త:** మహిళలు సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను ఆకలింపు చేసుకోవటం ద్వారా అన్ని రంగాల్లో ముందుండాలని ఎన్‌ఫోర్స్ మెంట్ జిల్లా సూపరింటిండెంట్ ఎన్.అన్నపూర్ణ చెప్పారు. చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ మహిళా



దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నపూర్ణ జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ ఉన్నత స్థాయిలో ఉన్న ఆదర్శ మహిళలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో పురుషుల కన్నా ముందంజలో ఉండాలంటే కష్టపడి పనిచేయక తప్పదన్నారు. సమాజంలో పరిస్థితులను అవగాహాన చేసుకుని సామాజ అభివృద్ధికి కృషి చేసి ఆదర్శ మహిళగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. అనంతరం మహిళలకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసారు. ముఖ్య అతిధి ఎన్.అన్నపూర్ణ,పత్తిపాడు ఎస్‌హెచ్‌ఓ సిహెచ్ గేబాలను కళాశాల యాజమాన్యం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## కుటుంబం..దేశాభివృద్ధి మహిళలకే సాధ్యం

**గురుకుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంబీడీ శ్యామల**

**కొల్లిపర,మార్చి 8 ప్రభాతవార్త:** కుటుంబం..దేశాభివృద్ధి మహిళలకే సాధ్యమని గురుకుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంబీడీ శ్యామల అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తి భవనంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఎంపిడిఓ శ్రీనివాసులు అద్యక్షతన జరిగిన సమావేశంలో శ్యామల మాట్లాడుతూ మహిళలు మాత్రమే ఓ



తల్లిగా..చెల్లిగా..అక్కగా..భార్యగా పలు విధాలుగా సేవలందించగలరన్నారు. సమాజాభివృద్ధి కేవలం మహిళా సాధికారిత వలన మాత్రమే సాధ్యపడుతుందన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన డ్వాక్రా మహిళకు బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక,తహాశీల్దార్ నాంచారయ్య,డిఆర్‌డిఏ ఏపిఎం ప్రియదర్శిని,మండల సమాఖ్య అద్యక్షురాలు సుజాత,ఈఓపిఆర్‌డి సమతావాణి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,ఎంపీటీసీ సభ్యులు,సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రై సైకిళ్ళ పంపిణీ

**కొల్లివర,మార్చి 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జెముడు బాడు లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అందజేసిన ట్రై సైకిళ్ళను వికలాంగులైన సిద్దెల పరి శుద్దరావుకు,సిద్దెల జార్జికు మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు భీమవరపు చిన కోటిరెడ్డి,రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి



వంగా సాంబిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి అమృతరాజు పంపిణీ చేసారు. కార్యక్రమంలో నాయకులు కొల్లి కోటిరెడ్డి,కోటా మార్కండేయులు,సిద్దెల రత్నబాబు,చందు చిన నాంచారయ్య పాల్గొన్నారు.

## 10 న అవగాహన...లో మనమూ పాడుదాం రండి కార్యక్రమం

**గుంటూరు కల్చరల్, మార్చి 8,ప్రభాతవార్త :**

అవగాహన సంస్థ ప్రతినెలా ఔత్సాహిక గాయనీగాయకుల కోసం నిర్వహిస్తున్న మనమూ పాడుదాం రండి కార్యక్రమం మార్చి 10వ శుక్రవారం సాయంత్రం 6గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని సంస్థ కార్యాదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ప్రజాగాయకుడు రమణ తన అభ్యుదయ గీతాలతో ప్రారంభించి,మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల అభ్యున్నతికి,వికాసానికి సంబంధించిన పాటలను గాయకులు ఆలాపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలోఎవరైనా వచ్చి పాటలు,పద్యాలు ఆలాపించవచ్చని కొత్తవారిని ప్రొత్సహించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు.

## అవగాహన...లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**గుంటూరు కల్చరల్, మార్చి 8,ప్రభాతవార్త :**

అవగాహన సంస్థ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం గుంటూరు సిటీ,కొరిటపాడులోని వినాయకనగర్‌లో జరిగింది. కాటూరి మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.శ్రావణి ముఖ్యఅతిధిగా పాలొ ్గని మహిళలు ఎదుర్కొంటున్న ఆర్థిక,సామాజిక సమస్యలపై ప్రసంగించారు.

సభకు స్థానిక మహిళా శిక్షణా సంస్థ కోఆర్డినేటర్ బొడ్డపాటి పార్వతీ అధ్యక్షత వహించారు. సభలో డాక్టర్ పి.శ్రావణి మాట్లాడుతూ మహిళలను అభివృద్ధి పదంలోనికి తీసుకెళ్ళి అన్ని అవకాశాలు కల్పించి దేశ విధానపర నిర ్ణయాల్లో కూడా వారిని భాగస్వాములను చేయాలన్నారు. సభలో మహిళల ఆరోగ్యసమస్యలపై ప్రసంగించి అందరి అభిమానం పొందిన డాక్టర్ శ్రావణిని మహిళా విభాగం సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అర్బన్ క్లినిక్ మేనేజర్ భార్గవచౌదరి,అవగాహన మహిళా విభాగం సభ్యులు రాళ్ళ జయ,బి.పార్వతి,శ్రీదేవి,తదితరులు ప్రసంగించారు. ప్రతిమూడు నెలలకు ఒకసారి ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహిస్తానని డాక్టర్ శ్రావణి హామీ ఇచ్చారు.



## మహిళా సాధికారత సాధించేందుకు ప్రభుత్వం కృషిచేయాలి

**రేపల్లె,మార్చి8,ప్రభాతవార్త:** మహిళా సాధికారత సాధించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయాల్సిన ఆవశ్యకత ఏంతైనా ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టమంగ సుబ్బారావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు



కొని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, టిడిపి కార్యాలయం,సిపిఎం కార్యాల యం, సిడిపిఓ కార్యాలయాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న మహిళను గుర్తించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో వైఎస్ఆర్‌సిపి మహిళా కౌన్సిలర్లు జడల లక్షి ్మవాసు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో మహిళానాయకులు పాల్గొన్నారు.

## సుంకర పద్మశ్రీని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

**తాడేపల్లి, మార్చి 8,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత ్సవం సందర్భంగా బుధవారం రాహుల్‌గాంధీ వెంట 400కిమీ పాదయాత్ర చేసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీని మంగళగిరికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా



సత్కరించారు. మంగళగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్రా పున్నారావు,నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుర్రా సరోజిని,నాయకులు శివనాగేశ్వరరావు,సుధాకర్ తదితరులు పద్మశ్రీని సత్కరించిన వారిలోఉన్నారు.

## ఎస్ఆర్ఎంలో మహిళా వికాస వారోత్సవాలు ప్రారంభం

**మంగళగిరి, మార్చి 8,ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మంగళవారం మహిళా వికాస వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. 7నుండి 13వ తేది వరకు గ్రామీణ మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభించారు. మంగళగిరి ఎయిమ్స్, ఐజీకార్ సహకారంతో ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ వీటిని నిర్వహిస్తుంది. విజయవాడ అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ పల్లా వెంకటరత్నం,ఐజీకార్ రామ్స్ హెడ్ డాక్టర్ మేనక



ముఖ్యఅతిథులుగా విచ్చేసి ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగినసభలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ పి.వి.రత్నం మహిళల రక్షణ,యాంటీ ర్యాగింగ్,మహిళల హక్కుల గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అతిథులు వివి రత్నం,మేనకలను మహిళా దినోత్సవ నిర్వహణ కమిటీ ఘనంగా సత్కరించింది. శాలువా కప్పి,జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీరాజ్యం,కో-కన్వీనర్ డాక్టర్ కెఎ సునీత,డైరెక్టర్లు అనిల్ నిగమ్,అనూప్ సూర్యవంశీ,సిఎఫ్ఓ సుమ,ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## బిసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**మంగళగిరి, మార్చి 8,ప్రభాతవార్త :** మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం 10గంటలకు మంగళగిరి పట్టణంలోని గౌతమబుద్ధారోడ్డులోని రాయల్ బోంటిక్‌హాల్లో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్,జిల్లా మహిళా కో-ఆర్డినేటర్ కాగితాల స్వాతి ఆధ్వర్యంలో బిసి సంక్షేమ సంఘం, విజయ హెల్త్ కేర్ ట్రస్టు,వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంయుక్తాధ్వర్యంలో సమావేశం ని ర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు దిశ ఇన్‌చార్జీ డిఐజీ రాజకుమారి,మంగళగిరి పబ్లిక్



ప్రాసిక్యూటర్ లాయర్ ఎన్.నాగమణి,మంగళగిరి మాజీ ఎమ్మెల్యే బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కాండ్రు కమల,పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పారెపల్లి విజయలక్ష్మీ,బిసి సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత పలువురు మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు.

**--పేద విద్యార్థులకు చెక్కురూపంలో ఆర్థికసాయం అందించారు.**

మంగళగిరి వైద్యరంగంలో సేవలందిస్తున్న పొట్టి గిరిజని,బండ్ల గ్రీష్మ,పోతినేని వంశీ దంపతులను, చింతక్రింది సుస్మిత, క్రీడల్లో జాతీయస్థాయికి చేరిన పలు మహిళలను,మహిళా ఉపాధ్యాయురాళ్ళను,డబ్ల్యూహెచ్‌ఆర్‌సి జాతీయ చైర్మన్ రావూరి బాలరాజుని,ఆర్ఎంపి అసోసియేషన్ ఇన్‌చార్జీ హేమసుందరిని పలువురు ఆర్ఎంపి మహిళలను,విజయహెల ్త్‌కేర్ ట్రస్టు వాలంటీర్లను సన్మానించారు. రేవేంద్రపాడు జెడ్పి హైస్కూల్లో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులకు,టిడ్కో ఇళ్ళ వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. కార్యక్రమంలో బిసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు కుమ్మెర క్రాంతి కుమార్,స్నేహ ఫౌండేషన్ అధ్యక్షురాలు వల్లభనేని వాణి,నాన్ పొలిటికల్ జేఏసి అప్పికట్ల శ్రీహరి నాయుడు,తిరువీధుల కిరణ్‌లను ఘనంగా సన్మానించారు.

## మహిళా సాధికారతతోనే పురోభివృద్ధి సాధ్యం

**గుంటూరు కల్చరల్, మార్చి 8,ప్రభాతవార్త :**

మహిళలు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ అన్నీ రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తున్నారని వైసీపీ తూర్పు నియోజకవర్గ నాయకురాలు నూరి ఫాతిమా పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హోప్ విన్ హాస్పటల్లో యువికా అనే ఎన్జీవో లోగోను డాక్టర షమ సుల్తానాతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుల్తానా




మాట్లాడుతూ మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడేందుకు వారి జీవనోపాధికి ఉపయోగపడేలా యువికా సంస్థను స్థాపించామన్నారు. డాక్టర్ నజీరుద్దీన్ మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసి ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించిందన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## గురవాయపాలెంలో వెంకటేశ్వరస్వామి పాద ప్రతిష్ఠ

**నరసరావుపేట టౌన్, మార్చి 8 ప్రభాతవార్త :** మండలంలోని గురవాయపాలెం గ్రామంలో వెంకటేశ్వరస్వామి పాద ప్రతిష్ఠకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలియుగ ప్రత్యక్షదైవమైన వెంకటేశ్వరస్వామి పాదాల చెంత పూజలు నిర్వహించడం సంతోషమన్నారు. ప్రజలందరూ స్వామివారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలన్నారు. గ్రామస్తులందరూ ఐకమత్యంతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయడం ఎంతో సంతోషమని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



## తెదేపా కార్యాలయంలో మహిళా దినోత్సవం

**నరసరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమూల్యను ఘనంగా తెలుగు మహిళలు సత్కరించారు. అతి చిన్న వయస్సులోనే న్యూరాలజీలో గోల్డ్‌మెడల్ సాధించడం గొప్ప విశేషమని తెలిపారు. ఎంతో మంది నిరుపేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యసేవలను అందిస్తున్న డాక్టర్ అరవింద్‌బాబు పేరు ప్రతిష్ఠలను పెంచే విధంగా డాక్టర్ అమూల్య ఉన్నతంగా ఎదగడం అభినందనీయమన్నారు. డాక్టర్ అమూల్య మాట్లాడుతూ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేసి అన్ని రంగాలలో మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.



## నేటి నుండి మహంకాళి అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవాలు

**నరసరావుపేట టౌన్, మార్చి 8 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవాలు జరుగుతున్నట్లు ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం పట్టణంలో అమ్మవారి గ్రామోత్సవం జరుగుతుందన్నారు. శుక్రవారం అమ్మవారికి పొంగళ్ల సమర్పణ, ఇస్సపాలెం గ్రామంలో అమ్మవారికి గ్రామోత్సవం జరుగుతుందన్నారు. 11వతేదీ శనివారం ఉత్సవ పూర్ణాహుతి, అన్నదానం, జాగరణ ఉంటాయని ఆయన తెలియజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని కనులారా దర్శించి దీవెనలు పొందాలని ఈ సందర్భంగా ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి తెలియజేశారు.



## మహిళా దినోత్సవంలో మండలంలోని మహిళలకు సత్కారం

**నకరికల్లు, మార్చి 8 ప్రభాతవార్త :** నరసరావుపేట టౌన్‌హాల్లో నిర్వహించిన మహిళా సేవా అవార్డుల కార్యక్రమంలో నకరికల్లుకు చెందిన పలువురు మహిళలకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, డాక్టర్ జి.అనూహ్యరెడ్డి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి వారికి మెమోంటోలు అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో ఎంపిటిసి ఎ.ఉమాదేవి, తిరువీధుల రమాదేవి, ఏచూరి కుమారి, మాదిశెట్టి సామ్రాజ్యం, జూలకంటి వాణి, జవ్వాజి సుజాత, జూలకంటి దీప్తి, దోసపాటి శాంతి, ఆత్మకూరి గురువర్ధిని, ఆత్మకూరి రాజీ, కాళంగి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. సన్మానం నిర్వహించిన వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ఆయా రంగాలలో మహిళలకు అవార్డులు రావడం పట్ల ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.



## సాగర్‌మాత తిరునాళ్ళ మహోత్సవం

**విజయపురిసౌత్, మార్చి 8 ప్రభాతవార్త :** సాగర్‌మాత తిరునాళ్ళ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. డాక్టర్ చిన్నబత్తిన భాగ్యయ్య మూడవ రోజు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరౌతున్నారు. వివరాలను ఫాదర్ ఫామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ బుధవారం తెలియజేశారు. ఎంతో చరిత్ర కలిగినటువంటి సాగర్‌మాత తిరునాళ్ళ మహోత్సవాలు ఈ నెల 7వతేదీ నుండి ప్రారంభమైనట్లు తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలు విజయవంతమయ్యేందుకు సహకరిస్తున్న ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. మూడవ రోజు డాక్టర్ చిన్నబత్తిన భాగ్యయ్య తిరునాళ్ళ మహోత్సవాలలో పాల్గొని దేవతామూర్తుల స్వరూపాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తారని ఈ సందర్భంగా ఫాదర్ ఫామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ తెలియజేశారు.

## మంత్రి అంబటికి కాపుల గురించి మాట్లాడే హక్కు లేదు

**సత్తెనపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :** మంత్రి అంబటి రాంబాబుకు కాపుల గురించి మాట్లాడే హక్కు లేదని జనసేన నియోజకవర్గ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం జనసేన నాయకులు వెంకటేశ్వరరావుతో పాటు మాణిక్యాలరావు, శిరిగిరి శ్రీనివాసరావు, నరసయ్య, తాడువాయి లక్ష్మి, రామారావు, వీరాంజనేయులు, శ్రీనివాసరావు, మణికంఠ తదితరులు పాల్గొని మాట్లాడారు. వీర మహిళలను ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాపుల రాజకీయ అభివృద్ధి గురించి మంత్రి అంబటి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. లాటరీ టిక్కెట్లు, పేదవారికి నష్టపరిహారం ఇవ్వడంలో వాటా, దొంగ బంగారం, సెటిల్‌మెంట్లు సత్తెనపల్లిలో అధికారపార్టీ నాయకులు చేస్తున్నారన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీకి నాలుగు సార్లు శంఖుస్థాపన చేశారన్నారు. పవన్‌కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత మంత్రి అంబటి రాంబాబుకు లేదని ఈ సందర్భంగా వారు తెలిపారు.



## అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**సత్తెనపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :** పట్టణంలోని అచ్చంపేట రోడ్డులో ఉన్న దుర్గా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. దేవస్థానంలో అన్నపూరే ్ణశ్వరి అమ్మవారి పాదాలకు సూర్య కిరణాలతో అర్చన కార్యక్రమం జరిగింది. ప్రతి ఏడాది ఫాల్గుణ మాసంలో సూర్య కిరణాలు అమ్మవారి నుదిటిని తాకటం ఆలయ ప్రత్యేకతగా పూజారులు తెలియజేశారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పెళ్ళి కానుక రూ.30 వేలు అందజేత

**పెదకూరపాడు, మార్చి 8 ప్రభాతవార్త :** మహిళా దినోత్సవం సందర్భంగా పెదకూరపాడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం గోదరగట్ల పుల్లారావు కుమార్తె వివాహం నిమిత్తం రూ.30 వేలు పెళ్ళి కానుకను ఎఆర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని రమేష్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే రూ.10వేలు, నూతక్కి ఈశ్వరి రూ.10 వేలు, చిన్నరాజు రూ.5వేలు, రమేష్ రూ.5వేలు మొత్తం రూ.30 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నూతక్కి ఈశ్వరి, గంగినేని లీలావతి, ముంతాజ్, సుజాత, అసుముల్లా తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో అన్ని రంగాలలో మహిళలకు అపార అవకాశాలు

### : కలెక్టర్, ఎం.పి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**నరసరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త :** సమాజంలో అన్ని రంగాలలో మహిళలకు అపార అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్థానిక టౌన్‌హాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా ప్రముఖులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురుషులతో సమానంగా విద్య, ఉద్యోగ, వ్యాపార అవకాశాలలో మహిళలు ఎదగాలన్నారు. వారి ఆర్థికాభివృద్ధి ఎంతో ముఖ్యమన్నారు. ఐఏఎస్ శిక్షణలో ఎంతో మంది మహిళా రచయితలు, కవియిత్రిలు పుస్తకాలు చదివి స్ఫూర్తి పొందారని కలెక్టర్ శివశంకర్ తెలిపారు. ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు రాణించడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. దేశ ప్రగతికి మహిళలు పోషిస్తున్న పాత్ర గొప్పదని తెలిపారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో మహిళలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్‌తో పాటు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



## జాతి నిర్మాణంలో మహిళలదే కీలకపాత్ర

**నరసరావుపేట టౌన్, మార్చి 8 ప్రభాతవార్త :** జాతి నిర్మాణంలో మహిళలదే కీలకపాత్ర అని బిజెపి నాయకులు అన్నారు. బుధవారం పార్టీ నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, వల్లెపు కృపారావు, ఇత్తడి కిరణ్, అమ్మ జిలానీ, కామినేని హనుమంతరావు, గురునాథరావు, చంద్రశేఖర్, నాగబ్రహ్మాచారి, రత్తయ్య, శ్రీనివాసగుప్తా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఆర్.కె.దుర్గపద్మజను, జొన్నలగడ్డ నాగరాజేశ్వరి, నారాయణం వసంతలను ఘనంగా సత్కరించారు. బిజెపి ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా తెలియజేశారు.



## బాలకోటిరెడ్డి ఆత్మ క్షోభించేలా టిడిపి రాజకీయ కుట్రలు

**నరసరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నాయకులు తమ సొంత పార్టీ నాయకుడు బాలకోటిరెడ్డి ఆత్మ క్షోభించేలా ఆయన ఇచ్చిన మరణ వాంగ్మూలం తప్పుడు మాటలుగా ప్రచారం చేయడం అన్యాయంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడారు. స్వార్థ రాజకీయాల కోసం బాలకోటిరెడ్డి మృతిని వాడుకోవడం అసహ్యంగా ఉందన్నారు. భారతదేశ చట్టాలలో మరణ వాంగ్మూలం అనేది అత్యంత ముఖ్యమైందన్నారు. అటువంటి మరణ వాంగ్మూలాన్ని సైతం తమ స్వార్థ రాజకీయాలకు వాడుకోవడం నీచంగా ఉందన్నారు. పదేపదే చనిపోయిన వ్యక్తిని అవమానిస్తూ మాట్లాడటం శోచనీయమన్నారు. అలవాల గ్రామంలో జరిగిన దశదిన కార్యక్రమంలో సైతం గ్రామస్తులు బాలకోటిరెడ్డి గురించి పంచిన కరపత్రాలలోనూ స్పష్టంగా ఆయనను మేనల్లుడు వరుస అయ్యే వెంకటేశ్వరరెడ్డి రెండుసార్లు తుపాకీతో కాల్చిచంపాడన్నారు. వెంకటేశ్వరరెడ్డి తెలుగుదేశం పార్టీ సర్పంచ్‌గా పోటీ చేయడం జరిగిందని, నిందితుని సెల్‌ఫోన్‌లో ప్రొఫైల్ ఫోటో టిడిపి నాయకులదే ఉంటుందన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తే పరువునష్టం దావా వేస్తామని, ఉపేక్షించబోమన్నారు. పురపాలక సంఘంలోనూ అవినీతి జరుగుతుందంటూ అడ్డగోలుగా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. విశాఖ సమ్మిట్‌కు అంబానీ, ఆదాని, అరబిందో, జిందాల్ వంటి బడా పారిశ్రామికవేత్తలు తరలివచ్చి ఒప్పందాలు చేసుకున్నారన్నారు. పోలవరం పైనా తప్పుడు ప్రచారం మానుకొని కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎంపిటిసిలను కిడ్నాప్ చేయడం, ఎస్.సి,ఎస్.టి.కేసులు పెట్టి వేధించడం గత టిడిపి ప్రభుత్వంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి లంచాలు తీసుకోవడం జరిగింది ప్రజలు మర్చిపోలేదని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు.



## మానస స్కిన్ కేర్‌లో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### : డాక్టర్ రామకృష్ణ

**నరసరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త :** పట్టణంలోని పాత పల్నాడు బస్టాండ్‌లో ఉన్న మానస స్కిన్ కేర్ క్లినిక్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నవులూరి రామకృష్ణ కోరారు. బుధవారం వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ చర్మ, జుట్టు, గోళ్ళు, పిల్లల చర్మవ్యాధులు, కుష్ఠ, సుఖ వ్యాధులకు సంబంధించి సేవలు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. బట్టతలపై వెంట్రుకలు, గజ్జి, తామర, చుండ్రు, బొల్లి, ఎలర్జీ తదితర వ్యాధులకు వైద్యసేవలను అందిస్తున్నట్లు తెలిపారు. లేజర్ ట్రీట్‌మెంట్, నాయిల్ సర్జరీ, ఎంఎన్‌ఆర్‌ఎఫ్, డెర్మరోలర్, డెర్మటో సర్జరీ, పిఆర్‌పి, ఫోటోథెరిపి, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సౌకర్యాలు అందిస్తున్నామన్నారు. దీంతో పాటు పులిపిర్లు, ఆనెలు, మొటిమలు, బొల్లి మచ్చలు వంటి వాటికి చికిత్సను మానస స్కిన్ కేర్ క్లినిక్ అందిస్తుందని డాక్టర్ నవులూరి రామకృష్ణ తెలియజేశారు.



## లక్ష్మిదేవి అమ్మవారి పుట్టినరోజు పండుగ

**సత్తెనపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :** లక్ష్మిదేవి అమ్మవారి పుట్టినరోజును బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. సామూహిక అష్టలక్ష్మి అమ్మవార్లకు పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. దేవస్థాన ంలో కోట నాగవరలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మాలు జరిగాయి. 200 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో జవ్వాజి లక్ష్మి, పెరుమాళ్ళ రాజ్యలక్ష్మి, కటకం అనంతలక్ష్మి పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో జాతీయ మహిళా దినోత్సవం

**రాజుపాలెం, మార్చి 8 ప్రభాతవార్త :** మండలంలోని కొండమోడు శివారు కాలనీలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వృద్ధాశ్రమంలో బుధవారం జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. జెఫామ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం చేశారు. జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత మాట్లాడుతూ మహిళలకు ప్రాధాన్యతనిచ్చే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని, మహిళా దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. చదువు, ఆర్థిక అభివృద్ధి, ఆత్మ అభిమానం మహిళలకు ఉండాలని జెడ్పీటీసీ సునీత పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గరికపాటి శంకరరావు, చెవుల ఆంజనేయులు, మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా హోలీ వేడుకలు

**వినుకొండ,మార్చి8,ప్రభాతవార్త:** హోలీ పండగ సందర్భంగా వెల్లటూరు రోడ్డు నందు నిర్వహించిన సుగాలీల సమ్మేళన సంబరాల్లో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. సుగాలీల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో పలువురు వైకాపా నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్థానిక కారంపూడి రోడ్డులో నియోజవకర్గ తెదేపా సుగాలీ నాయకులు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు పాల్గొన్నారు. సుగాలీల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్‌ను స్మరించుకుంటూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఎం. దారునాయక్, మండల పార్టీ అధ్యక్షులు జరపాల గోవిందనాయక్, హనుమానాయక్, గుండెనాయక్, టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, పెసల వెంకటనారాయణ, పి.వి సురేష్‌బాబు, పత్తి పూర్ణచంద్రరావు, బత్తుల గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



**మాజీ ఎమ్మెల్యే మక్కెన కార్యాలయంలో........**హోలీ పండుగ పురస్కరించుకొని స్థానిక కొత్తపేటలో మాజీ ఎమె మ్మెల్యే మక్కెన కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుగాలీల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్‌ను స్మరించుకుంటూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మక్కెన హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గండిగనుమల మాజీ సర్పంచ్ వాంకుడావత్ దుర్గా శ్రీనునాయక్, మాజీ ఎంపిటిసి రామావత్ చిన్ననాయక్, కె. మస్తాన్‌నాయక్, కె. రవినాయక్, విద్యాకమిటీ ఛైర్మన్ హరినాయక్ తదితరులు పాల్గొని మక్కెనను ఘనంగా సన్మానించారు.



## మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలి

### వెంకట్రామిరెడ్డిని సన్మానించిన వైసీపీ నేతలు

**కారంపూడి, మార్చి 8 ప్రభాతవార్తః** నియోజకవర్గంలో వైసీపీని బలోపేతం చేస్తూ కార్యకర్తలను ఒకేతాటిపైకి తీసుకొస్తూ వైసీపీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి యూత్ జోనల్ ఇన్‌చార్జిగా పదవిని కట్టబెట్టడంతో మండల వైసీపీ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా ఆయన్ను కలిశారు. దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందించి మిఠాయిలు తినిపించారు. కార్యకర్తలకు అండగా ఉన్న వెంకట్రామిరెడ్డి మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్ అక్బర్ జానీబాషా, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, బత్తుల బైరాగి, రవి, సూరె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హోళి వేడుకలు

**వెల్దుర్తి, మార్చి 8 ప్రభాతవార్తః** మండలంలోని శ్రీరాంపురంతండాలో బుధవారం హోళి వేడుకలు ఘనంగా జరిగాయి. యువత రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. ఈ వేడుకలకు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. గ్రామానికి వచ్చిన వెంకట్రామిరెడ్డికి పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేరాజ్యోత్ గోవిందునాయక్, శ్రీనునాయక్, సర్పంచ్ ఏగయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**మాచర్ల, మార్చి 8 ప్రభాతవార్తః** మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మధుబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో న్యాయ సేవా సమితి ఆధ్వర్యాన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా జయంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలు తమ హక్కులను కాపాడుకునేందుకు పోరాడాలని, అవసరమైతే న్యాయ స్థానాలను ఆశ్రయించాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతున్నారు. అలాగే పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి ఆధ్వర్యాన మహిళా జయంతిని నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఆధ్వర్యాన మహిళా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను దుశ్శాలువలతో సన్మానించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మహిళలతో ముఖాముఖి జూమ్ మీటింగ్ నిర్వహించగా పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఈ మీటింగ్‌కు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అలాగే కష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మహిళా జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్‌యార్డు ఛైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నేతలు జీవీ సత్యనారాయణ, షేక్ బాబు, పుల్లారెడ్డి, కుమార్, కోటేశ్వరరావు, టీడీపీ మహిళా నేతలు కండె పార్వతి, బందారు కష్ణవేణి, ఉన్నం అనురాధ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**దుర్గి, మార్చి8, ప్రభాతవార్త :** ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రశాంతంగా తిరునాళ్ళను జరుపుకోవాలని కారం పూడి సి.ఐ జయకుమార్ అన్నారు. ఈ నెల 12వ తేదీన జరగనున్న శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారు తిరునాళ్ళ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న భజనబండ్ల నిర్వాహకులతో ఆలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. పోలీసులు సూచనలు పాటించి భజనబండ్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో తిరునాళ్ళను జరుపుకోవాలని, నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడిగొప్పల, ఓబులేశునిపల్లె గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భజనబండ్లు అమ్మవారి సన్నిధికి రానున్నాయని పార్టీలకతీతంగా బండ్లను ఏర్పాటు చేసుకొని పార్టీ జెండాలను బండ్లపై ఏర్పాటు చేయరాదన్నారు. నిబంధనలను వ్యతిరేకిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందస్తు చర్యలో భాగంగా ప్రతి బండిలో ఒకరు తమ వద్ద బైండోవర్ కావాలని ఎటువంటి చర్యలకు పాల్పడినా ఆ బైండోవరైన వ్యక్తులే జవాబుదారి అవుతారన్నారు. అంతకముందు దుర్గి ఎస్సై సతీష్ తిరునాళ్ళకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా గుడికెళ్లే రహదారులను పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.



# ఘనంగా మహిళా దినోత్సవం

**నరసరావుపేట, మార్చి 8 (ప్రభాతవార్త) :**

**ఎంఎంఎం ఫార్మసీ కళాశాలలో...**

ఎంఎంఎం ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎంఆర్ శేషగిరిరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.ప్రవల్లిక, ఏఎస్ఐ మహేశ్వరరావు, డాక్టర్ జె.మంగేశ్వరి, బి.శరత్‌బాబు, ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తల సందేశాలు అందించారు.



**ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో...**

ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ముఖ్యఅతిథులుగా డాక్టర్ వసంతరాయ, షేక్.నజీమాలు హాజరయ్యారు. జి.ప్రవీణ, డైరెక్టర్ పరీక్ష్, కార్యదర్శి షేక్.కరీమ్, ఛైర్మన్ షేక్.మీరావలి పాల్గొన్నారు. ఆయా రంగాలలో ప్రముఖులను ఈ సందర్భంగా సత్కరించారు. వివిధ రంగాలలో మహిళలు సాధిస్తున్న విజయాలను వారు వివరించారు.

**ఎస్ఎస్ఎన్ కళాశాలలో...**

ఎస్ఎస్ఎన్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎ.శోభారాణి, డాక్టర్ ప్రసన్నకుమారి, డాక్టర్ సరళాదేవి, రజనీకుమారి, నిర్మలా, సరోజ, సోనీ, నేహాల్ పాల్గొన్నారు. మహిళా దినోత్సవ ప్రాధాన్యతను వారు తెలియజేశారు. మహిళలు విజయపథంలో నడవాలని ఆకాంక్షించారు.

**నిప్స్ కళాశాలలో మహిళా దినోత్సవం...**నిప్స్ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్.ఫణీంద్రకుమార్, డైరెక్టర్ మిట్టపల్లి చక్రవర్తి, దిశ పోలీస్‌స్టేషన్ సి.ఐ. కె.వి.సుభాషిణి, ఎస్.కె.అన్సారీ, వి.స్వాతి, డాక్టర్ భవ్యసాయి, ఎస్.కె.సలీం, లాజర్ తదితరులు పాల్గొని తమ సందేశాలను అందించారు. స్త్రీ విద్య ప్రాముఖ్యతను వారు తెలియజేశారు.

**తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో...**తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ, డాక్టర్ భారతీదేవి, సి.ఐ. కె.వి.సుభాషిణి, ఎం.మాధవీలత పాల్గొన్నారు. గృహహింస, అసమానతలు, మహిళల ఆత్మ విశ్వాసం గురించి వివరించారు. అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు.

**ఏఎంరెడ్డి కళాశాలలో...**

ఏఎంరెడ్డి కళాశాలలో జరిగిన వేడుకలకు మేనేజింగ్ డైరెక్టర్ వి.నాగలక్ష్మి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆకాశమే హద్దుగా అన్ని రంగాలలోని మహిళలు విజయాలను సాధిస్తున్నారని వారు తెలిపారు. కార్యక్రమంలో వి.అనసూయమ్మ, డాక్టర్ లక్ష్మిసురేఖ, విద్యార్థినులు పాల్గొన్నారు.

**ఎన్ఇసి కళాశాలలో...**

ఎన్ఇసి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జి.శోభారాణి, డాక్టర్ వి.రాజ్యలక్ష్మి, సి.ఐ. కె.వి.సుభాషిణి, కె.నాగరాజకుమారి, డాక్టర్ పి.లక్ష్మి, నేషనల్ ప్లేయర్ దేరంగుల అమూల్య, జి.వినీల, పి.భానులలిత, బి.ప్రయాంక, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసకుమార్ పాల్గొని తమ సందేశాలను అందించారు. వారిని విద్యార్థినులు ఘనంగా సత్కరించారు.








# మహిళలతో చంద్రబాబు ముఖాముఖి

**పెదకూరపాడు, మార్చి 8 (ప్రభాతవార్త) :** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహిళలతో జూమ్ మీటింగ్ ద్వారా ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి మహిళలతో ఆయన మాట్లాడారు. జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి షేక్.ముంతాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యపాన నిషేధం చేస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పారన్నారు. రాష్ట్రాన్ని మద్యం, ఇసుకతో వచ్చే ఆదాయంతో పరిపాలిస్తున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నూతక్కి ఈశ్వరి, కృష్ణకుమారి, లీలావతి, మండల అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అదే విధంగా విశ్రాంత ఉపాధ్యాయురాలు నూతక్కి ఈశ్వరిని ఘనంగా సత్కరించారు.



# వైభవంగా శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి తిరునాళ్ళ

**అచ్చంపేట, మార్చి 8 (ప్రభాతవార్త) :** మండలంలోని క్రోసూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి తిరునాళ్ళ మహోత్సవంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారు, అమ్మవారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు, ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం తిరునాళ్ళ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ వద్ద ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరరావు వెంట వైకాపా నాయకులు ఉన్నారు.



# మహిళా అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేసిన పార్టీ టిడిపి

**చిలకలూరిపేట, మార్చి 8, (ప్రభాతవార్త):** పట్టణంలోని మాజీమంత్రి ప్రత్తిపాటి గెస్ట్‌హౌస్‌నందు బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించి, మహిళా మణుల స్వయం సమృద్ధికోసం 90లక్షల మంది డ్వాక్రా మహిళలను తయారుచేసి మహిళల అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేసిన పార్టీ తెలుగుదేశం అని ఆయన అన్నారు. రాబోయే రోజులలో టిడిపి అదికారంలోకి వస్తే మహిళలకు ఏం చేస్తామో ఈ రోజు నిర్వహించిన కనెక్టవిత్ సిబిఎన్ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. నియోజకవర్గంలో తాను మహిళలకు చేదోడు వాదోడుగా వారి సంక్షేమానికి, వారి అభివృద్ధికి తాను కట్టుబడి ఉంటానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. అనంతరం చిలకలూరిపేట మాజీ శాసనసభ్యురాలు, ఓయాసిస్ స్వచ్ఛంద సేవాసంస్థ ద్వారా పేదలకు, ముఖ్యంగా మహిళలకు ఎనలేని సేవలు అందిస్తున్న డాక్టర్ కందిమళ్ల జయమ్మను, ఆధ్యాత్మిక సేవా విభాగంలో సేవలందిస్తున్న బచ్చు ఓంకారదేవిని, ప్రశాంతి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షేక్ అమీనాను ప్రత్తిపాటి, టిడిపి మహిళా నేతలు సత క్కరించారు.



# చిలకలూరిపేట రూరల్ మండలాల ఎస్సీసెల్ నూతన కార్యవర్గ నియామకం

**చిలకలూరిపేట, మార్చి 8, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా చిలకలూరిపేట రూరల్ మండలాల ఎస్సీసెల్ నూతన కార్యవర్గాన్ని బుధవారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నియమించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా యడ్లపల్లి నాగరాజు, బిల్లా చిన్నా, ఉపాధ్యక్షుడిగా బొల్లాపల్లి రోశయ్య, అరిగెల కోటేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా వడియాల పుల్లారావు, గర్నెపూడి యలమంద, పెదబోతం నాగేశ్వరరావు, సెక్రటరి ప్రత్తిపాటి మరియదాసు, తాళ్లూరి శ్రీనివాసరావు, యలంటి అనిల్, ఇరికి ప్రకాష్‌లను నియమించారు. ఈ సందర్భంగా కార్యవర్గంలో తమకు స్థానం కల్పించిన మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావుకు, రూరల్ మండలాల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు.



# సత్తెనపల్లిలో మహిళా దినోత్సవం

**సత్తెనపల్లి, మార్చి 8 (ప్రభాతవార్త) :**

**లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో...**

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు టి.భవన్నారాయణ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ షకీలా శ్రీధర్, సిస్టర్ విజయరాణి, రూత్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వల్లూరి శ్రీనివాసరావు, కోశాధికారి తోట పద్మావతి, కంభాల వెంకటేశ్వరరావు, పొత్తూరి రామకోటయ్య, చిన్నసాంబశివయ్య, కె.రాజశేఖర్ పాల్గొన్నారు.

**కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మహిళలకు సత్కారం...**

పట్టణంలోని 19,20 వార్డుల కౌన్సిలర్లు కూకుట్ల లక్ష్మి, అవ్వారు శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోఆప్షన్ సభ్యులు తుమ్మల లక్ష్మిసుజాత, వైకాపా నాయకులు కూకుట్ల శ్రీను, తుమ్మల వెంకటేశ్వరరావు, సచివాలయ అడ్మిన్ గంటా శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్వాక్రా ఆర్పీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు, ఆశ వర్కర్లు, మహిళా శానిటేషన్ సిబ్బంది తదితరులను సన్మానించారు.

**జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో...** జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. కన్వీనర్ జొన్నలగడ్డ విజయ్‌కుమార్, న్యాయవాదులు అనుమోలు జయరాం, సయ్యద్ అబ్దుల్ రహీం, కేసానుపల్లి అనురాధ, డాక్టర్ సరికొండ రమాదేవి, ఏకుల మేరీ, ఆంథోని, పాల్‌రాజు, జాన్‌బాబు, సుధాకరరావు, రవికుమార్, గౌతమ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళలను సత్కరించారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు.





# ఓయాసిస్ ఆధ్వర్యంలో డిఆర్ఎన్ ప్రిన్సిపల్ బి సుజాతకు ఘనసత్కారం

**చిలకలూరిపేట, మార్చి 8, (ప్రభాతవార్త):** ప్రముఖ స్వచ్ఛందసేవాసంస్థ ఓయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం డిఆర్ఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాతను సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయమ్మ మాట్లాడుతూ బైరా సుజాత గత 33 సంవత్సరాలుగా మహిళా అధ్యాపకురాలిగా, ఐదు సంవత్సరాలుగా కళాశాల ప్రిన్సిపల్‌గా భాధ్యతలు నిర్వహిస్తున్నారనితెలిపారు. నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి బిఎల్ గోల్డ్‌మెడల్, పిహెచ్‌డి పొందారన్నారు. అనంతరం డాక్టర్ సుజాత మహిళా దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరించారు.



# చట్టసభలలో మహిళా రిజర్వేషన్ కోసం ఐక్యంగా పోరాటం చేయాలి

**చిలకలూరిపేటటౌన్, మార్చి 8, (ప్రభాతవార్త):** చట్టసభలలో మహిళా రిజర్వేషన్ కోసం మహిళలందరు ఐక్యంగా అన్ని రాజకీయ పక్షాలతో కలిపి ఐక్యంగా పోరాటం చేయాలని చిలకలూరిపేట మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షేక్ కరిమూన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ కారా ్యలయంలో ప్రముఖ గాయని బెల్లంకొండ భారతి, ఉపాధ్యాయురాలు తురకా కుమారీలను ఘనంగా సత్కరించారు. తొలుత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చి త్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆర్ వాణి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ, పార్టీనాయకులు యు అనీల్‌కుమార్, జె నాగాంజనేయులు, ఎం ప్రసన్నాంజనేయులు, షేక్ నసిరుద్దీన్, ఎ ఈశ్వర్, షేక్ భాష, కె శ్రీహరి, షేక్ బాజి, ఎ సుబ్బారావు, డి దాసు, నాగూర్‌వలి, ఎం సురేష్, పి రాజు, ఎం వెంకటరత్నం, డి శ్యాంబాబు, ఎస్ హరిబాబు, కె నాగరాజు, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.



# రాజుపాలెం నూతన ఎస్.ఐ.గా నారాయణ

**రాజుపాలెం, మార్చి 8 (ప్రభాతవార్త) :** రాజుపాలెం నూతన ఎస్.ఐ.గా ఎం.నారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బదిలీపై రాజుపాలెం పోలీస్‌స్టేషన్‌కు రావడం జరిగిందన్నారు. మండలంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, ఇతరశాఖల అధికారుల సహకారంతో విధులు విజయవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. అన్నివర్గాల వారు, రాజకీయ పార్టీల నాయకులు శాంతిభద్రతల పరిరక్షణకు సహకారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలను సహించేది లేదని కఠినంగా వ్యవహరిస్తానని ఎస్.ఐ. నారాయణ తెలియజేశారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట, మార్చి 8, (ప్రభాతవార్త):**

**రోటరిక్లబ్ ఆధ్వర్యంలో .....**అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని పోతవరం కస్తూరిబా గాంధి పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ డైటీషియన్ మారెళ్ల ఇందిర మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యవిషయంలో కూడా జాగ్రత్త వహించాలని అన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు ఆహారంలో తీసుకోవలసిన పోషక ఆహారాల గురించి వివరంగా విద్యార్ధినీలకు వివరించారు. అనంతరం డైటిషియన్ మారెళ్ల ఇందిరను క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయునీలు ఘనంగా సత్కరించారు. విద్యార్ధినీలకు పలు పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్య క్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ల అంజిరెడ్డి, హరిదాసుల శ్రీనివాసరావు, రోటరి జిల్లా అసిస్టెంట్ గవర్నర్ గళ్లా సాంబశివరావు, రోటరి డైరక్టర్లు పఠాన్ ముక్తార్ అహ్మద్, డాక్టర్ పివి సుబ్బారావు, కరుణాకరరెడ్డి, పానకాల రాంబాబు, ఆళ్ల వేమనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**జనసేన ఆధ్వర్యంలో .....** జనసేన పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలోని వీరమహిళలను జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రాజారమేష్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అని, స్త్రీ ఒక శక్తి స్వరూపిణి అని అన్నారు. స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీలో వీరమహిళా విభాగం ఎర్పరిచి దానికి ఝూన్సీ లక్ష్మిబాయి అని పేరుపెట్టారన్నారు. రాష్ట్రంలో మహిళలపై ఎక్కువగా అఘాయిత్యాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, మండల అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌భాష, పార్టీ నాయకులు ఎ బ్రహ్మాస్వాములు, ఎం కోటేశ్వరరావు, మునీర్‌హసన్, స్టీల్ అంజి, వెంకటస్వామి, జానీబాష, జి రాజ, సాంబ, ఆరుణ్, కిషోర్, సుభాని, కార్యకర్తలు పాల్గొన్నారు.




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొన జనసేన నాయకుడు పెంటేల బాలాజి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం తన కారా ్యలయంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళ లేనిదే మనుగడలేదని, అడవారు లేనిదే ఈ సృష్టి లేదన్నారు. అడపిల్ల పుడితే ఆమ్మో అడపిల్ల అనే స్థాయినుండి పుడితే ఆడపిల్ల పుట్టాలి అని సంబరపడే రోజులు రావాలన్నారు గత నాలుగు సంవత్సరాల నుండి వైసిపి ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు జరుగుచున్నా ప్రభుత్వం అరికట్టలేకపోయిందని, చేతగాని అసమర్ధ ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని విమర్శించారు. ప్రతి ఒక్క ఆంధ్రరాష్ట్ర మహిళా ఒక్కొక్క మహిషాసుర మర్ధిని అవ్వాలని, రానున్న ఎన్నికలలో వైసిపిని ఇంటికి పంపించాలన్నారు. ప్రతి ఒక్క మహిళకు జనసేన పార్ట్ట తరుపున అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

**చిలకలూరిపేట, మార్చి 8, (ప్రభాతవార్త):** పోరాడి సాధించుకున్న శ్రామిక మహిళా పోరాటం స్పూర్తిగా తీసుకొని అన్నిరంగాలలో మహిళలు ముందుండాలని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఎపి మహిళా సమాఖ్య, ఏరియా శాఖ ఆధ్వర్యంలో గడియారస్థంభం సెంటర్ వద్ద ఉన్న ఎపి మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు, అభ్యుదయ కవయిత్రి స్వర్గీయ వాణీ రంగారావు విగ్రహం వద్ద నిర్వహించారు. తొలుత వాణీ రంగారావు విగ్రహనికి సమాఖ్య కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహిళా సమాఖ్య జెండాను ఏరియా కార్యదర్శి సుబ్బాయమ్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు బి లలితకుమారి, సుజాత, నరసమ్మ, కుసుమకుమారి, కోమలి, మహలక్ష్మి, రమాదేవి, వెంకటేశ్వ రమ్మ, దుర్గా, నాగేశ్వరమ ్మ, సామ్రాజ్యం, విజయలక్ష్మి, సిపిఐ నాయకులు నాయుడు శివకుమార్, ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# బిఎస్పీ ఆత్మీయ సమావేశం

**పెదకూరపాడు, మార్చి 8 (ప్రభాతవార్త) :** మండలంలోని గారపాడు గ్రామంలో బిఎస్పీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం బుధవారం జరిగింది. ఆర్కే యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యం స్థాపించే దిశగా అందరూ అడుగులు వేయాలన్నారు. గెలుపే లక్ష్యంగా కలిసి పని చేయాలన్నారు. పెదకూరపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో బిఎస్పీ పార్టీని బలోపేతం చేసే విధంగా నాయకులు, కార్యకర్తలు ముందుకు రావాలని ఆర్కే యాదవ్ పిలుపునిచ్చారు.



# గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుంటి వేణు మృతి

**చిలకలూరిపేట, మార్చి 8, (ప్రభాతవార్త):** మండలంలోని వేలూరు మండల ప్రజాపరిషత్ పాఠశాలలో ఎస్‌జిటిగా విధులు నిర్వర్తిస్తున్న గుంటి వేణు గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం స్దానిక నరసరావుపేట సెంటర్‌లో శంకర్‌విలాస్ హోటల్ వద్ద సహోపాధ్యాయులతో కుర్చీలో కూర్చొని మాట్లాడుతూనే గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. వెంటనే తోటి ఉపాధ్యాయులు ఆయనను సమీపంలోని ఒక ప్రైవేటు ఆసుప త్రికి తరలించారు. వైద్యపరీక్షలు, సీపిఆర్ నిర్వహించినప్పటికి ఫలితం లేకుండా పోయింది. అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. కాగా ఆయన భౌతికకాయాన్ని సుగాలీకాలనీ నుండి పురుషోత్తమపట్నం వెళ్లేమార్గంలో తండ్రి సన్నిధి చర్చి సమీపంలోని ఆయన స్వగృహనికి తీసుకువెళ్లారు. గుంటివేణు గతంలో యడ్లపాడు మండలంలోని జాలాది, జగ్గాపురం, తిమ్మాపురం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలలో ఎస్‌జిటి ఉపాధ్యాయుడిగా పనిచేశారు. విద్యావనరుల కేంద్రంలో ఎంఆర్‌సి గా వ్యవహరిస్తూ వివాద రహితుడిగా ఉండేవారు. ఆయన త ండ్రి గుంటి సుబ్బారావు గతంలో చిలకలూరిపేట మండల విద్యాశాఖధిగారిగా పనిచేసి పదవి విరమణచేశారు. ఆయన మృతితో వారి కుటంబంలో విషాద చాయాలు అలుముకున్నాయి. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా అయన భౌతికకాయాన్ని ఉపాధ్యాయ సంఘాలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దులు సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



# ఎంపిటిసి జ్ఞానయ్య మృతికి ఎమ్మెల్యే శంకరరావు నివాళి

**అచ్చంపేట, మార్చి 8 (ప్రభాతవార్త) :** ఎంపిటిసి చిల్కా జ్ఞానయ్య గుండెపోటుతో మృతిచెందారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గ్రామానికి చేరుకున్నారు. మండలంలోని గ్రంధిశిరి గ్రామంలో జరిగిన జ్ఞానయ్య అంతిమయాత్రలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటని తెలిపారు. జ్ఞానయ్య ఆత్మకు శాంతికలగాలని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలియజేశారు.



# దేవాలయంలో పూజలు నిర్వహించిన ప్రత్తిపాటి

**యడ్లపాడు, మార్చి 8, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని మైదవోలు గ్రామంలోని శ్రీ హనుమత్ శ్రీ సీతారామ లక్ష్మణ సమేత పట్టాభి రామస్వామి వారి అయిదవ వార్షికోత్సవ వేడుకలలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో అయురారోగ్యాలతో జీవించాలని, దేవుని ప్రార్ధించటం జరిగిందన్నారు. అయనతోపాటు నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు ఎమ్ నాగేశ్వరరావు, రూరల్ మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్ మోహన్, ఇక్కుర్తి వెంకి, నక్క పోతురాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికలు సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

**: ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి**

**రేపల్లె, మార్చి 8, (ప్రభాతవార్త):** చేనేతను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రణాళికను ఎర్పాటు చేయటం జరిగిందని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తెలిపారు. బుధవారం స్దానిక ఇసుకపల్లి చేనేత సహకార ఉత్పత్తి విక్రయసంఘం సొసైటీని ఆయన పరిశీలించారు. నేతన్నల పనితీరును మగ్గాల వద్దకు వెళ్లి పరిశీలించి, కండెలు చుట్టే మహిళతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సొసైటిలో ఉన్న స్టాక్ మొతా ్తన్ని ఆప్కో ద్వారా కొనగోలు చేస్తామన్నారు. కార్మికులకు కూలి పెంచే విధంగా చర్యలు చేపడతామన్నారు. అనంతరం 17వ వార్డు కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ, ఇరువురు సొసైటి డైరక్టర్లను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ కౌతారపు వెంకట నాంచారరావు, రేపల్లె సొసైటి అద్యక్షుడు పట్టం శ్రీనివాసరావు, మేనేజర్ కె శోభన్‌బాబులు పాల్గొన్నారు.



# భారత ప్రగతిలో మహిళల పాత్ర ఎంతో కీలకం: ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ, మార్చి 8:** భారత ప్రగతి అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు. తమ ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా నిరంతరం పనిచేస్తుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారిశక్తి విజయాలను మరోసారి స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత ప్రగతిలో మహిళల పాత్రను ఎప్పటికీ మరువలేమని అన్నారు. నవీనభారతావనికి నారీశక్తి ఎంతో కీలకమని అన్నారు. స్వాతంత్ర్య సముపార్జనలో అవిరళ కృషిచేసిన మహిళా మహనీయుల పేర్లను, వారి జీవిత ప్రయాణాలను ఈసందర్భంగా పేర్కొన్నారు. మన్‌కీ బాత్‌లోకూడా ఈ మహిళా మణుల జీవితగాధలను ప్రస్తావించిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు.

# త్రిపుర సిఎంగా రెండోసారి మాణిక్‌సాహా ప్రమాణస్వీకారం



## కేబినెట్‌లోకి తొమ్మిది మంది మంత్రులు

**అగర్తలా, మార్చి 8:** ఈశాన్యంలోని అత్యంత సున్నిత సరిహద్దు కలిగిన రాష్ట్రం త్రిపురలో రెండోసారి ముఖ్యమంత్రిగా మాణిక్‌సాహా బుధవారం ప్రమాణస్వీకారంచేసారు. 70 ఏళ్ల సాహాతోపాటు ఎనిమిది మంది మంత్రులు కూడాప్రమాణం చేసారు. వారిలో రతన్‌లాల్‌నాథ్; పరంజిత్ సింఘరాయ్, శాంతన చక్మా, బికాస్ దెబ్‌బర్మ, శుక్లాచరణ్ నోవాటియాలు ప్రమాణ స్వీకారంచేసినవారిలో ఉన్నారు. రాష్ట్ర గవర్నర్ సత్యదేవ్ నారాయణ్ ఆర్య వీరందరిచేత ప్రమాణంచేయించారు. ప్రధాని నరేంద్రమోడీ హోంమంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా, మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్‌సింగ్‌లు కూడా మాణిక్‌సాహా ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. ఎనిమిది మంది మంత్రులు బిజెపినుంచి కాగా మిత్రపక్షం ఐపిఎఫ్‌టినుంచి కూడా ఒకరికి స్థానం కల్పించారు. వారే నోవాటియా. తొమ్మిది మంది మంత్రుల కేబినెట్‌లో నలుగురు కొత్తవారుకాగా ఐదుగురు మంత్రులు అంతకుముందు కేబినెట్‌లో పనిచేసినవారే. భగబాన్‌దాస్, మనోజ్‌కాంతిదేబ్; రామ్‌ప్రసాద్‌పాల్, రామాదా జమాతియాలు గత ప్రభుత్వంలో పనిచేసారు. ఇపుడు వీరందరినీ కొత్తకేబినెట్‌లో స్థానం కల్పించలేదు. ముగ్గురు గిరిజన ప్రాంతాల ఎమ్మెల్యేలకు కేబినెట్‌లో బెర్తులు లభించాయి. కేంద్రమంత్రి ప్రతిమా భౌమిక్ ఈ ఎన్నికల్లో ధన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు. అయితే ఆమె మాత్రంప్రమాణంచేయలేదు. మరో మూడు మంత్రుల స్థానాలు కూడా భర్తీచేయాల్సి ఉరంది. వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బాయ్‌కాట్‌చేసాయి. ఎన్నికలనంతర హింసపై వారు నిరసన తెలిపారు. పిసిసి అధ్యక్షుడు బిరజిత్ సిన్హా మాట్లాడుతూ మాణిక్‌సాహా ప్రమాణస్వీకారం బాయ్‌కాట్‌చేస్తున్నట్లు ప్రకటించారు. తిప్రా మోతానుంచి ఎన్నికయిన 13 మంది ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. అయితే పార్టీ సుప్రీమో ప్రద్యోత్‌కిశోర్ మాణిక్య దేబ్‌బర్మ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతూ టిప్రా ఎప్పటికీ వేచిచూసే ధోరణికి అంగీకరించదని పేర్కొన్నారు. మా రాజ్యాంగపరమైన సమస్య పరిష్కారానికి కేంద్రంతో సంప్రదింపులు కోరుతున్నామని, 14 లక్షల మందిటిప్రా ప్రజల భవిష్యత్తును కోరుతున్నట్లు తెలిపారు.

త్రిపురలోని అసెంబీన లెన్నికల్లో బిజెపి 32 స్థానాలు గెలుచుకోగా మిత్రపక్షం ఐపిఎఫ్‌టి ఒకస్థానం దక్కించుకుంది. గతంలో 2022లో కూడా మాణిక్‌సాహా ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆనాటి సిఎం బిప్లబ్‌కుమార్‌దేవ్‌ను మార్చి ఆయనస్థానంలో సాహాను నియమించారు. త్రిపురలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నందున బిప్లబ్‌దేబ్ ప్రభావం తగ్గుతున్నందున బిజెపి వెంటనే ఆతడిని మార్చి సాహాను నియమించింది.

# హోలీ వేడుకల్లో సందడి చేసిన యుఎస్ అత్యున్నత అధికారి

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఢిల్లీలోని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధికారిక నివాసంలో బుధవారం హోలీ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో కేంద్ర మంత్రులు జైశంకర్, కిరణ్ జిజుతో పాటు యుఎస్ అత్యున్నత అధికారి గినా రైమోండో పాల్గొన్నారు. ఆమె ముఖానికి రంగులు పులుముకుని, ఓ దండ ధరించి డ్రమ్ బీట్‌లకు లయబద్ధంగా స్టెప్‌లు వేసి సందడి చేశారు. ఆ వేడుకలో కృష్ణుడి వేషధారణలో ఒక కళాకారుడు అక్కడున్న ప్రేక్షకులను బాగా అలరించాడు. కాగా ఇండో యుఎస్ సిఇఒ ఫోరమ్‌లో పాల్గొనేందుకు యుఎస్ వాణిజ్య కార్యదర్శి రైమోండో న్యూఢిల్లీ వచ్చారు. ఆమె మార్చి 7 నుంచి 10 వరకు భారత్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆమె భారత్ యుఎస్‌ల మధ్య కొత్త వాణిజ్య, పెట్టుబడి అవకాశాలకు మార్గం సుగమం చేసేలా వివిధ రంగాల సహకారంపై చర్చిస్తారు. గతేడాది యుఎస్ ఇండియా సిఇఒ ఫోరమ్‌ను కేంద్ర మంత్రి పియూష్ గోయల్, ఎంఎస్ రైమోండో గత నవంబర్‌లోనే ప్రారంభించారని యుఎస్ వాణిజ్య విభాగం పేర్కొంది.



# పాక్ మాటలకు స్పందించడం కూడా దండగే

## ఐక్యరాజ్యసమితి భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంభోజ్ విమర్శలు




**న్యూయార్క్, మార్చి8:** అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్యసమితిలో మహిళల భద్రతపై చర్చ సందర్భంగా కశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాది పాక్‌కు భారత్ గట్టి సమాధానమిచ్చింది. అలాంటి ద్వేషపూరిత, అసత్య ప్రచారాలకు ప్రతిస్పందించడం కూడా దండగే అని దుయ్యబట్టింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో మహిళ, శాంత, భద్రత అనే అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ మరోసారి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఐక్యరాజ్యసమితికి భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ ఘాటుగా స్పందించారు. ఈ రోజు మనం ప్రపంచవ్యాప్తంగా మహిళలకు భద్రత, శాంతియుత పరిస్థితులను నెలకొల్పాలనే ముఖ్యమైన అంశంపై చర్చ జరుపుతున్నాం. ఈ చర్చ ఆవశ్యకతను మేం గుర్తించి దానికి పూర్తి గౌరవిస్తున్నాం. దానిపైనే మా దృష్టంతా. ఈ సమయంలో జమ్మూకశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధులు చేసిన పనికిమాలిన, నిరాధారమైన, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. అలాంటి ద్వేషపూరిత, అసత్య ప్రచారాలకు ప్రతిస్పందించడం కూడా దండగే అని ఆమె మండిపడ్డారు. కశ్మీర్ అంశాన్ని ఎత్తిచూపి అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను దోషిగా నిలబెట్టాలని పాక్ గతంలోనూ పలుమార్లు ప్రయత్నించి భంగపాటుకు గురైన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ పూర్తిగా భారత్‌లో అంతర్భాగమేనని, వాటిపై ఎవరూ జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని భారత్ ఇదివరకే దాయాదికి గట్టిగా చెప్పింది. పొరుగు దేశంతో తాము సాధారణ సంబంధాలనే కోరుకుంటున్నామని న్యూఢిల్లీ మరోసారి స్పష్టం చేసింది. అయితే ఆ బంధం కొనసాగాలంటే భీభత్సం, శత్రుత్వం లేని వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత ఇస్లామాబాద్‌పైనే ఉందని నొక్కి చెప్పింది.

# బాద్‌షా మేకప్‌రూమ్‌లో నక్కిఉన్న ఆగంతకులు

**ముంబయి, మార్చి 8:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ ఇంట్లోకి చొరబడిన ఆగంతకులు పోలీసులనుంచి తప్పించుకోవడంకోసం బాద్‌షా మేకప్‌రూమ్‌లోనే ఎనిమిది గంటలపాటు నక్కి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గత వారంలో కొందరు గుర్తుతెలీని వ్యక్తులు షారూక్‌ఖాన్ ఇంట్లోకి చొరబడ్డారు. ఇద్దరు యువకులు పఠాన్ సాహిల్ సలీమ్‌ఖాన్, రామ్ సరాఫ్ కుష్వాహాలుగా పోలీసులు వీరిని గుర్తించారు. గుజరాత్‌లోని బారుచ్‌ప్రాంతంనుంచి వచ్చినవీరు పఠాన్ హీరోను కలిసేందుకు వచ్చారు. అయితే సెక్యూరిటీ గార్డులు వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. చొరబాటుకు యత్నించిన అభియోగాలకింద వీరిపై ఐపిసి కింద కేసులునమోదుచేసారు. షారూఖ్‌ఖాన్ భవనంలోని మూడో అంతస్తులో ఉన్న మేకప్‌రూమ్‌లో వీరు దాక్కున్నట్లు గుర్తించారు. ఇద్దరు నిందితులు కూడా ఖాన్‌ను కలిసేందుకు ఆయన నివాసం మన్నత్‌లోకి చొరబడ్డారు. ఆయన మేకప్‌రూమ్‌లోకి వెళ్లి ఖాన్ వస్తాడని ఎనిమిది గంటలపాటు వేచి ఉన్నారు. తెల్ల వారుఝామున మూడు గంటలకు ప్రవేశించిన వీరిని పోలీసులు మరుసటిరోజు ఉదయం పదిన్నర గంటలకు పట్టుకున్నారు. బంగ్లా మేనేజర్ కల్లీన్ డి సౌజా మాట్లాడుతూ ఇద్దరి చొరబాటుపై ఫిర్యాదుచేసారన్నారు.

# అతివ ఆలోచన.. సంపన్న దేశాన్ని సృష్టించగలదు




**న్యూఢిల్లీ, మార్చి 8:** మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నప్పటికీ, లింగ సమానత్వం కోసం ఇంకా కృషి చేయాల్సిన అవసరముందని భారత ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్ము అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె దేశ మహిళలకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఆడపిల్లలు ఇంటికే కాదు, యావత్ దేఆనికి గర్వకారణమని తెలిపారు. అటు ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహా పలువురు రాజకీయ ప్రముఖులు కూడా సామాజిక మాధ్యమాల వేదికగా నారీశక్తిని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. నేడు మహిళలు అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. మునుపెన్నడూ లేని రికార్డులు సాధిస్తున్నారు. నాయకత్వ స్థానాల్లోనూ ప్రతిభ చాటుతున్నారు. వారి ఆలోచనలు, విలువలు, సంతోషకరమైన కుటుంబాన్ని, ఆదర్శవంతమైన సమాజాన్ని, సంపన్న దేశాన్ని తయారుచేయగలవు. లింగ సమానత్వం, మహిళా సాధికారత సాధించడానికి మనం ఇంకా కృషి చేయాల్సిన అవసరముంది. నాణ్యమైన విద్య ద్వారా మన ఆడ బిడ్డలను మరింత శక్తిమంతం చేసేందుకు దేశం కట్టుబడి ఉంది. మన ఆడపిల్లలు మన కుటుంబాలకు కాదు, యావత్ దేశానికే గర్వకారనం. అతివల భవిష్యత్తు మరింత సంతోషకరంగా ఉండాలని, వారు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నా అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. దేశ నారీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మన జీవితంలో అతివల సహకారాన్ని గుర్తించడానికి ఇది ఒక సందర్భం. మహిళా సాధికారతతోనే సమాజ సాధికారత. మెరుగైన ప్రపంచ నిర్మాణం కోసం మన సోదరీమణులు, కుమార్తెలకు అండగా నిలబడాలనే సంకల్పంతో ముందుకెళ్దాం అని ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన నారీ శక్తి సాధించిన విజయాలకు అభినందనలు. దేశ పురోభివృద్ధిలో మహిళల పాత్రకు మేం ఎంతో గర్విస్తున్నాం. మహిళా సాధికారత కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. నారీ శక్తికి యావత్ భారతం గర్విస్తోంది. దేశ నిర్మాణంలో వారి త్యాగాలు అనంతరం. వారి ధైర్యం, సాహసం, దృఢ సంకల్పం మనలో ఎంతో స్ఫూర్తి నింపుతుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ సెల్యూట్ అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

# ముంబయి తీరంలో నేవీ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

**ముంబయి, మార్చి 8:** భారత నౌకాదళానికి చెందిన తేలికపాటి హెలికాప్టర్ రోజువారి విధినిర్వహణలో ఉండగానే ఆకస్మికంగా విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో అత్యవసర ల్యాండింగ్ అయింది. అయితే హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ముగ్గురు నావికాదళ సిబ్బంది పైలట్లకు ఎలాంటిప్రమాదం లేదు. వెనువెంటనే నావికాదళం పెట్రోలింగ్ విమానం వారిని సురక్షితంగా బయటకి తరలించింది. వెంటనే విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో అల్లంత ఎత్తున ప్రయాణించే హెలికాప్టర్ వెంటనే దూసుకుంటూ సముద్రజలాల్లోకి వచ్చేసింది. జలాలపైనే తేలియాడేవిధంగా పైలట్ ప్రయత్నిస్తున్న తరుణంలో నౌకాదళం రక్షక వాహనం అక్కడికి చేరుకుని అందరినీ రక్షించింది. ఐఎన్ఎస్ శిక్రాలో నేవీ హెలికాప్టర్‌లోనే వారిని వైద్యపరీక్షలకు తరలించినట్లు తెలిపారు. ముగ్గురు ప్రస్తుతం ఎలాంటి హాని లేకుండా సురక్షితంగా ఉన్నారన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తునకు కూడా నౌకాదళం అధికారులు ఆదేశించారు. ముంబయి కోస్తా తీరప్రాంతంలో తరచూ నావికాదళం హెలికాప్టర్లు తనిఖీలకు గస్తీలు తిరుగుతుంటాయి. అదేపనిలో ఈ హెలికాప్టర్ చక్కర్లు కొడుతున్న సమయంలోనే విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. పైలట్ నేర్పుతో కొంతమేర ప్రమాదంనుంచి బయటపడినట్లు నావికాదళంప్రకటన విడుదలచేసింది.

# మనీష్ సిసోడియా హత్యకు కుట్ర: ఆప్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయి జ్యుడిసియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలుకు వెళ్లిన ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్య నేత మనీష్ సిసోడియా భద్రత విషయంలో ఆ పార్టీ నేతలు ఆందోళన వ్యకనతం చేస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన నేరస్తులను ఉంచే తీహార్ జైలుకు సిసోడియాను పంపించడంతో ఆయనభద్రత పట్ల ఆందోళన చెందుతున్నట్లు ఆప్ నేత సంజయ్‌సింగ్ పేర్కొన్నారు. మొదటి సారి ఖైదీని ఎవరినైనా అలాంటి నేరస్తుల మధ్య లోగడ ఉంచారా? అని ప్రశ్నించారు. విచారణలో ఖైదీని తీహార్‌జైలు ఒకటో సెల్‌కు పంపిచడం ఇదే మొదటిసారి అని ఆప్‌నేత సౌరభ్ భరద్వాజ్ అన్నారు. ఒకటో సెల్‌లో ప్రమాదకర నేరస్తుల మధ్య ఉంచినట్లు ఆరోపించారు. విచారణలో ఉన్న వ్యక్తిని సెల్ నంబర్‌లో ఒకటిలో ఉంచ లేదు. హత్యలకు పాల్పడినవారు అక్కడ ఉన్నారు. మనీష్ సిసోడియాకు విపాసన సెల్‌లో ఉంచాలని కోర్టు నుంచి ఆదేశాలున్నాయి. మేము రాజకీయ ప్రత్యర్థులం. కేంద్రం రాజకీయహత్య లకు పాల్పడుతుందా? అని సౌరభ్ పేర్కొన్నారు.

# ప్రపంచదేశాల్లో 68 కోట్లు దాటేసిన వైరస్ కేసులు

## 68.06 లక్షలకు చేరుకున్న మృతులు

జెనీవా, మార్చి 8: ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. బుధవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.09 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.06 లక్షలమంది చని పోయారు. మరో 40,518 మందిపరిస్థితి ఆందో ళనగా ఉంది. రికవరీలు 65.38 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.66 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.20 లక్షలమందిచనిపోయారు. మరో 6484 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.66 లక్షలమంది ఇప్పటికి మృత్యువుతోపోరాటంచేస్తు న్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.48 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 16.13 లక్షలమంది చనిపోయారు. మరో 7733 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.01కోట్లవరకూ నమోదుకాగా మరో 30.24 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తు న్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.46 కోట్లకుపైగా కేసులురాగా 15.37 లక్షలమంది చనిపోయారు. మరో 15,512 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.92 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవు తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.80 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,186 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.93 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదయి 2,58,603 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,62,747 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 26,221 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 1,39,703 మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

# మహిళాహక్కుల అణిచివేతలో ప్రపంచంలో అధ్వాన్నదేశం అఫ్ఘానిస్థాన్

## ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిషన్ నివేదిక



**ఐక్యరాజ్యసమితి,మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచదేశాల్లో మహిళల హక్కులనను హరించివేస్తున్న దేశాలపై ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగందృష్టిపెట్టింది. ప్రపంచ వ్యాప్తంగా మహిళా సంరక్షణలో అత్యంత అధ్వాన్నమైన దేశంగా ఆఫ్ఘనిస్తాన్‌ను పేర్కొంది. తాలిబన్లు పాలన చేపట్టిన తర్వాత మహిళలపై విధించిన ఆంక్షలు, ఉన్నతవిద్యపై నిషేధం, బురఖా ధారణ వంటివి అమలుచేస్తోంది. అంతేకాకుండా మహిళలు ఇల్లు విడిచి బయటకు రాకూడదన్న ఆంక్షలు కూడా అక్కడ ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి ఆఫ్ఘనిస్తాన్‌మిషన్ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటన విడుదలచేస్తూ ఆఫ్ఘన్‌లోని తాలిబన్ పాలకులు ఇప్పటికీ ఏకపక్ష విధానంతో మహిళలను చూస్తున్నారని, వారిని ఇంటికేపరిమితంచేస్తున్నారని వెల్లడించింది. మహిళా హక్కులపరంగాచూస్తే తాలిబన్ల పాలనలోని ఆఫ్ఘనిస్తాన్ ప్రపంచంలోనే అధ్వాన్నదేశంగా నిలుస్తోందని స్పష్టంచేసింది. ప్రజాబాహుళ్యంలోకి ఆఫ్ఘన్ మహిళలు, యువతులను రానీయడంలేదని, యుఎన్ మిషన్ ప్రతినిది రోజా ఒతున్‌బయేవా పేర్కొన్నారు. 2021 ఆగస్టులో పాలన పగ్గాలుచేపట్టినప్పటినుంచి ఆఫ్ఘన్‌లోని కొత్త నాయకులు బాలికలు, మహిళలకు ఉన్నతవిద్యను నిషేధించారు. జాతీయ, అంతర్జాతీయ ప్రభుత్వ,ప్రైవేటు సంస్థల్లో పనిచేయడాన్ని నిషేధించారు. తలనుంచి కిందిభాగంవరకూ కప్పుకునే తిరగాలని ఆదేశించారు. ఇళ్లనుంచి బయటకు రాకూడదని, ప్రభుత్వ నిర్ణయాల్లోకూడా వీరి పాత్ర ఉండకూడదని ఆంక్షలు విధించింది. అంతర్జాతీయ కార్మికసంస్థ గణాంకాలప్రకారం ఆఫ్ఘనిస్తాన్‌లో మహిళల ఉపాధి 25శాతం తగ్గింది. తాలిబన్లు తమ ఆంక్షలను సమర్థించుకుంటున్నారు. మహిళలకు ఒక డ్రెస్‌కోడ్ అవసరమని, ఇంజనలరింగ్, వ్యవసాయం చదివేవారికి కూడా ఈ డ్రెస్‌కోడ్ వర్తిస్తుందన్నారు. అయితే ఈ ఆంక్షలు తాత్కాలికమేనని చెపుతున్నారు. అయితే ఈ ఆంక్షలకారణంగా ఆఫ్ఘన్‌లో అనేకమంది మహిళలు యువతులు ఆత్మహత్యల పాలవుతున్నారు.

బాలికా వివాహాలు, నిర్ణీత వయసుకుముందే గర్భధారణ వంటివి కొనసాగుతున్నాయి. పేదరికం తాండవిస్తున్నది. గృహహింస, లైంగిక హింస మహిళలపై పెచ్చుమీరిందని సమితి మానవహక్కుల మిషన్ అభిప్రాయపడింది. తాలిబన్ పాలకులపై అమెరికా వీసా ఆంక్షలను కూడా ప్రకటించింది.

# భారత్‌లో అమెరికా రాయబారిగా గార్సెట్టి నియామకం

## సెనేట్ ఓటింగ్‌కు అధ్యక్షుడు బైడెన్ ప్రతిపాదన

**వాషింగ్టన్, మార్చి 8:** భారత్‌లో అమెరికా రాయబారిగా ఎరిక్ గార్సెట్టి నియామకానికి అమెరికా సెనేట్ ఆమోదం తెలపాల్సి ఉంది. అధ్యక్షుడు జోబైడెన్ లాస్ ఏంజెల్స్ మాజీ మేయర్ ఎరిక్ గార్సెట్టిని భారత రాయబారిగా నియమిస్తున్నట్లుప్రకటించారు.



అయితే ఆయన నియామకాన్ని సెనేట్ ఆమోదించాలిసన ఉంది. అయితే 52 ఏళ్ల గార్సెట్టిపై లైంగిక అనైతిక ప్రవర్తన వంటివి ఉన్నాయి. మేయర్ కార్యాలయంలోని సిబ్బందిపట్ల అనుచితంగా వ్యవహరించేవారన్న ఆరోపనలున్నాయి. భారత్‌లో గడచిన రెండేళ్లుగా అమెరికా రాయబారి పదవి ఖాళీగానే ఉంది. బైడెన్ యంత్రాంగం గత ఏడాది ఎలిజెబెత్ జోన్స్‌ను ఛార్జ్‌డి అఫైర్స్‌గా తాత్కాలికంగా నియామకంచేసారు. గార్సెట్టిని జోబైడెన్ గత 2021 జులైలోనే నియమించారు. అయితే ఆయన నియామకాన్ని సెనేట్ ఓటింగ్‌కెఉ తెచ్చారు. అధికార డెమొక్రాట్లు ఆయనకు సానుకూలంగా మెజార్టీ సభ్యులు రాలేదు. రిపబ్లికన్లు, మరికొందరు గార్సెట్టిపార్టీ ప్రతినిధులు ఆతని నామినేషన్‌ను తిరస్కరించారు. ప్రత్యేకించి లాస్‌ఏంజెల్స్ మేయర్ కార్యాలయ సిబ్బందిపై లైంగిక హింసకు పాల్పడిన ఆరోపణలే ఆయనకు అడ్డంకిగా మారాయి. ఆయనపై ఉన్న అనిశ్చితి తొలగిపోయినా కాంగ్రెస్‌ప్రతినిదుల సభ ఆమోఎదం పొందలేదు. బైడెన్ మరోసారి గార్సెట్టిని ఈ జనవరిలో ప్రతిపాదించారు. సెనేట్ విదేశీ వ్యవహారాలకమిటీ ఓటింగ్ విధిగా పూర్తిచేయాల్సి ఉంది. ఇప్పటివరకూ ఓటింగ్ వాయిదాపడుతూ వచ్చింది. రిపబ్లికన్ సెనేటర్ చక్ గ్రాస్లీ గార్సెట్టి నామినేషన్ స్తంభింపచేయడంలో కీలకంగా వ్యవహరించారు. సెనేట్‌సభ్యులు ఆతనికి వ్యతిరేకంగా ఓటువేయాలని కోరారు. మేయర్‌గా ఉన్న కాలంలో ఉన్న ఆరోపణలపై గార్సెట్టి ఉద్దేశ్యపూర్వకంగా తప్పించుకున్నారని ఆయన ఆరోపించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 326

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,88,693

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చ్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 326 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,88,693కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,54,842 మంది కోలుకోగా 3076 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,775కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,985కి చేరగా, 79,89,207 మంది వరకు కోలుకున్నారు.

# గ్యాస్ పైపులైన్‌ను ఉక్రెయిన్ మద్దతుదారులే పేల్చివేసి ఉండొచ్చు: అమెరికా

**వాషింగ్టన్, మార్చి 8:** జర్మనీ సహా ఇతర ఐరోపా దేశాలకు గ్యాస్ సరఫరా చేసే నార్డ్‌స్ట్రీమ్ పైపులైన్ పేల్చివేతపై అమెరికా సరికొత్త వాదనను తెరపైకి తెచ్చింది. తమకు వచ్చిన ఇంటెలిజెన్స్ ఆధారంగా ఉక్రెయిన్ అనుకూల గ్రూపు ఈ పని చేసి ఉండొచ్చని పేర్కొంది. అమెరికా దర్యాప్తు బృందాలు సంపాదించిన సరికొత్త ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది. ఈ దాడిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ లేదా ఆయన సహాయకుల హస్తం లేదని వెల్లడించింది. రష్యా నుంచి పశ్చిమ ఐరోపాలోని దేశాలకు అనుసంధానిస్తూ నిర్మించిన నార్డ్‌స్ట్రీమ్ గ్యాస్ పైపులైన్‌పై దాడి జరిగింది. దీనికి ఓ దేశం బాధ్యత తీసుకోలేదు. ఉక్రెయిన్ గత కొన్నేళ్లుగా ఈ గ్యాస్ పైపులైన్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ వస్తోంది. ఈనేపథ్యంలో కీవ్ హస్తం ఉండొచ్చన్న అనుమానాలు వెల్లడైనా, ఆ తర్వాత ప్రభుత్వం, సైన్యం తమకు సంబంధం లేదని వెల్లడించాయి. ఆ తర్వాత ఏకంగా అమెరికా ప్రత్యేక దళాలే ఈ గ్యాస్ పైపులైన్‌ను పేల్చివేశాయని, తద్వారా ఐరోపా రష్యాపై ఆధారపడే పరిస్థితి నుంచి దూరం చేసిందని ప్రముఖ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ సిమోర్ హెర్ష్ కొన్నాళ్ల కిందట ఓ కథనం విడుదల చేశారు. దీనికి అప్పట్లో అమెరికా ఖండించింది. తాజాగా అమెరికా సరికొత్త ఇంటెలిజెన్స్ రిపోర్టులో పుతిన్ వ్యతిరేకులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు వెల్లడించారు. కానీ, వారెవరనే విషయాన్ని పేర్కొనలేదు. తమ వద్ద ఉన్నది ఎటువంటి ఇంటెలిజెన్స్ సమాచారమో వివరించేందుకు అమెరికా నిరాకరించింది. ఉక్రెయిన్‌తో సంబంధం ఉన్న పరోక్ష దళాలు దీనిలో పాల్గొన్నాయని మాత్రం వెల్లడిస్తోంది. వాస్తవానికి ఈ గ్యాస్ పైపులైన్‌పై దాడి జరిగిన సమయంలో తొలుత రష్యానే ఈ పనిచేసి ఉంటుందని అమెరికా సహా పలు దేశాలు అనుమానాలు వ్యక్తం చేశాయి. కానీ తాజాగా రష్యా ప్రభుత్వానికి ఈ దాడితో సంబంధం ఉందనడానికి ఎటువంటి ఆధారాలు లభించలేదని అమెరికా అధికారులు వెల్లడించారు. మరోవైపు అమెరికా లేదా బ్రిటన్ జాతీయులకు ఈ దాడితో ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. మాకు ఎలాంటి సంబంధం లేదు: ఉక్రెయిన్ నార్డ్‌స్ట్రీమ్ పైపులైన్ పేల్చివేతలో తమ అనుకూల గ్రూపు హస్తం ఉందని అమెరికా మీడియాలో విడుదలైన నివేదికలపై ఉక్రెయిన్ స్పందించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడి సలహాదారు దీనిపై స్పందిస్తూ మా ప్రభుత్వంపై వచ్చే కుట్ర కోణాలను తెలుసుకోవడాన్ని ఎంజాయ్ చేస్తాను.



# సీమలో డబ్లింగ్ రైలు మార్గం పనులు

## పలు రైళ్ల రద్దు.. మరికొన్ని పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, మార్చి 8 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, డోన్-నంద్యాయ సెక్షన్‌లోని బేతంచెర్ల-రంగాపురం-మల్కాపురం రైల్వేస్టేషన్ల మధ్య తాజాగా నిర్మిస్తున్న 25.5 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గంపనులు వేగం పుంజుకున్నాయి. దీంతో ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల రాకపోకలకు ప్రస్తుతం బుధవారం నుంచి ఈ నెల 20 వరకు అంతరాయం ఏర్పడింది. కర్నూలు నుంచి నంద్యాల వెళ్లే నెంబర్ 06499 ప్రత్యేక పాసింజర్ రైలును బుధవారం నుంచి ఈ నెల 19 వరకు, నంద్యాల నుంచి కర్నూలు వెళ్లే నెంబర్ 07498 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసును ఈ నెల 09 నుంచి 20 వరకు పూర్తిగా రద్దు చేశారు. అలాగే గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 బుధవారం నుంచి ఈ నెల 19 వరకు, డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ఈ నెల 9 నుంచి 20 వరకు పాక్షజకంగా రద్దుచేశారు. వీరితోపాటు గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను బుధవారం నుంచి ఈనెల 19 వరకు, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 9 నుంచి 20 వరకు నంద్యాల-కాచిగూడ-నంద్యాల మధ్య, గుంటూరు నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17253 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 09 నుంచి 20 వరకు, సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17254 ఎక్స్‌ప్రెస్ రైలును బుధవారం నుంచి ఈ నెల 19 వరకు గుంటూరు-డోన్-గుంటూరుల మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం బేతంచెర్ల-రంగాపురం-మల్కాపురంల మధ్య జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనులను ఈ నెల 25 నాటికి పూర్తి చేసి, 26 నుంచి నూతనంగా నిర్మించిన డబ్లింగ్ రైలు మార్గం గుండా రైళ్లను నడపుతున్నట్లు రైల్వే అధికార వర్గాల సమాచారం.

# 719 గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుతున్న ఆర్డిటి



సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌డిటి మహిళా డైరెక్టర్ విశాల ఫెర్రర్

## మార్చి 3 నుంచి 24 వరకు 719 గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా నిర్వహించే కార్య కలాపాల్లో 56,016 పాల్గొన్న మహిళలు

**అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 38 ప్రాంతాల్లోని 719 గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆర్డిటి నిర్వహిస్తోంది. మార్చి 3న ప్రారంభమైన ఈ వేడుకలు మార్చి 24 వరకు జరుగుతాయి. ఈ వేడుకల్లో భాగంగా కష్ట పరిస్థితులను ఎదుర్కొని కూడా, ఆదాయ పెంపుదల కార్యక్రమాల్లో, తమ అనుదిన జీవితాల్లో రాణించిన వివిధ మహిళలను సంస్థ అభినందిస్తోంది. స్వయం సహాయక బృందాల, గ్రామస్తుల సారథ్యంలో, బహిరంగ ప్రదర్శనలు, చర్చలు, మహిళలకు సంబంధజంచిన వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కేవలం మహిళా దినోత్సవాల్లో మాత్రమే కాక, జీవితకాలమంతటా మహిళలను గౌరవించి, అందరినీ సమానంగా చూడటం ద్వారా, బాధ్యతా యుతంగా ప్రవర్తించమని అందరినీ ఈ మహిళా దినోత్సవ వేడుకలు ప్రబలంగా కోరుతున్నాయి. తమను, పరిసరాలను అందరూ చూసి నేర్చుకునే విధంగా ఆదర్శప్రాయంగా ఉండాలని ప్రబోధిస్తున్నాయి. చోళసముద్రంలో జరిగిన వేడుకల్లో తన సందేశమిస్తూ, మహిళా సాధికారత సంచాలకులు (డైరెక్టర్) విశాల ఫెర్రర్, చుట9ట్టూ ఉన్న మహిళలను బలపరిచే సామర్థ్యం మనలో ప్రతి ఒక్కరికీ ఉంది. వారి ఆశలను, కలలనూ మనం వాస్తవంగా మార్చాలి. అందుకే, ఒక మహిళ సాధికారతతో మనం తోడ్పడినప్పుడు, తద్వారా కమ్యునిటీలను (సమూహాలను)దేశాలనే మనం సశక్తులను చేస్తున్నామని మనం చెబుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఇంతమంది మహిళల సమ్మేళనం చూసి సంతోషిస్తున్నాను. మహిళా శక్తిని కొనియాడటానికి విభిన్న తరాల వారు కలిసి రావడం నిజంగా అద్భుతం అని ఉరవకొండ ప్రాంతీయ సంచాలకుడు (రీజనల్ డైరెక్టర్)కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చోళ సముద్రం గ్రామం మహిళా నాయక సంఘం (నెట్‌వర్క్) సభ్యురాలు నాగమణి, గతంలో మేము ఇంత ఉత్సాహంగా లేము. ఇప్పుడు నా కమ్యునిటీ (సమూహం), పక్షాన నేను బటికి పోతున్నందు వల మహిళలు కలిసి వచ్చినప్పుడు అది మరిన్ని అవకాశాలకు, మరింత ఆత్మ విశ్వాసానికి దారితీస్తుందని నేను గ్రహించాను అని చెప్పారు. చోళసముద్రం గ్రామంలో 150 కుటుంబాలకు చెందిన 142 మంది మహిళలు వివిధ క్రీడలూ, కార్యకలాపాల్లో పాల్గొన్నారు. వాటిలో ఆటలు, నృత్యాలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై, మహిళల సాధికారత ప్రాముఖ్యతపై లఘు నాటికలూ ఉన్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో ఇటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. 1969 నుంచి పిల్లలు, మహిళల, వైకల్యం గల వ్యక్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో భారతదేశ గ్రామీణ కమ్యునిటీ (సమూహాల) జీవన నాణ్యత మెరుగుదల కోసం పని చేస్తున్న ఒక ప్రభుత్వేతర సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డిటి). నాణ్యమైన విద్య, ప్రాథమిక ఆరోగ్య సేవలు అండ్ ఆసుపత్రులు, గృహ నిర్మాణం, వసతుల కల్పన, మరింత ఆరోగ్యకరమైన పార్యవరణం, వీటన్నింటితో కూడిన సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను ఆర్డిటి అమలు చేస్తోంది. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభకు సానబెడుతున్నది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలోని 3700కుపైగా గ్రామాల్లో ఆర్డిటి పని చేస్తోంది. అవసరమైతే, మరిన్ని వివరాల, ఇంటర్వ్యూల, దృశ్య శ్రవణ సామగ్రి కోసం లేదా సందేహ నివృత్తి కోసం మేనేజర్ ఎర్నెస్ట్ అభిషేక్ 9487904247 సంప్రదించాలని తెలియజేశారు.

# షార్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**శ్రీహరికోట (తడ), మార్చి 8 ప్రభాతవార్త** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమాన్ని తమిళనాడులోని కోయంబత్తూరు ఆర్ట్స్ అండ్ సైన్స్ పిఎస్‌జి కాలేజి రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ జయంతశ్రీ బాలకృష్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి తల్లి తమ బిడ్డకు చిన్నప్పటి నుంచే స్త్రీని గౌరవించడం నేర్పించాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలకు అవగాహన కల్పించాలని వారి హక్కులు తెలియజేయాలని చెప్పారు. చక్కటి మైండ్‌సెట్‌తో పిల్లలను పెంచినప్పుడు తమ ఇంటితో పాటు దేశాభివృద్ధికి దోహదపడతారని జయంతశ్రీ బాలకృష్ణన్ పేర్కొన్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, అసోసియేట్ డైరెక్టర్ ఆర్.వెంకటరామన్, కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ ఆర్.సెంథిల్‌కుమార్ తదితరులు మాట్లాడారు.



# జగ్గయ్యపేటలో గంజాయి అమ్ముతున్న నలుగురు అరెస్ట్

**జగ్గయ్యపేట, మార్చి 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో గంజాయి అమ్ముతున్న నలుగురు నిందితులను పోలీసులు బుధవారం అరెస్ట్‌చేశారు. జగ్గయ్యపేట పట్టణశివారులోని తొర్రగుంటపాలెంను కేంద్రంగా చేసుకుని జగ్గయ్యపేట ప్రాంతవాసులు గంజాయి రవాణా, అమ్మకాలు చేస్తూ పోలీసులకు దొరికిపోయారు. నిందితుల నుండి దాదాపు 800 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. సిఐ అడపా నాగమురళి ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ బి వెంకట రామారావు స్పెషల్ టీమ్‌తో చాకచక్యంగా నిందితులను అదుపు లోకి తీసుకున్నారు. సిఐ నాగమురళి తెలిపిన వివరాల ప్రకారం నిందితులు కొడాలి రాజశేఖర్, కాకాని సాయి, బాలనీ సాయి గోపాలరెడ్డి, తుమ్ము లోకేష్ హైదరాబాద్ నుండి జగ్గయ్యపేటకు గంజాయి రవాణా చేస్తున్నారు. ఈక్రమంలో అందవచ్చిన విశ్వసనీయ సమాచారంతో పట్టణ శివారులోని బైపాస్ రోడ్‌వద్ద నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుండి గంజాయి స్వాధీనపర్చుకున్నారు. అనంతరం తహసీల్దార్ నాగరాజు సమక్షంలో హాజరుపరి చ తదుపరి రిమాండ్‌కు తరలించారు.

# ఎంతో మంది మహిళలకు పసుపు కుంకాలు లేకుండా చేసిన చరిత్ర వైఎస్సార్సీది

- మహిళలపై జరుగుతున్న నేరాల మీద కూడా పోలీసుల స్పందన సరిగా లేదు
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రిపరిటాల సునీత




**అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో** తనలాంటి ఎంతో మంది మహిళలకు పసుపు కుంకాలు లేకుండా చేసిన చరిత్ర వైసిపి నాయకులదని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అంర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ఉద్వేగ భరితంగా మాట్లాడారు. అనంతపురంలోని కళ్యాణదుర్గం బైపాస్‌లో ఉన్న రజాక్ ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర య్యలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు చెందినటువంటి ముఖ్యమైన మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతను మహిళా నాయకురాళ్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. మహిళలు ఈ రోజు అన్ని రంగాల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలకు ఆ రోజుల్లోనే సమాన ప్రాధాన్యం ఇవ్వాలని వారికి సింహభాగం ఫలాలు అందే విధ:గా చేసిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఆ తర్వాత తెలుగుదేశ పార్టీ అధినేత చంద్రబాబు కూడా మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తూ వచ్చారన్నారు. ఇటీవల వైసీపీ ఆకతాయిలు పరిటాల రవిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల పరిటాల సునీత తీవ్రంగా స్పందించారు. పరిటాల రవి గురించి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మరోవైపు పోలీసులు ఇలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నా వారి మీద ఎలాంటి చర్యలు తీసుకోరని మాలాంటి వారు సమావేశాన్ని నిర్వహించుకుంటే అడ్డుకుంటారని విమర్శించారు. ముఖ్యమంత్రి ఇంటి సమీపం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై నేరాలు జరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదని అలాంటప్పుడు నేరస్తుల్లో ఏం భయం ఉంటుందని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పూర్తిగా అన్యాయం జరుగుతోందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో అమలయ్యే అనేక సంక్షేమ కార్యక్రమాలు, ఇప్పుడు ఒకటి కూడా అమలు కావడం లేదని అన్నారు. జాకీ పరిశ్రమ రాప్తాడు నియోజకవర్గంలో వచ్చి ఉంటే సుమారు 6వేల మందికి ఉపాధి లభించేదన్నారు. కానీ ఎమ్మెల్యే సోదరుల బెదిరింపుల వల్ల ఆపరిశ్రమ పోయిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి ఉంటేనే మహిళలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మహిళా లోకం ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలని పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.

# ఇంద్రకీలాద్రిపై మహిళా దినోత్సవం

**ఇంద్రకీలాద్రి, మార్చి 8, ప్రబాతువార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై స్త్రీ శక్తికి ప్రతీకగా కొలువైన అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ సన్నిధిలో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంభను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఆ క్రమంలో కమిటీ సభ్యులు జివిఎల్‌ఆర్ కుమారి, ఆలయ ఈఈ లింగం రమాదేవి ఏఈవో పి.సుధారాణి, పర్యవేక్షకులు లక్ష్మీ ప్రసన్న, హేమ దుర్గాంబ, ఆలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, భారతీయ మహిళా మండలి ప్రెసిడెంట్ ఉమా శ్రీనివాస్, సెక్యూరిటీ సిబ్బంది, శానిటేషన్ మహిళా సిబ్బంది, పలువురు మహిళలు మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు అందచేసుకున్నారు. అలాగే ఆలయ కార్య నిర్వాహణలో ప్రత్యేక గుర్తింపుగా సేవలందించిన ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ'ను ఆలయ సెక్యూరిటీ, శానిటేషన్ మహిలా సిబ్బంది శాలువతో సత్కరించారు. మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళలకు ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంభ అభినం దనలతో పాటు ధన్యవాదములు తెలియచేశారు.


ఆలయ ఇఒను సత్కరిస్తున్న ఆలయ చైర్మన్

- నిత్యాన్నదానపథక విరాళం : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు దుగ్గిరాల మండలం గొడ వర్రు అగ్రహారం'కు చెందిన జెహెచ్‌పిఆర్ఎస్ వెంకటేష్ జంధ్యాల రూ.1,00,001/-లు మరియు వారి కుటు ంబం తరపున రూ.1,00,001/-లు విరాళాన్ని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేద పండితులు వేదాశీర్వచనం చేయగా శేషవస్త్రం, ప్రసాదము అందచేశారు.

# సాగునీటి కష్టాలు తీర్చాలని తెలంగాణ ఎన్‌ఎస్‌పిసిఇకి వినతి

**జగ్గయ్యపేట, మార్చి 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట, నందిగామ సాగర్ ఆయకట్టు చివరి భూములకు డివిఆర్ బ్రాంచికెనాల్ ద్వారా సాగునీరు అందించి మొక్కజొన్న, మిరప, పైర్లకు నీటి ఎద్దడి నివారించటంలో సహకరించాలని కోరుతూ బుధవారం టిడిపి జాతీయ కోశాధికారి-మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పలువురు రైతులు, టిడిపి నాయకులతో కలిసి తెలంగాణా రాష్ట్రంలోని ఖమ్మంకు వెళ్లి చీఫ్ ఇంజనీర్‌కు వినతిపత్రం సమర్పించారు. సాగునీటి కొరతతో పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని, ఆయకట్టులోని రైతుల పంటలను రక్షించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు గడ్డం హుస్సేన్, వడ్లమూడి రాంబాబు, కానూరి కిషోర్, ఉయ్యూరి అప్పారావు, జామ ఆనందరావు, చిట్టూరి రమేష్, పెద్ది రామారావు, కర్రి చిన్నా, నరమనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనలో రైతులకు అన్యాయం జరుగదని, రైతు పక్షపాతిగా జగనన్న అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్ఎస్‌పి కార్యాలయ ఆవరణలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల్వ పరిధిలోని నందిగామ, దాములూరు మేజర్ల పరిధిలోని రైతులు సాగునీటికి గురించి అధైర్యపడవలసిన అవసరం లేదన్నారు. సాగునీటిపై ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సిఎం జగన్మోహనరెడ్డి, తెలంగాణా సిఎం కెసిఆర్‌లతో ప్రత్యేకంగా మాట్లాడి సమస్య పరిషా ్కరానికి కృషిచేశారన్నారు. గత నెల 20వ తేదీన పశ్చిమకృష్ణ ఎమ్మెల్యేలతో కలెక్టర్ అధ్యక్షతన ఈసమస్యపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించటం జరిగిందన్నారు. అలాగే జిల్లా పరిషత్ సమావేశంలో కూడా సాగునీటి విషయమై సమీక్షించారన్నారు. గత సంవత్సరం అక్టోబర్ నెలలో నాగార్జున సాగర్‌కు 35 కిలోమీటర్ల దూరంలోని హాలియా వద్ద గండి పడటం వలన దాన్ని తాత్కాలికంగా మట్టితో పూడ్చినందున కాల్వకు తక్కువ మొత్తంలో నీటిని విడుదల చేస్తుండటం వలన సమస్య వచ్చిందన్నారు. పాలేటి రిజర్వాయర్‌కు సాగర్ నుండి 11 వేల క్యూసెక్కుల నీరు రావాల్సివుండగా నేడు 8 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదలచేస్తున్నారని వివరించారు.
దీని ఫలితంగా పాలేటి నుండి దిగువకు 5 వేల క్యూసెక్కులకు బదులు 3 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారన్నారు. చెర్వుమాధవరం ట్యాంక్‌కు 550 క్యూసెక్కులు రావాల్సివుండగా కేవలం 300ల నుండి 400ల క్యూసెక్కుల నీటిని విడుదలచేస్తున్నారని తెలిపారు. ఏదిఏమైనా ఉదయభాను కృషిచేసి రేపటి నుండి 9 రోజులపాటు నీటిని చివరి భూముల వరకు అందించటం జరుగుతుందని స్పష్టంచేశారు. కాగా సమావేశంలో మాజీ డిసి అధ్యక్షులు గుంటుపల్లి వాసు, మండల వ్యవసాయ కమిటి చైర్మన్ సామినేని లక్ష్మీనారాయణ, ఇఇ శ్రీనివాసు, ఎంపిపి అధ్యక్షులు మార్కపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.


సాగునీటి సమస్యలపై ఎన్‌ఎస్‌పి సిఇ కి వినతిపత్రం అందజేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి-మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

# ముంబైలో బాలల కిడ్నాప్ జగ్గయ్యపేటలో అమ్మకాలు

## -మహారాష్ట్ర పోలీసుల నేరపరిశోధనలో నలుగురు బాలలు గుర్తింపు

**జగ్గయ్యపేట, మార్చి 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ముంబైలో కిడ్నాప్ అయిన బాలల అమ్మకాల వ్యవహారం బుధవారం కలకలం రేపింది. నాలుగు రోజుల క్రితం ఒక బాలుడి గురించి మహారాష్ట్ర పోలీసులు జగ్గయ్యపేటకు వచ్చి ట్రేస్‌చేసి బాలుడిని తీసుకువెళ్ళారు. అయితే విజయవాడ కేంద్రంగా కిడ్నాపర్ల గ్యాంగ్ బాలలను సంతానం లేని కుటుంబాలకు అమ్మకాలు చేసినట్లు తేలింది. లక్ష నుండి రూ.3 లక్షల వరకు బేరంపెట్టి బాలలను అమ్మకాలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. బుధవారం మహారాష్ట్ర పోలీసులు జగ్గయ్యపేటకు వచ్చి స్థానిక పోలీసుల సహకారంతో ముగ్గురు కిడ్నాప్ అయిన బాలలను గుర్తించి వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, విచారించి తీసుకువెళ్ళారు. సేకరించిన సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, గుజరాత్, మహారాష్ట్రలలో పిల్లల కిడ్నాప్‌ను ఒక ముఠా చేస్తోందని మహారాష్ట్ర పోలీసులు గుర్తించారు. తీగలాగితే డొంకంతా కదిలినట్లు ఇప్పటికి మహారాష్ట్ర పోలీసులు పది మందిని అరెస్ట్‌చేశారు. విజయవాడకు చెందిన నర్సు శ్రావణి ద్వారా జగ్గయ్యపేటకు చెందిన శిల్ప నలుగురు పిల్లలను అమ్మకాలు జరిపినట్లు తేల్చారు. దాదాపు 8 నెలల క్రితం కిడ్నాప్‌చేసిన బాలుడిని ఇక్కడ సంతానం లేకి ఒక కుటుంబానికి అమ్మారు. వత్సవాయి మండలంలోని దేచుపాలెం గ్రామంలో ఇద్దరు పిల్లలను అమ్మారు. జగ్గయ్యపేట పట్టణంలోని బ్రాహ్మణ బజార్‌లో ఒక బాలుడిని కనుగొన్నారు. బుధవారం జరిపిన పరిశోధనలో జగ్గయ్యపేట నుండి ముగ్గురు బాలలను గుర్తించారు. నిందితులు శ్రావణి, శిల్పలను మహారాష్ట్ర పోలీసులు అదుపులోకి తీసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అనాధ బాలలను కొనుక్కొని పెంచుతున్నామని బాలలను కొనగోలు చేసిన కుటుంబాల వారు కిడ్నాప్ కలకలం గురించి తెలుసుకుని హతాసులయ్యారు. గుజరాత్‌కు చెందిన సంగీత అనే మహిళతో పరిచయం పెంచుకున్న విజయవాడ నర్సు శ్రావణి పిల్లలను ఎన్‌టిఆర్ జిల్లాలో అమ్మకాలు చేస్తున్నట్లు దర్యాప్తులో గుర్తించిన పోలీసులు నేరపరిశోధన వేగవంతంచేసి గుట్టు రట్టుచేశారు.


కిడ్నాప్‌కు గురైన బాలుడు

# ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు స్వచ్ఛతా అవార్డు

## ఆసియా పసిఫిక్ రీజియన్‌లో ఉత్తమం

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఢిల్లీ ఎయిర్‌పోర్టు అత్యంత పరిశుభ్రమైన ఎయిర్‌పోర్టుగా గుర్తింపును సాధించింది. ఎయిర్‌పోర్టు కౌన్సిల్ ఇం టర్నేషనల్ ఈమేరకు వార్షిక సర్వీస్ క్వాలిటీ అవార్డును ప్రకటించింది. ప్యాసింజర్ సర్వేల ఆధారంగా ఎయిర్‌పోర్టులకు ఎసిఐ రేటింగ్ ఇస్తుంది. కస్ట మర్ల సంతృప్తిని బేరీజువేస్తుంది. మొత్తం 30పారామీటర్లను వేదికగా చేసుకుని ప్రయాణీకులకు ఎయిర్‌పోర్టు అనుభవంపై ఆరాతీస్తుంది. ఎసిఐ ప్రకారం 144 అవార్డులను 75ఎయిర్‌పోర్టులకు అందినట్లు తేలింది. సుమారుగా 4.65 లక్షల మంది ప్రయాణీకులను సర్వేచేసి అభిప్రాయాలను సేకరించింది. ఎయిర్‌పోర్టుల పరిమాణం, ప్రాంతీయత, మరో నాలుగు కొత్తకేటగి రీలను కూడా ప్రవేశపె ట్టారు. సిబ్బంది అంకితభావం, సులువైన ఎయిర్‌పోర్టుప్ర యాణం, అత్యంత వినోదభరితమైన ఎయిర్‌పోర్టు, పరిశుభ్రమైన ఎయిర్‌పోర్టు కేటగిరీలను ఎసిఐ ప్రకటించింది.

# బస్సుల్లో మహిళలకు కర్ణాటక ఆర్టీసీ ఉచిత ప్రయాణం

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పిం చింది కర్ణాటక ఆర్టీసీ. మహిళా దినోత్సవం రోజు బుధవారం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇదే మొదటిసారి. ప్రధానంగా కర్ణాటక రాజధాని బెం గుళూరులో బెంగుళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బీఎంటీసీ) మహిళలకు సాధారణ బస్సులతో పాటు, నగర పరిధిలోని ప్రీమియర్ ఏసీ బస్సులోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించింది. మహి ళలు ఏ బస్సులోనైనా ఉచితంగా ప్రయాణించవచ్చని బీఎంటీసీ ప్రకటించింది. మహిళలు ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ వాడే బదులు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు సర్వీ సు వాడాల్సిందిగా బీఎంటీసీ అధికారులు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు.

# కవితను చూసి తెలంగాణ సిగ్గుతో తలవంచుకుంటోంది: ఎంపి అరవింద్

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** తెలంగాణ మొదటి, ఇటీవలం ఉద్యమంలో ఎవరికి తలవంచలేదని, కానీ ఇప్పుడు మీ ప్రమేయం చూసి దేశం ముందు సిగ్గుతో తెలంగాణ తలవంచుతోందని ఎంపి అరవింద్ అన్నారు. బుధవారం ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు జారీ చేయడంపై ఎంటి అరవింద్ ట్వీట్టర్ వేదికగా పలు వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ ప్రభుత్వం 2014-2018 వరకు ఒక్క మహిళా కూడా మంత్రిగా లేదన్నారు. అప్పుడు నిజామబాద్ నుంచి ఎంపిగా ఉన్న కవిత పార్టీలో ఆధిపత్యానికి స్పష్టమైన కారణాల వల్ల మహిళలకు కేబినెట్‌లో అవకాశం లేదన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థి చేతిలో ఓడిపోయి, ఆ తరువాత నెపోటిజం కోటాలో కవిత ఎమ్మెల్సీ అయ్యారన్నారు. ఇప్పుడు ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలకకుట్రదారుగా రూపుదిద్దుకున్న తరువాత మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడాలని ఆమె హఠాత్తుగా భావించడం, ప్రజల దృష్టిని మరల్చడానికి ఆమె చేరిన వ్యర్థప్రయత్నం మాత్రమే అన్నారు.

## దర్యాప్తు సంస్థలకు, బిజెపికి ఏం సంబంధం?

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబంలో ఎవరిపై ఆరోపణలు వచ్చినా అది మొత్తం తెలంగాణ సమాజంపై వచ్చినట్లు చిత్రీకరించడం సబబుకాదని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కవితకు నోటీసులు వస్తాయని ముందే తెలిసి, మహిళా చట్టంపై ధర్నా అని కొత్త రాగం అందుకున్నట్లు ఉం దన్నారు. దర్యాప్తు సంస్థలు వారి పని వారు చేసుకుంటారని, దానికి బిజెపికి ఏమీ సంబంధం ఉండదన్నారు. కక్షసాధింపు చర్యలకు మీరు పాల్పడుతారు కాబట్టి అందరూ మీ లాగే ఉంటారని అను కుంటున్నారా? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో దర్యాప్తు సంస్థలు నమోదు చేసిన కేసులు అన్ని కక్ష సాధింపేనా అని అన్నారు.

## 250 మంది హోంగార్డులను విధుల్లోకి తీసుకోవాలి

### సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలో ఆర్డర్ కాపీ లేదని 250 మంది హోంగార్డులను తొలగించారని, వారిని విధుల్లోకి తీసుకోవాలని సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. తొలగించిన నాటి వరకు వారు 10 సంవత్సరాలు వివిధ జిల్లాలో హోంగార్డులుగా విధులు నిర్వహించారన్నారు. ఆర్డర్ కాపీ లేదని విధుల నుంచి తొలగించడం దారుణం అన్నారు. 10 సంవత్సరాల నుంచి ఉద్యోగాలు లేక వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ ఈ 250 మందిని విధుల్లోకి తీసుకుంటామని అసెంబ్లీలో హామీ ఇచ్చా రన్నారు. కానీ వారిని విధుల్లోకి తీసుకోవడంలో జాప్యం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 250 హోంగార్డులను విధుల్లోకి తీసుకుంటామని మాట ఇచ్చారని, వారిని తీసుకోవాలన్నారు. కేబినెట్ సమావేశంలో ఈ 250 మందిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్‌లో మహిళలకు ప్రాధాన్యత లేదు

### టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌లో మహిళలకు ప్రాధాన్యత లేదని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి అన్నారు. బిఆర్ఎస్ (అప్పుడు టిఆర్ఎస్ పార్టీ) పార్టీలో 2014 నుంచి 2018 వరకు మహిళలకు పార్టీ పదవి కానీ మంత్రి పదవి కానీ ఇవ్వలేదన్నారు. ఇదేనా మీ మహిళా ప్రాధాన్యత అంటూ ప్రశ్నించారు. సోనియాగాంధీ ఎక్కువ కాలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా పనిచేశారన్నారు. అదేవిధంగా యుపిఎ చైర్ పర్సన్‌గా పని చేసిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇందిరాగాంధీ, ఏఐసిసి అధ్యక్షురాలు, భారత ప్రధానిగా పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ అత్యున్నత పదవిని అధిరోహించారన్నారు.

## మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది, ప్రభుత్వాలది అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజీవ్‌గాంధీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడంవల్ల ఎంతోమంది మహిళలు రాజకీయంగా చైతన్యవంతులు అయ్యారన్నారు. సాంకేతిక రంగంలో మహిళలు అభివృద్ధి చెందడం వారి కాళ్ల మీదవాళ్లు నిలబడగలుగుతున్నారంటే అది రాజీవ్‌గాంధీ కృషి ఫలితమేనన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ రాహుల్‌గాంధీని నక్సలైట్ భావాలు ఉన్నాయని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ దేశాన్ని ఐక్యం చేయడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీది శాంతియుత విధానం, సిద్ధాంతం అన్నారు. కవితకు ఈడి నోటీసులపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో తాను ఎలాంటి కామెంట్స్ చేయలేన్నారు. గతంలో టిడిపిలో ఉన్న సుజనాచౌదరి లాంటి వారికి ఇలాంటి నోటీసులు ఇచ్చారన్నారు. బిజెపిలో జాయిన్ అవ్వగానే వారిని ఏమైందో అందరికి తెలుసునన్నారు. బిజెపిరాజకీయం కోసం ఏమైనా చేస్తుందన్నారు. ప్రతిపక్షాలపై ఈడి, సిబిఐ దాడులు బిజెపికి అలవాటే అన్నారు.

## ఇడి, సిబిఐ, ఐటి కేంద్రం చేతుల్లో కీలుబొమ్మలు

### తెలంగాణలో బిజెపి ఆటలు సాగవు: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** ఇడి, సిబిఐ, ఐటి వంటి దర్యాప్తు సంస్థలు కేంద్రం చేతిలో కీలుబొమ్మలుగా మారాయని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులపై మంత్రి స్పందించి మీడియాతో మాట్లాడారు. కేంద్ర సంస్థలన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ దుర్వినియోగం చేస్తుందన్నారు. వాటిని ఉపయోగించి ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. విపక్షాలను నిలువరించేందుకు నాయకులను బ్లాక్ మెయిల్ చేసేందుకు కేంద్ర వ్యవస్థలైన సిబిఐ, ఈడి, ఐటిలను బిజెపి వాడుకుంటుందన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల కోరుతూ ఈనెల 10వ తేదిన ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష చేయాలని నిర్ణయించారని, ఈ నేపథ్యంలో నోటీసులు జారీ చేయడం బిజెపి కక్ష సాధింపు రాజకీయాలకు ఇది నిదర్శనం అన్నారు. తెలంగాణలో బిజెపి ఆటలు సాగవని, సిఎం కెసిఆర్ ఎవరికీ తలవంచే రకం కాదని స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేశారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను బిఆర్ఎస్ పార్టీ ఎండగడుతున్నందుకే ఎమ్మెల్సీ కవితకు నోటీసులు ఇచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం ప్రతిపక్ష నాయకులను టార్గెట్‌గా చేసుకుని కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తున్నారు. మరి బిజెపి నేతలపై ఎందుకు దాడులు జరగడం లేదని, వారందరూ నీతిమంతులేనా అని ప్రశ్నించారు.

## ఎమ్మెల్సీ కవితకు ఇడి నోటీసులు కక్ష సాధింపే: మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు ఇవ్వడం ఒక కక్ష సాధింపు చర్య అని, ఇది దుర్మార్గపు చర్య అని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. బుధవారం మేయర్ మాట్లాడుతూ లిక్కర్ స్కాం పేరుతో బిజెపి నాటకాలు ఆడుతుందన్నారు. మోడీ విధానాలను ఎమ్మెల్సీ కవిత దారుణంగా ఉన్నాయన్నారు. బిజెపి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను వేధించేందుకు వాడుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. కవిత బిఆర్ఎస్ పార్టీ విస్తరణలో క్రియాశీలంగా ఉన్నందుకే బిజెపి కక్ష కట్టిందన్నారు. సిబిఐ, ఈడిల విచారణ తీరు సరిగా లేదని, తప్పుడు కేసులు బనాయిస్తున్న బిజెపికి తెలంగాణలో తగిన గుణపాఠం చెబుతుందని, కవితకు అండగా ఉంటారన్నారు. ఢిల్లీలో మహిళ హక్కుల రక్షణకు, రిజర్వేషన్లపై ఉద్యమిస్తున్న సమయంలో ఇటువంటి చర్యలు దురదృష్టకరమన్నారు.

# వైద్యరంగానికి పెద్దపీట: మంత్రి కెటిఆర్



బుధవారం వరంగల్ జిల్లాఎనుగల్ గ్రామంలో జరిగిన సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

### ప్రతిమ ఫౌండేషన్ ఉచిత మెగా వైద్యకేన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించిన కెటిఆర్

**పర్వతగిరి, మార్చి 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసి పేద వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని రాష్ట్ర ఐటి,మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఎనుగల్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఉచిత మెగా వైద్య కేన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కేసిఆర్‌తో మాట్లాడి ఏనుగల్లు గ్రామానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఈ గ్రామం చుట్టూ ఉన్న తండా ప్రజల కోసం గిరిజన సంక్షేమ హాస్టల్‌ను ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా గడ్డపార తండాకి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి వసతి కల్పిస్తామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్య మని కరోనా వల్ల ఎంతో మంది ఎన్నో నరకాల ఇబ్బందులు పడ్డారని, విద్య, వైద్య రంగాలకి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్రంలోని 33 జిల్లాలకు జిల్లాకు ఒకటి మెడికల్ ఆసుపత్రి కట్టిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందని ప్రతిమ పౌండేషన్ మూడు రోజుల పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం గొప్ప విషయమని, డబ్బును అందరు సంపాదించాలని, కానీ కొందరు మాత్రమే దానిని మంచి పనులు కోసం ఖర్చు చేస్తారని, పుట్టిన ప్రాంతం మీద ఉన్న మక్కువతోని ప్రతిమ ఫౌండేషన్ వారు ఇంత మంచి కార్యక్రమం చేపట్ట డం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. స్వచ్ఛమైన నీరు,గాలి,ఆహారం ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని మిషన్ భగీరథ ద్వారా గోదావరి, కృష్ణ, నీరు ప్రతీ ఇంటికి అందిస్తున్నామన్నారు. హరిత హారంలో 240 కోట్ల మొక్కలను పెట్టి స్వచ్ఛమైన గాలి ని అందిస్తున్నామన్నారు. ఎండాకలంలో కూడా చెరు వులు, కాలవలు, నిండుగా ఉన్నాయి. ప్రతీవాగు మీద చెక్ డ్యాము కనిపిస్తుందని కేసీఆర్ అంటే కేఅంటే కాలు వలు, సీఅంటే చెరువులు, ఆర్ అంటే రిజర్వాయర్లు మొత్తం జయలమయం చేయి రైతన్నలకు అండగా నిల బడీ రైతుబంధు ఇచ్చి రైతు బీమా ఇచ్చిన గొప్పవ్యక్తి అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఈ గ్రామ ప్రజలకు నేను ఎంత సేవ చేసిన తక్కువే అని ఈ గ్రామ ప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి వచ్చానన్నారు. మీ అందరికి రుణపడి ఉంటామన్నారు. ఎవరి సాయం లేకున్నాబాగా ఎదిగి పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలని ప్రతిమ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్న బోయినపల్లి కుటుంబ సభ్యులను అందరు అభినందించాలన్నారు. నా శక్తి కొద్ది ఈ గ్రామం కోసం రోడ్డు సదుపాయాలను కల్పించామన్నారు. మహిళల్లో క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా ఎక్కువ గ్రామాల్లో మహిళలకు ఎక్కువ అవగాహన లేకపోవడం వల్ల టెస్టులు చేయించుకోవడం లేదు. బయట ప్రైవేటుగా ఏయించుకోవాలంటే చాలా ఖర్చు అవుతుందని ప్రతిమ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెగా క్యాన్సర్ శిబిరం మీకు ఉపయోగపడుతుందన్నారు. మీరు అందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ బోయినపల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్ డా. హరిణి, ప్రతీక్, బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, వంగల్ రూర్వు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎంపీలు పసునూరి దయాకర్, ఒద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, వరంగల్ జడ్జిచైర్ పర్సన్ గండ్ర జ్యోతి, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ బిడ్డ దొంగ దందాలతో ప్రజలకు ఏం సంబంధం?

### మహిళా దినోత్సవంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ బిడ్డ దొంగ దందాలతో ప్రజలకు ఏం సంబంధం? కవిత దొంగ దందాను ప్రజల కోసం చేస్తున్నారా? రుణ మాఫీకి చేస్తున్నారా? జీతాలు ఇస్తున్నారా? నిరుద్యోగ భృతి ఇస్తున్నారా అం టూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. లిక్కర్ స్కాంతో బిఆర్ఎస్ వికెట్ క్లీన్‌బౌల్డ్ కాబోతుందన్నారు. ఈ స్కాంలో దోషులెవరిని మోడీ ప్రభుత్వం వదలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బండి సంజయ్‌తో పాటు మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి, ఉపాధ్యక్షులు చింతల రాంచంద్రారెడ్డి, కార్యదర్శి జయశ్రీ, జాతీయ మహిళా మోర్చా నాయకులు నళిని, కరుణాగోపాల్, తుల ఉమలు పాల్గొన్నారు. మహిళల గురించి ఆలోచించి, గౌరవించి, ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సాహించే పార్టీ బిజెపి మహిళలు శక్తి స్వరూపలు, దేవతలుగా కొలిచే సంస్కృతి మనదన్నారు. మహిళా ఇంకా వంట గదికే పరిమి తం కావాలనుకోవద్దన్నారు. అయినప్పటికీ వంటకే పరిమితమైన వాళ్లెందురో ఒకవైపు కుటుం బాన్ని పోషిస్తూనే, మరోవైపు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. వంటు చేసే యాదమ్మ మోదీగారికే వంటి పెట్టిందన్నారు. గంగమ్మ వంటి వాళ్లు ఈ రోజు టీవీల్లో యువతతో పోటీ పడుతున్నారన్నారు. తెలంగాణలో మహిళలకు అడుగడుగునా అవమానాలే, ప్రీతి హత్య జరిగితే కెసిఆర్ కొడుకుకు పరామర్శించే టైం లేదని, కానీ సానియా మీర్జా వద్దకు మాత్రం వెళతాడన్నారు. నరేంద్ర మోడి మహిళల గొప్పతనాన్ని అమెరికాలో చెప్పారన్నారు. బిజెపి సంస్థాగత పదవుల్లో 30శాతం మహిళలకు అవకాశం కల్పిస్తున్నాం అన్నారు. బిజెపి అధికారంలోకి రావడానికి మహిళలు కీలక పాత్ర పోషించాలని, మహిళా సమస్యలపై అలుపెరగని పోరాటం చేయాలన్నారు.



బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టీచర్లు

## స్పౌజ్ బదలీలను వెంటనే చేపట్టండి

### సిఎం కెసిఆర్‌కు మహిళా టీచర్ల విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 8,ప్రభాతవార్త:** 2100 దరఖాస్తుల్లో కేవలం 30శాతం మాత్రమే స్పౌజ్ బదిలీలు చేపట్టి పూర్తిగా అవకాశం ఉన్న క్యాడర్లను పక్కకు పెట్డం వల్ల బదిలీల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల్లో ఆవేదన మిగిలిందని మహిళా ఉపాధ్యాయులు వాపోయారు. మిగిలిన 70శాతం స్పౌజ్ బదిలీలలను వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మహిళా టీచర్లు విజ్ఞప్తి చేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రెస్‌క్లబ్‌లో మహిళల అవేదన తీర్చండి -స్పౌజ్ బదిలీలతో దంపతుల ను కలపండి అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. దంపతులుగా వేరువేరు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తుండటంతో ఇటు కుటుంబానికి సరైన న్యాయం చేయలేకపోతున్నామని తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని వాపోయారు. చిన్నచిన్న పిల్లలకు కలిగిన ఉపాధ్యాయుల పరిస్థితి ఒకరకంగా ఉంటే వృద్ధాప్యంతో బాధపడుతున్న తల్లిదండ్రులు కలిగిన టీచర్ల పరిస్థితి మరోరకంగా ఉందని అన్నారు. సుమారు 2100మంది దరఖాస్తు చేసుకోగా అధికారులు కేవలం 650మందినే బదిలీ చేశారని, మిగిలిన వారంతా బదిలీల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఎన్నో క్లిష్ట సమస్యలను పరిష్కరించి సిఎం కెసిఆర్ తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో టీచర్లు విజయలక్ష్మి, రమాదేవి, షబానాలతోపాటు వివిధ జిల్లాలను నుంచి వచ్చిన టీచర్లు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ హైదరాబాద్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. భారత రాష్ట్రపతిగా మహిళ ప్రాతినిధ్యం వహించడం ద్వారా దేశ సమాజం ఎదుగుదలలో పాలుపంచుకోవడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా సిజిఎం అమిత్‌జింగ్రాన్ అన్నారు. ఎస్‌బిఐలో వివిధ స్థాయిలో అత్యధిక పోసుల్లో మహిళలు ఉన్నారని చెప్పారు. తమ సంస్థలో పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ ఎండి గౌరి, సీనియర్ రిపోర్టర్ కట్టా కవిత, హోప్ లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ హిమజ, ఎస్‌బిఐ పదవీ విరమణ చేసిన మహారాఅలీలను అభినందించారు. అలాగే ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ నుపుర్‌జింగ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా జర్నలిస్టులతో డిజిపి భేటీ



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా జర్నలిస్టులతో భేటీ అయిన డిజిపి అంజనీ కుమార్

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టులతో బుధవారం నాడు డిజిపి అంజనీ కుమార్ భేటీ అయ్యారు. లక్డికాపూల్‌లోని తన కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో మహిళా జర్నలిస్టుల సాధక బాధకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు పోలీసు శాఖలో మహిళలకు పెరిగిన ప్రాధాన్యతను ఆయన వివరించారు. పోలీసు శాఖ అందిస్తున్న ఉత్తమ సేవలను, పురుషుల తో పోటీపడి మహిళా పోలీసులు అందిస్తున్న సేవలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కోవిడ్ సమయంలో పోలీసు శాఖ చేబట్టిన చర్యలను వివరించే చిన్నపాటి పుస్తకాన్ని మహిళా జర్నలి స్టులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐడి అదనపు డిజి మహేష్ భగవత్, శాంతి భద్ర తల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, ఐజిలు చంద్రశేఖర్ రెడ్డి, తరుణ్ జోషి, డిఐజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** ఆర్టీసీ ప్రధాన కార్యాలయం బస్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఆపరేటింగ్ అధికారి డాక్టర్ వి రవిందర్, ఆయన సతీమణి నిర్మల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఉద్యోగినులను సన్మానించారు. అలాగే వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందచేశారు. విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన పి ఇందిర, ప్రవీణత, కల్యాణి, భవాని, పద్మా వతి, విద్య, పావని, సునీత, సంపతి, అన్నపూర్ణలను సన్మానించగా, పోటీల్లో గెలుపొందిన లీగల్ సెల్ విభాగ టైపిస్ట్ దివ్యాంగురాలైన నమితను ప్రత్యేకంగా అభినందించారు.

## బాసర అమ్మవారి సన్నిధిలో మహిళా ట్రైనీ ఐఎఎస్‌లు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** బాసర అమ్మవారిని ట్రైనీ ఐఎఎస్‌లు సందర్శించుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం బాసర అమ్మవారి సన్నిధికి దేశంలోని వివిధ రాష్ట్రాల క్యాడర్లకు చెందిన 15 మంది మహిళా ట్రైనీ ఐఎఎస్‌లు బాసరలోని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ ఆనవాయితీ మర్యాదలతో మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకకుంకుమార్చన పూజా కార్యక్రమాల తదుపరి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వీరిని పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఆలయ చిత్ర విశిష్టతను గూర్చి వీరికి వివరించారు.

# ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

### తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 8 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌ను బెదిరించిన పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం చిక్కడపల్లిలోని కమిటీ రాష్ట్ర కార్యాలయంలో కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయకుమార్‌గౌడ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలగౌని బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ నల్ల గొండ జిల్లాల్లో బడుగు, బలహీనవర్గాలను రాజకీయాలలో, ప్రధాన పార్టీ నేతలుగా ఉండకుండా అడ్డుపడుతూ తమ ఆధిపత్యం కోసం ఇలాంటి బెదిరింపులు, హత్యా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అవినీతి సొమ్ముతో అక్రమ కాంట్రాక్టర్లతో రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్న కోమటిరెడ్డి అహంకారంతో ఈ విధంగా బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ మహాసభను నిర్వహించి నాటి నుంచి నేటివరకు అనేక పోరాటాలు నిర్వహించిన చెరుకు సుధాకర్‌గౌడ్‌ను చంపుతానని బెదిరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు. కోమటిరెడ్డి వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి నిలబడినా చిత్తుచిత్తుగా ఓడించకతప్పదని, ఆయన పతనం నేటితో ప్రారంభమైందని హెచ్చరించారు. ఈ సంఘటనలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీనుంచి బహిష్కరించాలని, చెరుకు సుధాకర్ గౌడ్ ప్రాణానికి హానీ జరగకుండా పూర్తి బాధ్యత కోమటిరెడ్డి వహించాలని, అంతేకాకుండా సుధాకర్‌కు పూర్తి భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ గడ్డమీది విజయ కుమార్‌గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు పోతగాని ఐలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బాలగౌని బాలరాజ్‌గౌడ్ తదితరులు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సామాజిక న్యాయమేది?

### గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా బిసిలకే అవకాశం ఇవ్వాలి

### బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 8,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటనలో ముగ్గురు అగ్రకుల సామాజిక వర్గాల వారికి కేటాయించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 50శాతం పదవులు బడుగు, బలహీనవర్గాలకు ఇస్తామని పార్టీ రాజ్యాంగంలో రాసుకున్నామని చెప్పిన సిఎం కెసిఆర్ గతంలో జరిగిన ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపుల్లో, అదేవిధంగా రాజ్యసభ పదవుల్లో,మళ్ళీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాలకే పెద్దపీట వేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. పక్కరాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో సిఎం జగన్మోహన్‌రెడ్డి తమ రాష్ట్రంలో 18ఎమ్మెల్సీ ఎన్నికల భర్తీలో ఎస్సీ,ఎస్టీ ,బిసిలకు 14పదవులు ఇచ్చి రాజకీయంగా అవకాశం కల్పిస్తే...కెసిఆర్ మాత్రం అగ్రకులాల వారికి అగ్రతాంబూలం ఇస్తున్నాడమన్నారు. గతంలో ఉన్నటువంటి ముగ్గురు ఎమ్మెల్సీలో ఒకరైన గంగాధర్‌గౌడ్ బిసి సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని పక్కకు పెట్టి ,వెలమ సామాజిక వర్గానికి చెందిన నవీన్‌కుమార్‌కు మాత్రం మళ్ళీ అవకాశం కల్పించడం వెనక ఉన్న మతలబేంటని ప్రశ్నించారు. జెండాలు మోసి, జిందాబాదులు కొట్టేది బిసిలైతే పదవులు మానరతం అగ్రకులాలకు ఇస్తారా అని ప్రశ్నించారు. ఇదే వైఖరి అవలంభిస్తే బిఆర్ఎస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో మనుగడ సాధించడం కష్టమవుతుందని ఆయన అన్నారు. త్వరలో ప్రకటించే గవర్నర్‌కోటాలైనా ఇద్దరు బిసిలకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు -25

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి8:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగాతగ్గాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజు లో 25పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,855 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3996మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,85,30,054 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,608మంది కోలుకోగా (99.50శాతం) బుధ వారం 21 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 136 కు చేరింది. బుధవారం జిహెచ్‌ఎంసి పరిధిలో 18 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## వాగులో పడి తాత, మనవడు మృతి



పిట్టల వెంకటయ్య, జశ్వంత్ (ఫైల్)

**ములుగు, మార్చి 8 ప్రభాతవార్త:** మనవడికి ఈత నేర్పడానికి వెళ్లి వాగులో పడి తాత, మనవడు మృతిచెందిన సంఘటన అడవిమజీద్ గ్రామంలో చోటు చేసుకుంది. ములుగు ఎస్‌ఐ రంగాకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ములుగు మండలపరిధిలోని అడవిమజీద్‌గ్రామానికి చెందిన పిట్టల వెం కటయ్య(60), మనవడు జశ్వంత్(12) ఇద్దరు కలిసి మంగళవారం మధ్యా హ్నం పొలం వద్దకు వెళ్ళొస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్ళారు. రాత్రి 7అవుతున్నా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు పొలం వద్దకు వెళ్ళి చూడగా అక్కడ కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాలు అంతా వెతికినప్పటికీ కనిపించకపోగా కొండపోచమ్మ సాగర్ కాలువ సమీపంలో మృతుని టివిఎస్ వాహనం, బట్టలు, చెప్పులు కనిపించాయి. దీంతో వెం టనే కాలువలో వెతికిన ఫలితం లేకపోగా పక్కనే ఉన్న కుడిగుంట్ల వాగు గుంతలో వెతకగా అందులో తాత, మనవడి శవాలు దొరికాయి. మనవడికి ఈత నేర్పించడం కోసం తాత వాగు వద్దకు వెళ్ళగా వాగుగుంత లోతుగా ఉండడంతో అదుపుతప్పి గుంతలో పడిపోయారని బుధవారం పోలీస్‌స్టేషన్‌లో కుటుం బసభ్యులు ఫిర్యాదు చేశారు. వీరి మరణానికి ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాత, మనవడి మృతితో గ్రామంలో విషా దఛాయలు అలుముకున్నాయి. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

# సిరీస్ కోసం రెండు జట్లు అమీ తుమీ



## నేడు అహ్మదాబాద్‌లో బోర్డర్‌గవాస్కర్‌ట్రోఫీ చివరిటెస్ట్

**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో నాలుగో టెస్టుకు భారత్ సిద్ధం అవుతోంది. ఆసీస్ కూడా సిరీస్‌ను సమంచేయాలన్న పట్టుదలతో ఉంది. సిరీస్‌ను కైవసంచేసుకోవాలంటే టీమిండియా విధిగా గెలవాలి లేదా డ్రాగా ముగియాలి. అదేసమయంలో ఆస్ట్రేలియాకు తప్పక నెగ్గాల్సిన పరిస్థితి. ఇక ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానుంది.

ఈమ్యాచ్‌కోసం భారత్ రెండు మార్పులుచేసే ఛాన్స్ ఉంది. బ్యాట్‌తో విఫలం అవుతున్న వికెట్ కీపర్ శ్రీకర్‌భరత్, శ్రేయస్ అయ్యర్‌లను పక్కటనపెట్టి వారిస్థానాల్లో సూర్యకుమార్‌యాదవ్ ఇషాన్‌కిషన్‌లను తుదిజట్టులోకి తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు సమాచారం. ఇక పిచ్‌లో కూడా మార్పులు ఉండే అవకాశం ఉంది. తొలిమూడు టెస్టులు స్పిన్‌ట్రాక్‌పై జరగ్గా నాలుగో టెస్టుకోసం ఆల్‌రౌండ్ వికెట్‌ను సిద్ధంచేస్తున్నట్లు తెలుస్తోంది. తొలిరెండురోజులపాటు బౌన్స్ ఉండటంతో చివరిరెండురోజులు స్పిన్నర్లకు అనుకూలించేలా పిచ్‌ను సిద్ధంచేసినట్లు తెలుస్తోంది. ఇక ఈమ్యాచ్‌కోసం రెండు పిచ్‌లను సిద్ధంచేసారు. పేస్‌ట్రాక్‌ను రెడీచేస్తేమాత్రం భారత్‌ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగుతుంది. ఆసందర్భంగా శ్రేయస్ అయ్యర్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో నేరుగా ఫైనల్‌కు చేరాలంటే భారత్ విధిగా చివరి టెస్టులో గెలిచి తీరాలి. డ్రాచేసుకున్నా ఓడినా భారత్ ఫైనల్‌కు చేరే అంశం.

న్యూజిలాండ్, శ్రీలంక జట్లమధ్య జరిగే సిరీస్ ఫలితంపై ఆధారపడి ఉంటుంది. మూడో టెస్టులో నెగ్గిన ఆసీస్ ఇప్పటికే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో తుదిపోరుకు అర్హత సాధించింది. నాలుగో టెస్టులోభారత్ ఒకవేళ ఓడితే అప్పుడు కివీస్‌చేతిలో శ్రీలంక టెస్టుసిరీస్‌ను ఓడాలిస ఉంటుంది. ఇక టీమిండియా తుదిజట్టు రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, జడేజా, అక్షర్‌పటేల్, అశ్విన్, ఉమేశ్‌యాదవ్,సిరాజ్‌లున్నారు.

# సిరీస్ డ్రాగా ముగిసినా మేం బేఫికర్

## ఆసీస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్




**మోతేరా:** భారత గడ్డపై జరుగుతున్న నాలుగు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని డ్రాచేసుకున్నా చాలని ఆస్ట్రేలియా టీమ్ తాత్కాలిక కెప్టెన్ స్టీవ్‌స్మిత్ పేర్కొన్నాడు. గురువారంనుంచి గుజరాత్‌లోని మోతేరా స్టేడియంలో నాలుగోటెస్టు ప్రారంభం నేపథ్యంలోస్టీవ్‌స్మిత్ వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. తొలిరెండు టెస్టుల్లోభారత్, మూడో టెస్టులో ఆసీస్ విజయం సాధించాయి. ప్రస్తుతం 1:2తో సిరీస్‌లో వెనకబడిన ఆసీస్‌టీమ్ చివరిటెస్టులో గెలిస్తేనే సిరీస్ డ్రా అవుతుంది. తల్లి ఆరోగ్యం క్షీణించడంతో ఆసీస్ కెప్టెన్ కమిన్స్ స్వదేశానికి వెళ్లిపోయాడు. దీనితోనాలుగోటెస్టులోను కెప్టెన్గా టీమ్‌ను స్మిత్‌నడిపిస్తున్నాడు. భారత్‌గడ్డపై టీమిండియాతో రెండు టెస్టుల్లో గెలవడం ఏ జట్టుకైనా చాలా పెద్దరికార్డు అని, కానీ సిరీస్ ప్రారంభంలో మేం గెలిచే అవకాశాలు సృష్టించుకోలేకపోయామన్నారు. వాస్తవానికి ఆసీస్‌కంటే భారత్‌కే ఇపుడు చివరిటెస్టులో గెలుపు అవసరమని, సిరీస్‌లో 2:1తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా అహ్మదాబాద్ టెస్టులో గెలిస్తే ఐసిసి వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్త్‌ని ఖరారుచేసుకుంటుంది. ఒకవేళ ఓడితేమాత్రం న్యూజిలాండ్, శ్రీలంక మధ్యజరిగే రెండు టెస్టుల సిరీస్‌పలితంపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆసీస్‌జట్టు ఫైనల్ బెర్తును ఖరారుచేసుకుంది. అందువల్లనే చివరిటెస్టులో ఆసీస్ చెలరేగిపోయే అవకాశం కూడా లేకపోలేదు.

# పీలే ఆస్తుల్లో 70% పిల్లలకే!





**బ్రాసిలియా:** బ్రెజిల్ లెజండరీ ఫుట్‌బాల్ ఆటగాడు పీలే గత ఏడాది డిసెంబరులో కన్నుమూసిన సంగతి తెలిసిందే. తాజాగా పీలేకు సంబంధించిన ఆస్తుల పంపకాలు లాయర్ల సమక్షంలో కుటుంబసభ్యులకు అప్పగించారు. పీలే కోరికమేరకు వీలునామాలో ఆస్తిలో 30శాతం ఆతని భార్యకు చెందితే మిగిలిన 70శాతం వాటా ఆయన పిల్లలకు పంచాడని తేలింది. పీలే మొత్తం మూడు వివాహాలుచేసుకోగా ఇద్దరితో విడిపోయాడు. చివరిగా 2010నుంచి మార్సియా సిబెలే హోకితో సంబంధం కొనసాగించాడు.


2016లో ఆమెను పెళ్లిచేసుకున్నాడు. పీలే తుదిశ్వాసవరకూ మార్సియా ఆతని పక్కనే ఉండి సపర్యలుచేసింది. అందుకు మరణానంతరం తన ఆస్తిలో 30శాతం వాటా ఇవ్వాలని వీలునామారాసాడు. పీలే చివరిరోజుల్లో గడిపిన గౌరోజాలోని మాన్షన్ హౌస్ విల్లా మార్సియాకు వెళ్లింది. సావోపోలోలోని రిసార్టుకూడా ఆమెకే దక్కుతుంది. మిగిలిన 70శాతం ఆస్తులు పీలే పిల్లలు పంచుకుంటున్నారు. పీలేకు ఏడుగురు పిల్లలు ఉన్నారు. ప్రపంచానికి పరియంలేని మరో కుమార్తెకూడా వీరితో సమానంగా ఆస్తిని పంచుకుంటున్నది. 70శాతం ఆస్తులను ఎనిమిది మంది సమానంగా పంచుకోవాలని రాసాడు. ఆప్రకారమే ఆస్తుల పంపకాలు జరుగుతాయని లాయర్లు తెలిపారు.

## బుమ్రాకు న్యూజిలాండ్‌లో

# సర్జరీ పూర్తి



**న్యూఢిల్లీ:** టీమిండియా అగ్ర శ్రేణి ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాకు న్యూజిలాండ్ లోశస్త్రచికిత్స పూర్తి అయింది. 2019 నుంచి వెన్నుగాయంతో బాధపడుతున్న బుమ్రా గడచిన ఆరునెలలుగా క్రికెట్‌కి దూరంగా ఉంటున్నాడు. దాంతో వెన్నుగాయం సమస్య పూర్తిగా తొలగిపోవాలంటే సర్జరీ ఒక్కటే మార్గమని వైద్యులు సూచించడంతో ఇటీవల న్యూజిలాండ్‌కువెళ్లిన బుమ్రా సర్జరీ చేయించుకున్నాడు. సెంట్రల్ కాంట్రాక్టుప్లేయర్ కావడంతో ఈసర్జరీ ఖర్చుమొత్తం బిసిసిఐ భరిస్తోంది. న్యూజిలాండ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రోవన్ స్కాటెన్ పర్యవేక్షణలో బుమ్రాకి సర్జరీ విజయవంతంగాపూర్తి అయినట్లు బిసిసిఐ ప్రకటించింది. బుమ్రా కనీసం ఒక ఆరునెలలు క్రికెట్‌కి దూరంగా ఉండాలి. మార్చి 31నుంచి ప్రారంభం అయ్యే ఐపిఎల్ 2023తోపాటు పాక్‌గడ్డపై జరగాల్సి ఉన్న ఆసియాకప్ 2023కి కూడా బుమ్రా దూరంఅవడం ఖాయమని తెలుస్తోంది.భారత్ వేదికగా ఈఏడాది అక్టోబరునవంబరులో వన్డేప్రపంచకప్ జరగనుంది. ఈ టోర్నీ టూమ్‌కి బుమ్రా ఫిట్‌నెస్ సాధించే అవకాశం ఉంది. బిసిసిఐ టార్గెట్‌కూడా బుమ్రాని వరల్డ్‌కప్‌టైమ్‌కి ఫిట్‌గా ఉంచాలని తెలుస్తోంది. గత ఏడాది జరిగిన ఆసియా కప్ 2022, టి20 వరల్డ్‌కప్2022లో బుమ్రా లేకపోవడంతో భారత్ జట్టు బౌలింగ్‌లో బలహీనంగా కనిపించింది.



# నేనుకూడా ఉమన్ ప్రీమియర్‌లీగ్‌కు వెళతా!


## బాలీవుడ్‌నటి సైయామి ఖైర్

**ముంబయి:** మహిళా క్రికెట్ ఫీవర్ ప్రతి ఒక్కరికీ పాకింది. తొలిసారిగా బిసిసిఐ ఆధ్వర్యంలో మహిళల ప్రీమియర్‌లీగ్ జరుగుతుంటది. కొత్తతరం చిన్నారులు క్రికెట్‌ను కెరీర్‌గా మలుచుకోడానికి ఈ లీగ్ అక్కరకొస్తుందని క్రీడా విశ్లేషకులు చెపుతున్నారు. సంపాదనతోపాటు క్రేజ్‌ను కూడా దక్కించుకున్నారు. తాజాగా ఒక బాలీవుడ్ క్వీన్ కూడా వచ్చే ఏడాది వుమన్‌ప్రీమియర్‌లీగ్ సెలక్షన్‌కు వెళతానని వెల్లడించింది. అంతేకాకుండా తానుప్రాక్టీస్‌చేస్తున్న విడియోను తన సోషల్‌మీడియా ఖాతాలో షేర్‌చేసింది. బాలీవుడ్‌నటి సైయామి ఖేర్ తెలుగులో సాయిధరమ్‌తేజ్ తొలిసినిమా రేయ్ హీరోయిన్. నాగార్జునతో వైల్డ్‌డాగ్‌చిత్రంలోనూ నటించింది. హిందీ మరాఠి భాషల్లోను సినిమాలుచేసింది. తాజాగా తన స్నేహితులతోకలిసి క్రికెట్‌ప్రాక్టీస్‌చేస్తున్న విడియోను సోషల్‌మీడియాలో పోష్టుచేసింది. ఇపుడు 11 మందిని జట్టుగా కట్టి ఆడుతున్నానని, మహిళల ప్రీమియర్‌లీగ్‌చూడటం ఆనందంగా ఉంది. నా చిన్ననాటికలను నిజంచేసుకోడానికి ఎలాంటి షూటింగ్‌లు లేకపోతే వచ్చే ఏడాది వుమన్‌ప్రీమియర్‌లీగ్ సెలక్షన్‌కోసం వెళ్తానని ప్రకటించింది

# వాణిజ్యం

# పదోన్నతుల్లో గూగుల్ సెన్సేషన్

**వాషింగ్టన్, మార్చి 8:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్ కంపెనీలు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. ఈ క్రమంలో ఉద్యోగుల విషయంలో కంపెనీలు ఆచితూచి అడుగు వేస్తున్నాయి. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా యుఎస్ టెక్ దిగ్గజం గూగుల్ ఇటీవలి కాలంలో అనేకమంది ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా ప్రమోషన్ల విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ యేడాది తక్కువ మందిని సీనియర్ స్థానాలకు ప్రమోట్ చేయనున్నట్లు ఇప్పటికే ఉద్యోగులకు వెల్లడించినట్లు సమాచారం. ప్రమోషన్ ప్రక్రియ మేనేజర్ నేతృత్వంలో ఉండనుంది. గత సంవత్సరం ప్రక్రియకు సమానం ఉంటుంది. నియామకాలు నెమ్మదిగా ఉన్నందున ఎల్6, అంతకంటే ఎక్కువ స్థాయిలో తక్కువ ప్రమోషన్‌లు ఉండనున్నట్లు తెలుస్తోంది. గూగుల్ తీసుకొచ్చిన కొత్త పనితీరు సమీక్ష వ్యవస్థ గ్రేడ్‌ని అమలు చేస్తున్నందున ఈ పరిస్థితి వచ్చిందని తెలుస్తోంది. కంపెనీ వృద్ధికి అనుగుణంలో సీనియర్, నాయకత్వ పాత్రల్లో సరిపడా సంఖ్యలో గూగర్లను ఉండేలా చూడడమే కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇ-మెయిల్‌లో స్పష్టం చేసినట్లు సమాచారం. కంపెనీలో మిడిల్ మేనేజ్‌మెంట్ స్థాయిలో ఉద్యోగుల పనితీరు, ఉత్పత్తులను సమర్థవంతంగా తీసుకురాగల సామర్థ్యం గురించి ఆందోళనల నేపథ్యంలో ప్రమోషన్ల విధానంలో మార్పులకు కంపెనీ దిగిందని తెలుస్తోంది. అయితే కంపెనీ గత యేడాది దీనికి సంబంధించి ఒక అంతర్గత సర్వేను కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. పదోన్నతి పొందాలనుకునే టెక్నికల్ ఉద్యోగుల 6-8 మధ్య తమను తాము స్వయంగా నామినేట్ చేసుకోవచ్చని గూగుల్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో పేర్కొంది. ఆర్థిక సంక్షోభం కారణంగా టెక్ దిగ్గజం భారీగా ఆదాయ కోతలను ఎదుర్కొంది. ఈ క్రమంలో జనవరిలో ప్రపంచవ్యాప్తంగా 12వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. అయితే తొలగించిన ఉద్యోగులకు స్థానిక చట్టాలకు అనుగుణంగా పరిహారాలను అందిస్తున్నట్లు అప్పట్లో వెల్లడించారు.




## ఫెడ్ రిజర్వ్ హెచరికలతో మార్కెట్లకు బ్రేక్

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఆర్థిక అస్థిరతలకు కారణమైన ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఫెడ్ చేస్తున్న చర్యలు మరింత వేగం పుంజుకోనున్నాయి. ఇకపై వడ్డీరేటు కూడా వేగంగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. తాజాగా ఫెడ్ ఛైర్మన్ రేట్ల పుంపు గురించి సంచలన ప్రకటన చేయడం ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. సెంట్రల్ బ్యాంకు పాలసీ రూపకర్తలు ఊహించిన దానికంటే వడ్డీరేట్ల పెంపు ఎక్కువగా ఉండే అవకాశంఉందని ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ హెచ్చరించారు. ఈ ప్రకటనతో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కుప్పకూలాయి. దీనికి తోడు డాలర్ భారీగా బలపడింది.



తాజా ఎకనమిక్ డేటా ప్రకారం రానున్న కాలంలో వడ్డీరేట్ల పెంపు గతంలో ఊహించినదాని కంటే ఎక్కువగా ఉండనుందని పావెల్ హెచ్చరించారు. ఎకనమిక్ డేటా వేగవంతమైన పాలసీ టైటనింగ్ అవసరమని సూచించినట్లయితే, దానికి అనుగునంగా రెట్ల పెంపు వేగాన్ని పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పావెల్ తెలిపారు. గత డిసెంబరులో ఫెడ్ అధికారులు టర్మినల్ రేటును 5.1శాతంగా నిర్ణయించారు. అయితే తాజాగా పావెల్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఇది రానున్న రోజుల్లో 5.5శాతం-575శాతం మధ్యకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. అయితే అంతిమంగా రేట్లు ఎంత వరకు పెరుగుతాయనే విషయాన్ని మాత్రం పావెల్ ప్రకటించలేదు. ద్రవ్యోల్బణం విషయంలో అమెరికా సెంట్రల్ బ్యాంకు తీసుకునే నిర్ణయాలను భారత్‌సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల సెంట్రల్ బ్యాంకులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటాయి. అయితే ఈసారి పావెల్ ప్రకటన చూస్తుంటే రేట్ల పెంపు 50 బేసిస్ పాయింట్ల వరకు ఉండవచ్చని తెలుస్తోంది.

## ఈవీలు పెరుగుతున్న కొద్దీ చైనాపై ఆధారపడాల్సిందే: జిటిఆర్ఐ

**న్యూఢిల్లీ, మార్చి 8:** దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ మద్దతుతో పాటు ప్రజలు కూడా పర్యావరణహితమైన వాహనాల కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పెరుగుతున్నా కొద్దీ చైనాపై ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుందని ప్రముఖ ఎకనామిక్ థింక్ ట్యాంక్ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) వెల్లడించింది. ముఖనంయగా భారత్ ముడి సరుకులతో పాటు బ్యాటరీ, మినరల్స్ ప్రాసెసింగ్ కోసం చైనాపై ఆధారపడాల్సి ఉంటుందని జిటిఆర్ఐ నివేదిక తెలిపింది. అంతేకాకుండా ఈవీల వల్ల బ్యాటరీ తయారీ, వినియోగం, రీసైక్లింగ్ పెరగడంతో కాలుష్యం కూడా అధికంగా పెరుగుతుందని నివేదిక అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ఉత్పత్తి అవుతున్న లిథియంలో 60శాతం చైనాలోనే ప్రాసెస్ అవుతోంది. ఇదికాకుండా 65శాతం కోబాల్ట్, 93శాతం మాంగనీస్‌లను ఆ దేశం ప్రాసెస్ చేస్తోంది. లిథియం అయాన్ సేల్స్‌లో వాడే కేథోడ్, యానోడ్స్‌ను చైనాకు చెందిన కంపెనీలు తయారు చేస్తాయి. ఈ క్రమంలో దేశీయంగా ఈవీల ఉత్పత్తి ఊపందుకుంటే ముడి సరుకుల కోసం చైనాపై ఆధారపడాల్సి ఉంటుందని నివేదిక వెల్లడించింది. ఇదే సమయంలో ఈవీల వల్ల భవిష్యత్తులో ఉపాధి అవకాశాలపై ప్రభావం ఉంటుందని, దిగుమతులు, విద్యుత్ వినియోగం పెరగడం, ప్రభుత్వ రవాణా నెమ్మదించడం, లిథియం లభ్యత వంటి అంశాల్లో సవాళ్లను పరిష్కరించే చర్యలు ఉండాలని జిటిఆర్ఐ సహ-వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాస్తవ చెప్పారు. ముఖ్యంగా ఈవీల్లో వాడే లిథియం, గ్రాఫైట్, కోబాల్ట్ వంటి ఖనిజాల వాడకం వల్ల వాటి వెలికితీత, ప్రాసెస్, రవాణా, నీటి కాలుష్యం వంటి అంశాలను మరువకూడదని అజయ్ పేర్కొన్నారు.



## మార్కెట్ వాటాలో మారుతి వెనుకంజ!

**చెన్నై, మార్చి 8:** ఈ యేడాది ఫిబ్రవరి నెలకు సంబంధించి రిటైల్ వాహన అమ్మకాల్లో గణనీయమైన వృద్ధి నమోదైన విషయం విదితమే. అందులో ప్రధాన వాహన తయారీ కంపెనీలైన మారుతీ సుజుకి, హ్యుండాయ్‌లు మార్కెట్ వాటా కోల్పోయాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఫాడా) ప్రకటనలో తెలిపింది. టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా ఇండియా కంపెనీలు తమ వాటాను పెంచుకున్నాయి. తాజా ఫాడా రిటైల్ డేటా ప్రకారం గత నెల మారుతి సుజుకి మార్కెట్ వాటా 42.36 శాతం నుంచి 41.40 శాతానికి, హుందాయ్ వాటా 14.95 శాతం నుంచి 13.62 శాతానికి తగ్గాయి. ఇదే సమయంలో టాటా మోటార్స్ తన వాటాను 13.16శాతం నుంచి 13.57శాతానికి, మహీంద్రా గతేడాది 7.06శాతం నుంచి ఏకంగా 10.22 శాతంతో రెండంకెల వృద్ధిని, కియా ఇండియా 5.27 శాతం నుంచి 6.81శాతానికి మార్కెట్ వాటాను పెంచుకున్నాయి. వీటితో పాటు టయోటా కిర్లోస్కర్ మోటార్, స్కోడా ఆటో కూడా తమ వాటాలో గణనీయంగా వృద్ధిని పాధించాయి. హోండా, ఎంజీ మోటార్స్, నిస్సాన్, రెనాల్ట్ కంపెనీల వాటా తగ్గిందని ఫాడా పేర్కొంది.

## హాట్‌స్టార్‌లో హెచ్‌బిఒ కంటెంట్ క్లోజ్

**వాషింగ్టన్, మార్చి 8:** ప్రముఖ ఒటిటి ప్లాట్‌ఫాం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ యూజర్లకు బ్యాడ్ న్యూస్. ఇప్పటికే ఐపిఎల్ ప్రసారాలు దూరం కాగా, ఇప్పుడు హాలీవుడ్ సినిమాలు అందించే హెచ్‌బిఒ కంటెంట్ కూడా కనుమరుగు కానుంది. మార్చి 31 నుంచి ఈ ప్రసారాలు నిలిచిపోనున్నాయి. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఈ విషయాన్ని ధృవీకరించింది. హెచ్‌బిఒ కంటెంట్ ఇక హాట్‌స్టార్‌లో ఉండబోదని తెలిపింది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఇప్పటికే 10 భాషల్లో లక్ష గంటలకుపైగా అందుబాటులో ఉన్న టివిషోలు, సినిమాలు, ప్రధాన స్పోర్ట్స్ ఈవెంట్లను ఆనందించొచ్చని ట్వీట్‌లో పేర్కొంది. హెచ్‌బిఎ ఒరిజినల్ షోలను డిస్నీస్టార్ 2016 నుంచి ప్రసారం చేస్తోంది. ఇందుకోసం హెచ్‌బిఒతో 2015 డిసెంబర్‌లో ఒప్పందం చేసుకుంది. హాట్‌స్టార్ కాస్త 2020లో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌గా మారిన తర్వాత కూడా ఈ ఒప్పందం కొనసాగింది. ముఖ్యంగా హెచ్‌బిఒలో ప్రసారం అయ్యే గేమ్ ఆఫ్ థ్రోన్స్‌కు భారత్‌లో చాలా మందే అభిమానులు ఉన్నారు. అమెరికాలో ప్రసారం అయ్యే రోజే హాట్‌స్టార్‌లనూ అందుబాటులోకి వచ్చేది. వీటితో పాటు హెచ్‌బిఒలో అందుబాటులో ఉండే హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌లను వీక్షించేవారు. ఇకపై హాట్‌స్టార్‌లో ఆ కంటెంట్ లభించదు.

## చివరి నిమిషంలో స్టాక్ సూచీలకు లాభాలు

**ముంబై, మార్చి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు, చివరి నిమిషంలో లాభాల్లోకి మళ్లాయి. వడ్డీరేట్ల పెంపుపై ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలతో అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల పవనాలు వీస్తున్నప్పటికీ, మన సూచీలు మాత్రం సానుకూలంగా ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 59,916.10 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 123.63 పాయింట్లు పెరిగి 60,348.09 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.95 పాయింట్లు లాభపడి 17,754.40 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టి, ఎన్‌టిపిసి, ఐటివిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్, మారుతి సుజుకి, ఎస్‌బిఐ, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టైటాన్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రెండేళ్ల తర్జనభర్జనల తర్వాత డిహెచ్‌ఎఫ్‌ఎల్ ప్రమోటర్లయిన కపిల్ వాద్వాన్, ధీరజ్ వాద్వాన్‌లను ఐడిబిఐ బ్యాంకు ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించింది. బుధవారం ఐడిబిఐ బ్యాంకు షేరు 0.51 శాతం నష్టపోయి రూ.48.95 వద్ద ముగిసింది. అదానీ గ్రూపు కంపెనీల షేర్లు వరుసగా ఆరో రోజూరాణించాయి. రుణాల ముందస్తు చెల్లింపు, జీక్యూజీ పార్ట్‌నర్స్ మరిన్ని వాటాలను కొనుగోలు చేయనుందన్న సమాచారం నేపథ్యంలో కంపెనీ షేర్లు పుంజుకున్నాయి.




## ఎయిర్ ఇండియాలోనే మహిళా పైలట్లు ఎక్కువ

**న్యూఢిల్లీ, మార్చి 8:** టాటా గ్రూప్ యాజమాన్యంలోని విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తన 1,825 మంది పైలట్లలో 15శాతం మంది మహిళా పైలట్లు ఉన్నారని బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. అత్యధిక సంఖ్యలో మహిళా పైలట్లను కలిగిన ఏకైక విమానయాన సంస్థగా తాము అవతరించామని తెలిపింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థలోని ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాలలోని 90 కంటే ఎక్కువ విమానాలను మొతనంత మహిళలతోనే షెడ్యూల్ చేశామని, ఈ విమానాలను దేశీయ, అంతర్జాతీయ రూట్లలో నడుపుతున్నట్లు సంస్థ పేర్కొంది. పూర్తిగా మహిళలలో నడుస్తున్న ఈ 90కిపైగా విమానాల్లో ఎయిర్ ఇండియా నుంచి 40, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ గల్ఫ్ రూట్లో 10 అంతర్జాతీయ ఫ్లైట్లు, ఎయిర్ ఏసియా ఇండియాలోని 40కిపైగా విమానాలు దేశీయంగా ప్రయాణిస్తున్నాయి. అంతేకాకుండా ఎయిర్ ఇండియాలోనే మొత్తం సిబ్బందిలో 40 శాతానికిపైగా మహిళలు ఉన్నారని, 1825 మంది పైలట్లలో 275 మంది అంటే 15శాతం మహిళా పైలట్లతో ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో మహిళా పైలట్లు దేశంలో ఉన్నారని ఎయిర్ ఇండియా సిఇఒ, ఎండి క్యాంప్‌బెల్ విల్సన్ అన్నారు. ఇక ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాలలోని మొత్తం సిబ్బందిలో మూడింట ఒక వంతు మహిళలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14